ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
15-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 73 పేజీలు: 16 వెల: 6.50

**అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే: ఖర్గే** 5లో

**నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు: వాసీనా**

**వక్ఫ్ పేరుతో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం: వార్యానాలో ప్రధాని మోడీ** 2లో

**గీత దాటిన మిల్లర్లపై వేటు** 2లో
పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు** 2లో

**నేడే కేబినెట్ భేటీ**
అమరావతి, ఎస్ఐపీబీపై కీలక నిర్ణయాలు
మంత్రుల పేషీ సిబ్బందిపై చర్చ 2లో

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

దళిత పోరాట యోధుడు అంబేద్కర్
మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు
అమరావతిని పునర్నిర్మిస్తున్నాం
దళితుల అభ్యున్నతికి కట్టుబడిన టిడిపి
అంబేద్కర్ జయంతి సభలో సీఎం చంద్రబాబు


సోమవారం పొన్నెకల్లులో ప్రజావేదికపై అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో ఎప్పుడూ లేని సంక్షేమ పథకాలను దళిత, బహుజన వర్గాలకు ఏపీలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ ఆశయమని ఉద్ఘాటించారు. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. గత వైకాంగ్రెస్ పార్టీ పాలకులు అమరావతిని ఎడారి అన్నారని మండిపడ్డారు. రాజధానిని ధ్వంసం చేసి పైశాచిక ఆనందం పొందారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాకతో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని సీఎం తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు. గత ఎన్నికలో >>2






15-4pg2exHMNWJQE.qxd:15-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:33 AM Page 1





సోమవారం పొన్నెకల్లులోని మెకానిక్ షాపులో వివరాలు అడుగుతున్న చంద్రబాబు

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

>>ల్లు 94 శాతం అభ్యర్థులు గెలిచారని గుర్తుచేశారు. మళ్లీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అన్నారు. గుంటూరు జిల్లా, తాడికొండ నియోజకవర్గం, పొన్నెకల్లు గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ సామాజి కవర్గానికి చెందిన నవీన్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ షాపును పరిశీలించారు. బంగారు కుటుం బంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం రాష్ట్ర వ్యా ప్తంగా రూ.102.07కోట్లతో నిర్మించతలపెట్టిన సాంఘిక సంక్షేమ వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం గత టీడీపీ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకానికి ఎంపికై విదేశాల్లో చదువుకుని స్థిరపడిన రత్నలత, అనిల్ అనే ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. తాడికొండ సమీపంలోని పొన్నె కల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజావేదికపై ఆయన అంబేద్కర్ జయంతి సభలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. బహిరంగసభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ అం దరం స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగమే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. 2019–24మధ్య ప్రజలు ఆనందంగా ఉన్న రోజులే లేవని చెప్పారు. తనలాంటి వాళ్లు కూడా బయటకు రాలేని పరిస్థితి ఉందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలకు చేరుకోగలరని సీఎం చంద్రబాబు అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో అందరూ నడవాలని సూచించారు. మనందరికీ హక్కులు ఉన్నాయంటే.. అంబేద్కరే కారణమని సీఎం చంద్రబాబు అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అభివర్ణించారు. దళితులకు 8 లక్షల ఎకరాలు పంచిన ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. దళితులకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాటిచ్చారు. రెసిడెన్షియల్ స్కూల్స్ ఆలోచన చేసింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకంలో ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక వర్సిటీలు అమరావతికి తరలి వస్తున్నాయని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. దళితులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణల ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు. గతంలో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని చెప్పారు. ఇప్పుడు ఐటీలో మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ తయారుచేశామని అన్నారు. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్ వన్‌గా ఉంటుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలని చెప్పారు. ప్రపంచంలోని చాలా దేశాల్లో తెలుగు వారు ఉన్నారని అన్నారు. చాలా చోట్ల అత్యధిక సంపాదన తెలుగు వారిదేనని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. మార్గదర్శి బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పొన్నెకల్లు గ్రామంలో ఇంకా 300 మందికి ఇంకా మరుగుదొడ్లు లేవని తెలిపారు. ఆరు నెలల్లో వారందరికి మరుగుదొడ్లను తమ ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. పొన్నెకల్లు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. 24 ఇళ్లల్లో ఇంకా విద్యుత్ సౌకర్యం లేదని.. ఆ ఇళ్లల్లో వెంటనే సోలార్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. 1891, ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మోవ్ గ్రామంలో అంబేద్కర్ జన్మించారు. ఆ రోజుల్లో బడుగులంటే సమాజంలో చిన్నచూపు ఉండేది. అంటరానితనం, వివక్ష, అసమానత, అవమానాలపై అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారు. దళితుల కోసం యుద్ధం చేశారు. 1927లో దళితులకు నీటి హక్కు కల్పించారు. 1930లో కాలారం ఆలయ ప్రవేశం చేయడమే కాకుండా తన వెంట దళితులను ఆలయానికి తీసుకెళ్లారు. 1947లో స్వాతంత్రం వచ్చాక తొలి మంత్రివర్గంలో కీలకపాత్ర పోషించారు.
'నేను నా ప్రజలకు ఆయుధం ఇవ్వలేదు. దానికి బదులుగా ఓటుహక్కు ఇచ్చాను. దాన్ని ఉపయోగించుకుని ధీరుడిగా అవుతారో, లేక దానిని అమ్ముకుని బానిసలుగా మారతారో వారి చేతుల్లో ఉందని అంబేద్కర్ అన్నారని సిఎం పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో సరిగ్గా అదే జరిగింది. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుని ఆంధ్రప్రదేశ్ ఓటర్లు అందరూ ధీరులమని నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీవీరాంజనేయులు, ఎంఎల్‌ఏ యరపతినేని తదితరులు మాట్లాడారు.

### విదేశాల్లో ఉన్న విద్యార్థులతో వర్చువల్‌గా మాట్లాడిన సీఎం చంద్రబాబు

టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించి నేడు మంచి ఉద్యోగం చేస్తున్న వారితో ప్రజావేదిక నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా మాట్లాడారు. కొరివి రత్నలత, నెట్‌వర్క్ ఇంజినీర్, ఆస్ట్రేలియా మాట్లాడుతూ తనకు అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా నాకు ఆర్థిక సాయం చేసి నేను ఇంతటి ఉన్నతస్థానంలో ఉండేలా సహకరించిన సీఎం చంద్రబాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మాది గుంటూరు జిల్లా వేములూరుపాడు గ్రామం. దిగువ మధ్య తరగతి కుటుంబం. 2014లో బీటెక్ కంప్యూటర్ సైన్స్ చేశాను. విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని నా తండ్రి అప్లయ్ చేయమన్నారు. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. విదేశీ విద్యతో నా జీవితం మారిపోయింని ఆమె భావోద్వేగానికి గురయింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మారుమూల గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ ఆస్ట్రేలియాలో పై చదువులు చదివి ఇంజినీర్ అయినందుకు గర్వపడుతున్నాను. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని యువత మరింత పైకి రావాలి. అనిల్, ఇంజినీర్, కెనడా కు చెందిన యువకుడు మాట్లాడుతూ మాది గుంటూరు జిల్లా తెనాలి. తెలుగుమీడియంలో చదివాను. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం ద్వారా కెనడాలో మాస్టర్స్ చదివే అవకాశం వచ్చింది. మాది వ్యవసాయ కుటుంబం. నా తల్లిదండ్రులు చదువుకోలేదు. మా అమ్మమ్మ రోడ్లు ఊడ్చి నన్ను చదివించింది. నాకు పథకం కింద రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందింది. నేనిప్పుడు ఏడాదికి రూ. 60 లక్షలు సంపాదిస్తున్నానంటే అందుకు చంద్రబాబే కారణమని గర్వంగా చెబుతున్నా అన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజున మీరు పీ4 కార్యక్రమం కింద ఒకటి లేదా రెండు కుటుంబాలను అనిల్, రత్నలత దత్తత తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనతో సొంతూరిలో పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అనిల్, రత్నలత ముందుకొచ్చారు.



సోమవారం విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్యపరిరక్షణ:మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సంస్కర్త విద్యావేత్త న్యాయవేత్త భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య,ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం ప్రాతిపదికన రూపొందించిన రాజ్యాంగం నేడు ప్రజాస్వా మం పరిఢవిల్లడానికి దోహదపడిరదని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడంతో పాటు జీవన ప్రమాణాలు మెరుగు పడుతున్నాయని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ఆర్యోగ వైద్య విద్య మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి సోమవారం తుమ్మ లపల్లి కళాక్షేత్రం వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా. జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, దళిత నాయుకులు జి. కిశోర్ కుమార్, యం. క్రాంతి కుమార్, ఎన్. బాలజీ, బి. దేవదాస్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌పేరుతో కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయం

**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 14:** కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లిం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లిం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లింలు,పస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, ముస్లిం వితంతు మహిళలు, ముస్లిం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్సీ, ఎస్టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్‌ధన్‌ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్ బ్రతికి న్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు అని మోదీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ పార్టీ దాన్ని బుజ్జగింపు రాజకీయాలకు వాడుకుందన్నారు. ఇటీవల కర్నాటకలోని కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ టెండర్ల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించిందని విమర్శించారు. రాజ్యాంగంలో అలాంటి వెసలుబాట్లు లేకున్నా అక్కడి ప్రభుత్వం అలా చేసిందని విమర్శించారు. బుజ్జగింపు విధానాల వల్ల ముస్లిం వర్గానికి అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో వక్ఫ్ చట్టాలను అమలు చేయలేదన్నారు. 2013లో, ఎన్నికలకు కొన్ని నెలల ముందు ముస్లిం వర్గాన్ని ఆకట్టుకునేందుకు వక్ఫ్ చట్టాన్ని కాంగ్రెస్‌పార్టీ సవరణ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను పట్టించుకోలేదని, ఒకవేళ ఆ పార్టీ ఆ వర్గం గురించి ఆలోచించి ఉంటే, పార్టీ ప్రెసిడెంట్‌గా ముస్లింను నియమించేదని లేదంటే ముస్లిం అభ్యర్థులకే 50 శాతం టికెట్లు ఇచ్చేదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేయలేదన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న వక్ఫ భూముల్ని కాంగ్రెస్ పార్టీ పేదలకు ఇవ్వలేదని, కానీ ఆ భూముల్ని ల్యాండ్ మాఫియా వాడుకుంటోందన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనలు భూముల్ని మాఫియాలు ఆక్రమిస్తున్నాయని, కానీ పాశ్మాండ ముస్లిం వర్గాలను ఎటువంటి లాభం చేయకుండా వదిలేసినట్లు చెప్పారు. వక్ఫ్ చట్ట సవరణ ద్వారా అక్రమాలకు చెక్ పెట్టనున్నట్లు చెప్పారు. గిరిజన భూముల్ని వక్ఫ్ బోర్డు తాకలేదని ప్రధాని పేర్కొన్నారు.



సోమవారం గొల్లపూడి యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

# గీత దాటిన మిల్లర్లపై వేటు

## రైతుకు భరోసా కల్పించేలా చర్యలు

## పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుకు కష్టం, నష్టం కలిగితే సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలమంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈపంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా నిలిచిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన రూ. 400 కోట్ల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరిం చొద్దన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్‌ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాలవర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుం దనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈనేపథ్యంలోనే మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు లకు అండగాఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఐపిఎస్ అధికారులకు పోస్టింగులు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇద్దరు ఐపిఎస్ అధికారులకు గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్ర క్యాడర్‌కు చెందిన అంజని కుమార్ ఇప్పటికి కొద్ది నెలల కితమే తాను చేస్తున్న క్యాడర్ నుంచి రాష్ట్రానికి రిపోర్టు చేసారు. ఆయనను జైలు,నేర సర్వీసుల సరిచేయడం వంటి బాధ్యతలతో కూడిన పదవిలో పోస్టు చేసారు. ఇప్పటి వరకు ఈ పోస్టును అదనపు బాధ్యతలపై నిర్వహిస్తున్న కుమార్ విశ్వజిత్ ప్రభుత్వ అంతరంగికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ఐపిఎస్ అధి కారిణి అభిలాష్ బిష్ట్ పిల్లల సంక్షేమశాఖ నుంచి రిలీవ్ అవుతారు, రహదారుల సంరక్షణ శాఖ చైర్మన్ బాధ్యతల స్వీకరిస్తారు.

## కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ: మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రూరల్ విజయవాడ ప్రాంతంలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం ప్రభుత్వ భావిస్తోంది, ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు.



సోమవారం పొన్నెకల్లులో బంగారు కుటుంబసభ్యులతో సిఎం చంద్రబాబు

# నేడే కేబినెట్ భేటీ

**విజయవాడ ఏప్రిల్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏప్రిల్ 15వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 15న జరిగే క్యాబినెట్ సమావేశంలో మంత్రుల పేషీలపై నిఘాతో పాటు, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలకమైన ఎస్ఐపీబీ ఆమోదాలు కూడా ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా రాజధాని అమరావతి పనులు వేగవంతం పలు కీలక నిర్ణ యాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనుంది. అమరావతి అభివృద్ధి కోసం కీలక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు కొందరు మంత్రుల వ్యక్తిగత సిబ్బంది అవినీతి ఆరోపణలపై క్యాబినెట్‌లో చర్చజరగనుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ నివేదిక అందినట్లు సమాచారం. ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో ఈ అంశంపై సీరియస్ చర్చ జరిగే అవకాశం ఉంది. సిబ్బందిపై నిఘా ఉంచడం, అవి నీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కొత్త ప్రాజెక్టుల ప్రారంభం, వివిధ శాఖల పనితీరు వంటి అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రోగ్రెస్ వాటిని మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, వివిధ పథకాలకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడేందుకు కొత్త విధానాలు లేదా చట్టాల రూపకల్పనపై కూడా చర్చ జరగవచ్చు. ఈ క్రమంలో వివిధ సంస్థలు, ప్రాజె క్టుల నుండి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలను ఎస్ఐపీబీ సమీక్షిస్తుంది.

# కసిరెడ్డి ఇళ్లు, ఆఫీసుల్లో సిట్ సోదాలు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో అప్పటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొం టున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యా లయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు, తన పరిధిలో లేని అంశాల్లో తనను నిం దితుడిగా పేర్కొంటారంటూ ఆయన ఎదురు ప్రశ్నలు సంధిం చారు. అనుహ్యంగా విచారణకు హాజరకాలే మద్యం కేసులో విచా రణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండు సార్లు సిట్ నోటీసులు ఇచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీసులిచ్చారో చెప్పాలంటూ సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసేసి పరారైపోయారు. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారుల బృందం హైద రాబాద్‌లోని కసిరెడ్డికి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తే స్కామ్‌కు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చేఅవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎక్సైజ్ శాఖలోని పోలీసుల ప్రమేయంపైనా సిట్ విచారిస్తోంది. 2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి వైఎస్సార్సీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారు. అప్పట్లో ప్రభుత్వమే నిర్వహించిన మద్యం షాపులకు ఖిజే బ్రాండ్ల మద్యంఖి సరఫరాలో ఈయన ఆదేశాలు కీలకంగా పనిచేశాయి. కమీషన్లు చెల్లించిన కంపెనీల నుంచి ప్రతి నెలా 60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి దాదాపు రూ.3000 కోట్ల వరకూ తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు రాజ్ కసిరెడ్డి చేర్చినట్లు సిట్ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించడంతో పాటు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పేరున్న ఓ నాయకుడితో కలసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయమే ఏర్పాటు చేసి దందా నిర్వహించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఏ మద్యం కంపెనీ నుంచి ఎంత సరుకు కొనుగోలు చేయాలో ఏ రోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో రాజ్ కసిరెడ్డే నిర్ణయించేవారని సమాచారం.



## నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు న్నానని "ఎక్స్" వేదికగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయ మైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియా డారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తు చేసుకు న్నారు. అసమానతలులేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపిం చారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభు త్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద బడుగు వర్గాల అభ్యు న్నతికి, విద్యా వికాసానికి కృషి చేస్తామన్నారు.

### అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఎక్స్" వేదికగా నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగు పడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరిం చుకున్నారు.. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 15-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.విదియ ఉ.10.55
విశాఖ రా.3.10
వర్జ్యం ఉ.7.37-9.13
దు.ఉ.8.22-9.12, 2) రా.11.24-12.14
శుభసమయం : ఉ.6.10-6.40
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అధిక శ్రమ పెరుగుతుంది.

**వృషభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. తీర్థయాత్రలు చేస్తారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణబాధలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** పూర్వపు మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలు పాల్గొంటారు.

**కన్య :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతనపరిచయాలు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

**వృశ్చికం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మకరం:** మిత్రుల నుండి విలువైన సమా చారం అందుకుంటారు. దైవ దర్శనాలు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కుంభం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్యం కలిగిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

15-4Pg3exHMNWJQE.qxd:15-4Pg3exHMNWJQE.qxd 1/1/02 8:10 AM Page 1



# గోవుల సహజమరణాలకు రాజకీయాలకు ఆపాదించొద్దు

-2024కి 179గోవులు మృత్యువాత - మూడునెలల్లో 43గోవులు మృతి

- ఎస్వీగోశాలలో గత ఐదేళ్లలో అంతా అవినీతే - టిటిడి ఇఒ శ్యామలరావు సంచలన ప్రకటన



మీడియాతో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** దేవునితో సమానంగా,గోమాతను తల్లిలా భావించి పూజించే తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో గోవుల సహజమరణాలను రాజకీయాలకు ఆపాదించడం సరైందికాదని టిటిడి ఇఒ జె.శ్యామలరావు స్పష్టం చేశారు. టిటిడి గోశాలలో వంద ఆవులు అనుమానాస్పదంగా మృతి చెందాయని, టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారనమైనవన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో చేసిన ఆరోపణలను ఇఒ తోసిపుచ్చారు. గత మూడునెలల కాలంలో (జనవరి ,ఫిబ్రవరి,మార్చి)వయోభారం, వ్యాధుల కారణంగా 43 గోవులు మృతి చెందాయన్నారు. అవన్నీ సహజమరణాలేనని తెలిపారు. 2024నాటికి 179 గోవులు మరణించగా, గత టిటిడి ట్రస్ట్ బోర్డు బయటపెట్టలేదని, కాలంచెల్లిన మందులు,పాచిపట్టిన నీరు, పురుగులుపడ్డదాణా అందించారని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని, టిటిడి విజిలెన్స్ నివేదికల్లో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని తెలిపారు. గత ఐదేళ్లలో తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రంశ్రద్ధ తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోధాణా కాంట్రాక్టర్ వద్ద 78లక్షలు రూపాయలు కమీషన్ నొక్కేశారని ఇఒ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. గత ఐదేళ్ళలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. సోమవారం మద్యాహ్నం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో ఇఒ శ్యామలరావు గోవుల మృతిపై మీడియాప్రతినిధుల సమావేశంలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతి అక్రమాలు, గోవుల మృతిపై ఫోటోలు, పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. టిటిడి గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఇఒ శ్యామలరావు అన్నారు. గత ఐదేళ్లలో గోశాలలో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని, కనీసం విజిలెన్స్ విచారణకు కూడా అప్పటి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌లు, గోశాల డైరెక్టర్ హరనాధరెడ్డి అనుమతించలేదని ఇఒ సంచలన వ్యాఖ్యలు చేశారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, మందులు ఎక్కడ తయారుచేశారో లేబుల్‌లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్‌లోనూ భారీగా అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను గోశాలలోనికి అనుమతించలేదని, ఇప్పుడు ఎవరైనా గోశాలకు వెళ్ళి సందర్శించవచ్చని అన్నారు. చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఇఒ తెలిపారు. గోవులు ప్రతినెలా సగటున 15 ఆవులు వయోభారం, వ్యాధులతో చనిపోతాయని చెప్పారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 54 లేగదూడలు జన్మించాయన్నారు. అయితే మాజీ ఛైర్మన్ నిరాధారణమైన ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు.



## బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకువెళ్తాం డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని రాజ్యాంగాల్లో అత్యుత్తమమైనది మన దేశ రాజ్యాంగం. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్లాఘించారు.ఆ మేరకు జనసేన కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నేడు ఆయన జయంతిని పురస్కరించుకొని హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ గారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారు. వెనుకబడిన, పేద, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలలో ఆత్మన్యూనత పారదోలి విద్యతోపాటు అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ గారి సత్సంకల్పం పాలక వర్గాలకు దిక్సూచిలా ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ గారి స్ఫూర్తిని భావి తరాలకు అందించేందుకు కట్టుబడి ఉంది. ఆ మహనీయుని జీవితంతో ముడిపడిన జన్మభూమి, శిక్షా భూమి, దీక్షాభూమి, చైత్య భూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమంతోపాటు వారి రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గత పాలకుల హయాంలో డా.సుధాకర్ గారు అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్నీ, కారు డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్నీ ఎవరూ మరువరు. ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమే. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామన్నారు.

## నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు నివాళి అర్పించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.బహుజన వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ రాజ్యాంగం రాసారన్నారు.అంబేద్కర్ బాటలో సీఎం చంద్రబాబు అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు.

## అంతరిక్ష కేంద్రంలో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి




షార్ బ్రహ్మప్రకాష్ హాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త** బాబాసాహెబ్ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను శ్రీహరికోటలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రహ్మప్రకాష్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు పలువురు ప్రముఖులు అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,

డిప్యూటీ డైరెక్టర్లు రమేష్‌బాబు, ముత్తుచెలియన్, శంకరన్, గోపీకృష్ణ, షార్‌లోని సీనియర్ మేనేజర్లు, ప్రాజెక్టు డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

### మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. పోనకల్లు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన తిరిగి ప్రవేశపెడుతున్నందుకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

# డా. బిఆర్ అంబేద్కర్ ఆశయాల బాటలో నడుద్దాం

ఆయన స్ఫూర్తితో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలి - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని అంబేద్కర్ స్మృతివనంలోని 125 అడుగుల ఎత్తయిన డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూల మాలలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. బాబా సాహెబ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, జీవన ప్రమాణాలు పెంచేందుకు బాబా సాహెబ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆలోచనల స్ఫూర్తితో రాష్ట్రం, దేశాభివృద్ధికి సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. భారతదేశ ఖ్యాతిని నలుదిశలా చాటేందుకు గొప్ప కృషిచేసిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజంలో మనం ఇంత స్వేచ్ఛగా, క్రమశిక్షణతో జీవిస్తున్నామంటే దానికి రాజ్యాంగ ఔన్నత్యమే కారణమని, అలాంటి విశిష్ట రాజ్యాంగాన్ని అందించడంలో డా. బీఆర్ అంబేద్కర్ కృషి చాలా గొప్పదని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె.శ్రీనివాస శిరోమణి, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, దళిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ, లెనిన్ సెంటర్, డా. బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి డా. బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజనీతిశాస్త్రం, చరిత్ర, ఆర్థికశాస్త్రం.. ఇలా ఒకటి రెండని కాదు ఎన్నో రంగాలకు చెందిన అంశాలపై లోతైన పరిశోధన చేసి, ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించిన మహనీయుడు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భౌగోళికంగా, సాంస్కృతికంగా ఎంతో వైవిధ్యమున్న భారతదేశంలో ప్రజలందరూ మనమందరం భారతీయులం అనే ఐక్యతా భావనతో ముందుకెళ్తున్నారంటే అందుకు డా. బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఔన్నత్యం కారణమని వివరించారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు.. ఇలా ఎన్నో విశిష్టతలకు నెలవు భారత రాజ్యాంగమని పేర్కొన్నారు.సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలి:.. సామాజిక అసమానతలను విద్యతో రూపుమాపవచ్చని.. డా. బీఆర్ అంబేద్కర్ చేసిన మంచి ఆలోచనలు, ఆశయాల బాటలో యువత నడుస్తూ రాష్ట్రం, దేశాభివృద్ధిలో కీలక భాగస్వాములు కావాలని, సమాజానికి సుసంపన్న వనరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్‌తో అనుబంధం, సంబంధమున్న ప్రాంతాలను పంచతీర్థగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జన్మభూమి, శిక్షాభూమి, దీక్షాభూమి, చైత్యభూమి, పరినిర్వాణ భూమి ప్రాంతాలను చారిత్రక, సాంస్కృతిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు ఎస్‌సీ గురుకులాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను, ప్రాజెక్ట్ సంకల్ప్ ద్వారా ఎస్‌సీ, ఎస్‌టీ విద్యార్థులకు జేఈఈ, ఐఐటీ, సివిల్స్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లతో పాటు వివిధ ఆర్థిక సహాయ పథకాలను అమలుచేస్తున్నట్లు వెల్లడించారు.



అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద ఆయన జయంతిని నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి.లక్ష్మీశ

# తిరుమల సమాచారం

## సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీవారి సుప్రభాతసేవలో అన్నాలెజినోవా

- వెంగమాంబ అన్నప్రసాదకేంద్రంలో రూ.17లక్షలు వితరణ
- స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా అటు హిందూ సాంప్రదాయాలను ఇటు టిటిడి ఆలయ నిబంధనలను పాటిస్తూ ,కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అచ్చతెలుగు ఆడపడచులా ఆమె చీరలో సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవలో పాల్గొని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆద్యంతం ఆమె ఆలయంలో భక్తిభావంతో గడిపారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె కుమారుడు మార్క్‌శంకర్ పవనోవిచ్ ఇటీవల సింగపూర్‌లో అగ్నిప్రమాదంలో స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడిన విషయం విదితమే. ఆరోగ్యంగా కోలుకోవడంతో కుమారుడి పేరున ముందుగా ఆమె తిరుమలకు చేరుకుని ఆదివారం రాత్రితలనీలాలు సమర్పించారు. వరాహస్వామిని దర్శించుకోవడం విశేషం. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,సతీమణి అన్నా లెజినోవా కుమారుడు మార్క్‌శంకర్ ఆరోగ్యంగా కోలుకోవడంతో సోమవారం మధ్యాహ్నం తిరుమలలో భక్తులకు అన్నదానం వితరణ చేశారు. స్వయంగా లెజినోవా 17లక్షల రూపాయలు విరాళాల డిడిని టిటిడి అధికారులకు అందజేశారు. మధ్యాహ్నం ఒకపూటకు అయ్యే అన్నదానం ఖర్చు 17లక్షలు రూపాయలు అందించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. తోటిభక్తులతో కలసి ఆమె అన్నప్రసాదం స్వీకరించారు. వెంగమాంబ భవనంలో ఆమెను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మర్యాదపూర్వకంగా కలసి పలకరించారు. అన్నప్రసాదాల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. లెజినోవాను చూడటానికి పవన్ అభిమానులు, కూటమి నేతలతో సందడిగా మారింది. మధ్యాహ్నం ఆమె తిరుమల నుండి బయలుదేరి హైదరాబాద్‌కు వెళ్ళారు. కుమారుడు ఆరోగ్యంగా కోలుకోవడంతో ఆపదమొక్కుల వెంకన్నకు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన అన్నా లెజినోవా సోమవారం ఉదయం ఆలయంలో,తిరుమలలో పూర్తిగా సాంప్రదాయాలు పాటించారు. అన్నదానం భవనంలో ఆమె శ్రీవారి చిత్రపటానికి హారతి ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఆమె సాంప్రదాయ దుస్తులు ధరించి తిరుమలలో ఆద్యంతం భక్తిభావంతోనే గడిపారు.

## మండువేసవిలో ఉరుములు, వడగళ్ల వాన

### - ఘాట్‌లో ఈదురుగాలులు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వేసవిఉష్ణోగ్రతలు 41డిగ్రీలు నమోదై, సూర్యవేడికి భక్తులు విలవిలాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. నల్లటిమబ్బులు కమ్ముకుని ఉరుములతో వడగళ్ళవాన కురిసింది. పది నిమిషాలుపైగా తిరుమల, తిరుమల ఘాట్‌రోడ్లపై వర్షం కురిసింది. ఈదురుగాలులు వీచాయి. దీంతో ద్విచక్రవాహనాల్లో ఘాట్‌లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేసవిలో కాస్తఉపశమనం కలిగించేలా వాన కురిసింది. మళ్ళీ ఎప్పుడు వస్తావు వానా అంటూ భక్తులు



ఆలయం ముందు వేడుకున్నారు. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. బలమైన గాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్‌రెడ్డి, ఏపి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, భారత ఫీల్డింగ్ కోట్ టీం దిలీప్ శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల కదంబవనంలో మంటలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి మండుతుండటంతో సోమవారం మధ్యాహ్నం 2.30గంటల ప్రాంతంలో తిరుమలలోని హెచ్‌విసి ప్రాంతంలో ఉన్న కదంబవనంలో అగ్నిమంటలు వ్యాపించాయి. ఈ మంటలు ఎలా వ్యాపించాయనేది తెలియకపోయినా ఆ ప్రాంతంలో భక్తులు ఎవరైనా అగ్గిపుల్లగీయడంగానీ, సిగరెట్‌ముక్క పడేయడం వల్ల జరిగి ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, విజిలెన్స్



సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తెచ్చారు.దీంతో పెద్ద నష్టం తప్పింది. ఈ ప్రాంతంలోని మార్గంలో భక్తులు కూడా సంచరిస్తుంటారు.

# అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షమొందాలి!

## కాషాయంతో కళ కళ లాడిన శుకబ్రహ్మాశ్రమం

## దేశ నలుమూలల నుంచి పీఠాధిపతులు రాక

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అనంతమైన పరమాత్మని ఆరాధించి మోక్షం మొందాలని గుంటూరు నంబూదాద్రి ఆశ్రమం పీఠాధిపతి యోగినిచంద్రకాళీమాతాజీ పిలుపు నిచ్చారు.సోమవారం ఆశ్రమంలోని ప్రసంగాల వేదిక మీద ఆమె మాట్లాడుతూ గురువు అవసరాన్ని, ప్రాధాన్యతను వివరించారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న జీవనది స్వర్ణముఖి వద్దున వెలసిన శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆరాధనోత్సవాలకు దేశ నలు మూలల నుంచి మఠాధి పతులు, పీఠాధిపతులు కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఆశ్రమం వరకు కాషాయంతో శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం కళ కళ లాడింది.ఆశ్రమ పీఠాధిపతి విద్యాస్వారూపానందగిరి స్వామి పర్యవేక్షణలో ఆరాధనోత్సవాల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి వివరించారు. మట్టిని మాణిక్యంగా అలాగే ఏమి తెలియని వ్యక్తిని మేధావిగా తీర్చి దిద్దే శక్తి ఒక్క గురువుకే ఉందని నంబూరు పీఠాధిపతి చంద్రకాళీమాతాజి అన్నారు. సోమవారం నాటి కార్యక్రమాలకు ఆమె ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె గురువు గొప్పతనం గురించి వివరిస్తూ గురుబోధనలతో అజ్ఞాని విజ్ఞాని కాగలడన్నారు. గురువు అనుగ్రహం చేత ఎంతో విజ్ఞానాన్ని సంపాదిస్తున్నాడని కానీ గురుబోధనల్లోని ఆధ్యాత్మిక చింతనను విస్మరిస్తున్నారన్నారు. మనల్ని పుట్టించిన భగవంతుని ఆరాధనను విస్తరిస్తున్నారు.

# భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య!

## విశాఖలో చోటుచేసుకున్న ఘటన..

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భర్త చేతిలో నిండు గర్భిణీని దారుణ హత్య..!!!విశాఖ మరో లో దారుణ ఘట!!అనుమానపు మనస్పర్థలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!!!నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులుమానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి.అనుమానం అనే పెను భూతంతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.నూరేళ్లు నిండకుండానే అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు.ఇందులో ఆర్థిక సంబంధాలు కారణం కాగా మరికొన్ని వివాహేతర సంబంధాల కారణంగా కనిపిస్తున్నాయి.ఈ క్రమంలోనే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు.ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు.సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఇక వివరాల్లోకి వెళ్తే..అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీధర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డాడ జ్ఞానేశ్వర్2022 డిసెంబర్ 10గెడ్డాడ జ్ఞానేశ్వర్ పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం.పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీ లో వీరు నివాసం వుంటున్నారు.వాళ్ళింట్లో వీళ్ళిద్దరికి పెళ్లి అయినట్లు కానీ,ఆమె గర్భవతి అయినట్లు కానీ తెలీదు.ఇదిలావుండగాహాస్పిటల్ లో సోమవారం నాటికి డెలివరీ డేట్ కూడా ఇచ్చారు.రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాలిసి ఉంది.ఆదివారం ఎందుకు సోమవారం వెళ్దామని భర్త నచ్చ చెప్పాడు.అయితే ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.జ్ఞానేశ్వర్ కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేది.ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిపై ఆమెకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి.వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలోచున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలించారు.ఇప్పటికే ఆమెకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీకరించినట్లు సమాచారం. పోలీసులు కూడా హత్య గా కేసు నమోదు చేశారు. గెడ్డాడ జ్ఞానేశ్వర్ కుసాగర్ నగర్ వ్యూ పాయింట్ లో రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు కూడా ఉన్నాయి.క్షణికావేశంలో తాను ఈ తప్పు చేశానని పోలీసుల ముందు అంగీకరించినట్లు తెలుస్తోంది.

pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com

శాఖా కార్యాలయం: ప్లాట్ నం. 39-3, 2వ అంతస్తు, M.G రోడ్, ఉకాంజలి షోరూం దగ్గర, విజయవాడ-520010.

తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

[illegible]

ప్రదేశం: విజయవాడ, తేదీ: 14-04-2025

15-4Pg6exHMNWJQE.qxd:15-4Pg6exHMNWJQE.qxd 1/1/02 8:03 AM Page 1



# కడప చెన్నై జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం - ముగ్గురు దుర్మరణం

**రాజంపేట అర్బన్ ఏప్రిల్ 14 ప్రభాతవార్త** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. తిరుపతి నుంచి నంద్యాల వెళుతున్న స్కార్పియో వాహనం ఎదురుగా వస్తున్న కడప డిపోకు చెందిన ఏసి బస్సును ఢీకొనడంతో స్కార్పియో లో వస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు .అతి వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ప్రమాద దృశ్యం భీతావహంగా కనిపించింది. బస్సును ఢీకొన్న స్కార్పియో టాప్ మొత్తం లేచి దూరంగా పడిపోయిందంటే ఎంత వేగంగా వాహనం నడిపారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనలో వెనుక వస్తున్న పోలీసు వాహనం బొలేరో కూడా చెట్టుకు ఢీకొంది.కడప తిరుపతి ఏసి బస్సును కూడా ఢీకొట్టిన స్కార్పియోలో ప్రయాణిస్తున్న నంద్యాల జిల్లా బండి ఆత్మకూర్ మండలం సోమరాజుల పల్లెకు చెందిన వినోద్ అక్కడికక్కడే మరణించాడు. అలాగే చాగలమర్రి మండలం బి కొత్తపల్లి కు చెందినతో పాటు ధర్మారెడ్డి మృతి చెందాడు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఒక పోలీస్ కానిస్టేబుల్ కు కూడా గాయాలయ్యాయి. వెంటనే సంఘటన స్థలానికి కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు, ఎస్ఐ శివప్రసాద్ చేరుకొని రాకపోకలు పునరుద్ధరించారు. స్కార్పియో నుంచి మృతులను వెలికి తీసేందుకు చాలా కష్టపడ్డారు. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా మారిపోయాయి.

ఈ రోడ్డు ప్రమాదం దుర్ఘటనపై రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు సత్వర చికిత్స అందించాలని ఆదేశించారు. పోలీసు సహాయక చర్యలు చేపట్టారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమతుల్లేని బాణసంచా తయారీలు - అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ పూజ్యం

**అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అనకాపల్లి జిల్లాలో జరిగినన్ని ప్రమాదాలు ఏ జిల్లాలో కూడా కానరావు. పారిశ్రామిక హబ్ గా రూపుదిద్దుకుంటున్న తరుణంలో జిల్లాకు ఇటువంటి పరిణామాలు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. కైలాస పట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన భారీ పేలుళ్ళు, 8 మంది మృతి, మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు ?!!!జిల్లాలో మొత్తం బాణాసంచా తయారీ కేంద్రాలు 40 ఉండగా వీటిలో 20 కి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారికంగా కొనసాగుతున్నాయంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది. కోటవురట్ల బాణా సంచా తయారీ కేంద్రం కు వచ్చే ఏడాది వరకూ లైసెన్స్ కు అనుమతులు ఉన్నప్పటికీ పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి ఏటా తీసుకోవాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్లుగా తెలుస్తోంది. ఈ మూడు శాఖలు కూడా రొటీన్ చెకప్ కూడా చేయలేనట్లు తెలుస్తుంది. అనుమతులకు మించి ప్రమాదకరమైన మందుగుండు ముడిసరుకు నిల్వలు ఉన్నాయని సాక్షాత్తు హోం మంత్రి అనిత మీడియా సమావేశంలో చెప్పారు. ఈ నిల్వలు అధికంగా ఉన్న కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందనే చెప్పాలి. ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం మండలం లో బాణాసంచా తయారీ కేంద్రంలో ఏడేళ్ల క్రితం పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో అంత పెద్ద ప్రమాదం సంభవించినపుడు అధికారులు ఇంత నిరక్ష ్యంగా ఎలా ఉన్నారు ?ఈ ప్రమాదాలు పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపమనే చెప్పవచ్చు. ఆదివారం జరిగిన ప్రమాదంలో బాణాసంచా కేంద్రం నిర్వాహకుడు కూడా మృతి చెందడంతో బాధితులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. జనావాసాల నడుమ బాణాసంచా తయారీ కేంద్రం కు అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినా!!!పర్యవేక్షణ నిరంతరం ఉండాలని గ్రామస్తులు చెబుతున్నారు. మృతుల్లో ముగ్గురు సామర్లకోట కు చెందిన వారు కాగా, మిగిలిన వారు కోటవురట్ల ప్రాంతంలో వేరు వేరు గ్రామాలకు చెందిన వారు.

కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత...పేలుడులో మృతి చెందిన వారి దేహాలను అధికారులు ఆయా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరు మృతదేహాలకు నర్సీపట్నం లో పోస్ట్ మార్టం నిర్వహించగా, రెండు మృతి దేహాలకు అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. క్షతగాత్రులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడం.

# సీతంపేట దగ్గర గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14( ప్రభాతవార్త ):** నిడదవోలు పట్టణం చెంచు పేటకు చెందిన ఇద్దరు యువకులు ప్రవీణ్ (15), హర్ష(18) లు విజ్జేశ్వరం సమీపంలోని సీతంపేట మద్దూరులంక బ్యారేజ్ దగ్గర గోదావరిలో ఈతకు దిగి గల్లంతవడం బాధాకరమని మంత్రి కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం విషయం తెలియగానే హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కాకినాడలోని ఎస్డీఆర్ఎఫ్ బృందం,స్థానికంగా ఉన్న గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది, మత్స్యశాఖ సిబ్బంది, పోలీసుల సాయంతో దాదాపు గంటకు పైగా గాలింపు చర్యలు చేపట్టారు. లోతు దాదాపు 100 అడుగులు ఉండటం వల్ల యువకుల జాడ ఇంకా తెలియలేదని, గాలింపు చర్యలను తీవ్రతరం చేశామని వివరించారు. ఎంత ఆలస్యమైనా గల్లంతైన యువకులను వెలికితీసి తీరుతామన్నారు. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశానన్నారు. బంగారు భవిష్యత్ ఉన్న ఇద్దరు చిన్నారులను చిన్నవయసులో గల్లంతు కావడం తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు. వారి ఆవేదన చూస్తుంటే గుండె తరుక్కుపోయేలా చేసిందన్నారు. ఈ విషయమై ఇప్పటికే సీఎంవో స్థాయి అధికారులతో చర్చించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ సాయంతో సహాయక చర్యలను ముమ్మురం చేశామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావతృతం కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి దుర్గేష్ అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు చదువుతో పాటు భద్రతా చర్యలు ఏ రకంగా ఉండాలి, నివారణ ఏంటి అనే తదితర అంశాలపై పాఠశాల, కళాశాల స్థాయుల్లోనే అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ప్రతి ఏటా ఈ తరహా ఘటనలు రివాజుగా మారడం బాధాకరంగా ఉందన్నారు.గోదావరి పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు, సమాజంలో పౌరులకు ఈ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.



## ఆగమోక్తంగా శ్రీ మల్లేశ్వరుని ఆలయంకు ద్వాదశ ప్రదక్షణలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో సోమవారం ద్వాదశ ప్రక్షణా కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈనెల 8 నుండి 13వరకు వైభవోపేతంగా నిర్వహించిన చైత్రమాస బ్రహోత్సవాలు పవిత్ర కృష్ణానదిలో ఆదివారంజరిగిన నదీ విహారంతో ముగిసిన అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పంచవాయిద్యము, వేదపఠనము, రుద్రసూక్తము, స్తోత్ర పఠనము, భేరి, కహలకము (కొమ్ముబూర), కాంస్యనాదము, వీణానాదము, మురళీనాదము, గానము, నృత్యము, మౌనము వంటి 12 అంశములతో 12 ప్రదక్షణలు జరిగాయి. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు పవళింపు సేవ నిర్వహించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన వై మధుసూదన రావు రు.1లక్ష విరాళం, బంగారు గోపురం పనులకు రు.1లక్ష విరాళాన్ని, గో సంరక్షణకు రు.1లక్ష, శివాలయం అభివృద్ధికి రు.15,101, వెరసి మొత్తం రు.3,15,101లను సోమవారం అధికారులకందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## .ప్రభుత్వ భూములకు రక్షణగా వుండాల్సిన రెవెన్యూ అధికారులే రాజకీయ నాయకుల్లా వ్యవహారిస్తున్నారు

**దొరవారిసత్రం ఎప్రిల్ 14 ప్రభాత వార్త..** తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందంటు మండల ప్రజలు వాపోతున్నారు.గత మూడు నెలలుగా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు,చెరువు భూములలో రెచ్చిపోతున్న గ్రావెల్, మట్టి దొంగలు,తమకేమి పట్టనట్టు వ్యవహారిస్తున్న స్తానిక రెవెన్యూ అధికారులు. దొరవారిసత్రం మండలం అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ చెరువు భూములు ఆక్రమనకు గురైతున్నాయని,మట్టిమాఫియా,ఇసుక మాఫియా జరుగుతుందని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని సమాచారం.గత కొంతకాలంగా అక్కరపాక రెవెన్యూ పరిధిలో చెరువు భూమలను ఆక్రమించి రియలస్టేటు వెంచర్లు ఏర్పాటు చేశారని పలు మార్లు స్తానిక రెవెన్యూ అధికారికి అక్కరపాక ఆయకట్టు కమిటీసభ్యులు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని, అక్రమంగా చెరువు భూములు ఆక్రమించి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవట్లేదని ఆయకట్టు కమిటీ సభ్యులు తెలిపారు.అక్కరపాక రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల్లా వ్యవహారిస్తూ చట్టాన్ని తన చుట్టంలా మార్చి ప్రభుత్వ భూములు రక్షనలో ఉదారంగా వ్యవహారిస్తున్నారని పలువురు వాపోతున్నారు.ప్రభుత్వ భూముల ఆక్రమన,మట్టి మాఫియా జరుగుతున్నా తమకు పట్టనట్టు వ్యవహారిస్తున్న తీరుపై గ్రామ ప్రజలు పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. రెవెన్యూ పరిధిలో జరిగే భూ ఆక్రమనలు,చెరువు భూమిలో మట్టి తవ్వకాలపై మండల రెవెన్యూ అధికారికి పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని అక్కరపాక గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఈ విషయమై ఆర్.డి.ఓ కిరణ్మయి గారిని వివరన అడగగా వారు స్పందించలేదని సమాచారం.

## కార్యకర్తల ఆమోదం లేని వారికి పదవులు ఇచ్చే ప్రసక్తి లేదు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్ 14,ప్రభాతవార్తప్రతినిధి:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా మార్కుల సాధన - నేడు మంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డులు

**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రైవేటు ఇంటర్మీడియట్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్, ఒకేషనల్ కాలేజీల్లో విద్యను అభ్యసించి అసమాన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సన్మానించనున్నారు. 15వ తేదీ మధ్యాహ్నం 2 గం.లకు ఉండవల్లి నివాసంలో జరగనున్న జరగనున్న సన్మాన కార్యక్రమంలో ఇంటర్మీడియట్, ఒకేషనల్ కోర్సుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. వారితో కలిసి మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించనున్నారు. ఇంటర్, ఒకేషనల్ లో టాప్ మార్కులు సాధించిన 52 మంది విద్యార్థులకు సన్మానంప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రైవేటు కాలేజీల మాదిరిగా అభినందించి, ప్రోత్సహిస్తామని విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేయడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఒకేషనల్ కాలేజీల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ), ఏపీఆర్ జేసీ, ఆదర్శ పాఠశాలలు, హైస్కూల్ ప్లస్ లలో ఎంపీసీ, బైపీపీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎమ్ఈసీ గ్రూప్ ల్లో అత్యధిక మార్కులు సాధించిన 28 మంది విద్యార్థులతో పాటు ప్రభుత్వ వృత్తి విద్యా కాలేజీల్లో వివిధ కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది విద్యార్థులు కలిపి మొత్తం 52 మంది టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి లోకేష్ అభినందించనున్నారు. వీరిలో 6గురు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు.అత్యుత్తమ మార్కులు పొందిన 52 మందిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు .



ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్.

# 2026 నాటికి ముక్త్యాల-మాదిపాడు మధ్య కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణాకు సరిహద్దు గ్రామంగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ముక్తా ్యలలోని కృష్ణానదిపై గుంటూరు జిల్లా మాదిపాడు వరకు నిర్మిస్తున్న బ్రిడ్జిని 2026 నాటికి పూర్తి చెయ్యాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెదకూరపాడు ఎంఎల్ఏ భాష్యం ప్రవీణ్‌తో కలిసి సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులను రాజగోపాల్ పరిశీలించారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు నిర్మాణ పనుల తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఈబ్రిడ్జి వలన ఈ రెండు జిల్లాలతోపాటు సరిహద్దులోని తెలంగాణా గ్రామాల వారికి కూడా అన్ని విధాలుగా ఉపయోగాలు ఉంటాయన్నారు. బ్రిడ్జి ద్వారా రాకపోకలకు ప్రయాణాలు సులభతరం అవుతుందని, ఇంత వరకు బల్లకట్టుపై ప్రయాణించటం ఆందోళన, భయం కలిగిస్తున్నాయంటున్న ప్రజలకు బ్రిడ్జి ద్వారా ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈప్రాంతంలో సిమెంటు పరిశ్రమలు కూడా ఎక్కువగా ఉండటం వలన రవాణా రంగానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అలాగే ఆర్ అండ్ బి శాఖ మంత్రి కూడా ఈ బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారన్నారు.

జరుగుతున్న ఈ నిర్మాణ పనులను పరిశీలించేందుకు తాము తరచుగా ప్రాజెక్టు వద్దకు వస్తుంటామన్నారు.

# నడిరోడ్డు పై బేడీలతో వైసిపి కార్యకర్తలు

## భగ్గుమన్న నాయకులు, కుటుంబీకులు కలకలం రేపిన పోలీసుల తీరు



విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత వేణు రెడ్డి


**హిందూపురం ఏప్రిల్ 14 ప్రభాతవార్త** ఓ కేసులో వైసీపీకి చెందిన ఇద్దరు కార్యకర్తలను హిందూపురం వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి సోమవారం మధ్యాహ్నం నడిరోడ్డుపై బేడీలతో నడిపించుకుంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన సంఘటన కలకలం రేపింది. ఇది తెలిసిన వైసీపీ శ్రేణులు, నిందితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మూడు రోజుల కిందట టిడిపికి చెందిన మోహన్ అనే వ్యక్తి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తీవ్ర దుర్భాషలాడి సెల్ఫీ వీడియోని రిలీజ్ చేశారు. ఆ వీడియో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వైసిపి జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు వాల్మీకి లోకేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబేద్కర్ నవీన్ రెండు రోజుల కిందట మోహన్ ఇంటికి వెళ్లి బెదిరించినట్టు పోలీసులకు ఆధ్వర్యంలో ఫిర్యాదు రాగా ఈ ఇద్దరినీ ఆదివారం అనంతపురం సమీపంలోని గూగూడు వద్ద అరెస్టు చేసినట్టు తెలిసింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హిందూపురానికి తీసుకొచ్చిన పోలీసులు గురునాథ్ సర్కిల్ నుంచి లోకేష్, నవీన్ లను బేడీలతో వన్ టౌన్ స్టేషన్ వరకు సిఐ రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో నడిపించుకుంటూ తీసుకెళ్లడం తాజా వివాదానికి కారణమైంది. ఈ ఉదంతం పై సాయంత్రం ప్రెస్ క్లబ్ లో వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక భర్త వేణురెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయగా నిందితుల కుటుంబీకులు కూడా హాజరయ్యారు. వేణురెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. అంబేద్కర్ జయంతి రోజున పోలీసులు వ్యవహారించిన తీరు ఒక బ్లాక్ డేగా అభివర్ణించారు. ఎమ్మెల్యే, పిఏలు చెప్పినట్టు పోలీసులు నడుచుకు ంటున్నారని పసుపు కండువాలు వేసుకొని డ్యూటీ నిర్వహించాలని వ్యాఖ్యానించారు. వైసీపీకి చెందిన దళిత, బీసీ వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలను అమానుష రీతిలో బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లడాన్ని ఖండించారు. పోలీసులు అంటే తనకు ఎంతో గౌరవం ఉండేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. లోకేష్, నవీన్ లపై హత్యాయత్నం సెక్షన్ ను ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. పోలీసుల తీరును నిరసిస్తూ మంగళవారం ఉదయం దళిత నాయకులంతా కలిసి వన్టౌన్ స్టేషన్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నిందితుల భార్యలు మాట్లాడుతూ తప్పు చేసి ఉంటే చట్ట ప్రకారంగా శిక్షించాలని ఇలా రోడ్డుపై ఊరేగింపు గా బేడీలతో తీసుకురావడం తమకు తీరని ఆవేదన కలిగించిందని అన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో డప్పు కొడుతూ ర్యాలీలో పాల్గొన్న అనంతపురం ఎమ్మెల్యే అనంతపురం ఎంపీ

**అనంతపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ డప్పు డప్పులు కొడుతూ నగర వీధుల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం పలువురిని ఆకట్టుకుంది. విశేషం. ఎమ్మెల్యే డప్పు కొట్టడం చూసి.. ఇతర నాయకులంతా ఎంతో ఉత్సాహంగా కనిపించారు. అనంతరం జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ , ఎమ్మెల్యే తో పాటు , జిల్లా టిడిపి అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే, ఎంపీ, ఇతర నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ లేని భారతదేశాన్ని మనం ఊహించలేమన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటం ముద్రించాలి


## అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పేరెల్లి ఎలిషా మాదిగ



**విజయవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారతరాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీపై ముద్రించాలని ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు సమర్పించి నివాళర్పించిన అనంతరం మాట్లాడుతూ ఒక న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి, దళితులు, మహిళలు, కార్మికుల హక్కులకోసం పై నిరంతర పోరాటం చేసిన యోధుడని శ్లాఘించారు. అమెరికా 100 డాలర్‌పై ఆయన చిత్రపటాన్ని ముద్రించారని, కాని మన పాలకులు ఇప్పటివరకు కరెన్సీపై ఆయన చిత్రపటం ముద్రించలేదని మన దేశ కరెన్సీపై కూడా అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించి గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మందా వెంకటేశ్వరరావు మాది, లింగాల నరసింహులు మాదిగ, కంపాటి వెంకటేశ్వరరావు మాదిగ, నూకపోగు ఏసు మాదిగ, కటికల సైదులు మాదిగ, వేల్పుల సురేష్, బేతపూడి జనార్ధన్, జిల్లా సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# రూ.12కోట్లతో తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధి!

## - పూర్తిస్థాయిలో పటిష్టతకు చర్యలు



**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో నెలవైన కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న ప్రధాన రవాణామార్గాలు రెండు ఘాట్‌రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి టిటిడి సంకల్పించింది. ఇందుకోసం 12కోట్ల రూపాయలతో రెండవ,మొదటి ఘాట్‌రోడ్లపై తారురోడ్లు నిర్మించేందుకు నిర్ణయించింది. ఈ అంశంపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రతిపాదనలతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. భక్తుల సంఖ్యతోబాటు వాహనాల రాకపోకలు సంఖ్య పెరిగింది. ఈ నేపధ్యంలో ఎప్పుడో నాలుగేళ్ళక్రిందట ఘాట్‌రోడ్లను మరమ్మతలు చేశారు. తారురోడ్లను పునఃనిర్మించారు. అయితే ఈ రోడ్లు ఇప్పుడు బాగా దెబ్బతినడం. పలుచోట్ల గుంతలమయంగా మారింది. వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఘాట్‌రోడ్లను సరిచేయాలని భావించారు.

## సరిహద్దుల్లో నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలన

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రా సరిహద్దుల్లో అక్రమ మద్యం దందాపై నిరంతర దాడులుఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాల నిర్మూలనను చేపట్టారు. సరిహద్దు ప్రాంతాల్లో పెరుగుతున్న అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా అణిచివేతకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ భారీ స్థాయిలో ఆపరేషన్ నిర్వహిస్తోంది. నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలోని ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక సరిహద్దులలోని కీలక ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించబడ్డాయి. ఈ దాడుల ద్వారా అనేక మద్యం ఉత్పత్తి కేంద్రాలు ధ్వంసమయ్యాయి, వందలాది లీటర్ల బెల్లం ఊట, నాటు సారా పట్టుబడింది.సాధారణ పరిపాలనా శాఖ (రాజకీయం) , ఎక్సైజ్ శాఖల ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా చెప్పారు.

## రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ హఠాన్మరణం

### - జిఎం ఏకె జైన్ సహా పలువురి సంతాపం

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.కరణాకర్(40) సోమవారం హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సికింద్రాబాద్‌లోని లాలాపేట్‌లో నివసిస్తున్న ఆయన సోమవారం బాత్‌రూంకి వెళ్లి చాలా సేపటివరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత పిలిచిన తలుపుతట్టిన స్పందించకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా విగతజీవిగా పడివున్నారు. వెంటనే లాలాగూడలోని రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

కరుణాకర్ నేపథ్యం :- స్వతహాగా ఎస్అండ్‌టీ విభాగానికి చెందిన ఆయన గత కొన్నేళ్ల క్రితం రైల్వే పౌరసంబంధాల విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. మృధుస్వభావి,సౌమ్యుడు అయిన కరుణాకర్ సహచరులతో,పాత్రికేయులతో ఎంతో సన్నిహితంగా ఉంటూ రైల్వే మేనేజ్‌మెంట్, మీడియాలకు సమన్వయకర్తగా వ్యవహరించేవారు.

## రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన భూమి శ్వేత పత్రం విడుదల చేయండి వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లుగా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.

# అంబేద్కర్‌కు శత్రువులు బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్‌లే..

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్‌కు బీజేపీ, ఆర్ఎస్ఎస్ శత్రువులంటూ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. మోదీ సర్కార్‌లో అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఆయన వారసత్వంపై ఎప్పుడూ పెదవి విరిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్ కారణమని, ఆ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారని ఖర్గే తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఖర్గే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం ఆశయాలను కాంగ్రెస్ నాశనం చేసిందని హర్యానాలో మోదీ చేసిన వ్యాఖ్యలను ఖర్గే తిప్పికొట్టారు. అసలు అంబేద్కర్ సూత్రాలను మోదీ ఎప్పుడు అవలంబించారు? అని ఖర్గే ప్రశ్నించారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు వారు సిద్ధంగా లేరని అన్నారు. ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనకు మద్దతు ఇవ్వలేదని, బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అంబేద్కర్ మహర్ సమాజానికి చెందిన వాడని, అంటరాని వాడని అన్నట్లు తెలిపారు. 2 సంవత్సరాల క్రితం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పుడు కాంగ్రెస్ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. అందులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనేది మా డిమాండ్. అదే మా లక్ష్యం. దీని కోసం మేం చాలా కాలంగా పోరాడుతున్నాం. కానీ మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అహ్మదాబాద్ సమావేశంలో ఆ విషయంపై ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాం అని ఖర్గే చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. రాజ్యాంగం పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుంది. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళుతున్నాం అని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, కేంద్రం విధానాలను రూపొందిస్తోంది. కానీ, 2021 జనాభా లెక్కల గురించి ఇంత వరకు జాడ లేదు. సాధారణ జనాభా లెక్కలతో పాటు ఏ విభాగంలో ఎంత పురోగతి సాధించామో తెలుసుకోవడానికి కులగణన ఉపయోగపడుతుంది. అందుకే కులగణన కోసం కాంగ్రెస్ తన గళం వినిపిస్తోంది అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.

# నిప్పుతో చెలగాటమాడితే మీకే ముప్పు

## బంగ్లా తాత్కాలిక సారథి యూనస్‌కు హసీనా హెచ్చరిక



**ఢాకా, ఏప్రిల్ 14:** బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చర్యలను మాజీ ప్రధాని షేక్ హసీనా దుయ్యబట్టారు. నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్నే దహించి వేస్తుందని హెచ్చరించారు. అధికార దాహంతో విదేశీయులతో కలిసి దేశ పతనానికి యత్నించారని తీవ్ర ఆరోపణలు చేశారు. బంగ్లాలోని తన మద్దతుదారులను ఉద్దేశించి హసీనా వర్చువల్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా యూనస్‌ను స్వార్థపూరిత రుణదాత అని దుయ్యబట్టారు. 'బంగ్లాదేశ్ స్వాతంత్ర్య ఉద్యమానికి సంబంధించి అన్ని గుర్తులను చెరిపేస్తున్నారు. స్వాతంత్ర్య సమర యోధులను అవమానిస్తున్నారు. వారికి గుర్తుగా అన్ని జిల్లాల్లో నిర్మించిన భవనాలను తగలబెడుతున్నారు. ఈ చర్యలను యూనస్ సమర్థించుకుంటున్నారా? మీరు నిప్పుతో చెలగాటమాడితే అది మిమ్మల్ని దహించివేస్తుంది. ఆ వడ్డీ వ్యాపారి, అధికార, ధన దాహం కలిగిన స్వార్థపరుడు విదేశీయులతో కలిసి కుట్ర పన్నాడు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ సంపదను ఉపయోగించాడు. అక్కడి రాజకీయ పార్టీలు అవామీలీగ్ నాయకులపై దారుణాలకు ఒడిగడుతున్నాయి' అని మండిపడ్డారు. గతంలో కూడా ఆమె ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అవామీ లీగ్ పార్టీ సభ్యులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్న వారికి తగిన బుద్ధి చెప్పేరోజు వస్తుందని అన్నారు. త్వరలో బంగ్లాకు తిరిగి వస్తానని అన్నారు. 'ఒక్క రోజులోనే నా తండ్రి, తల్లి, సోదరుడిని కోల్పోయాను. నాడు వారు మమ్మల్ని దేశంలోకి రానివ్వలేదు. మీ సొంత వారిని కోల్పోయి ఇప్పుడు మీరంతా అనుభవిస్తున్న బాధను నేను అర్థం చేసుకోగలను. నా ద్వారా మీ అందరికీ మంచి చేయాలని ఆ భగవంతుడు కోరుకుంటున్నాడేమో. అందుకే నన్ను ఇంకా రక్షిస్తున్నాడు. నేను తిరిగి వచ్చాక అన్యాయం చేసిన వారందరికీ కఠిన శిక్ష అమలుచేస్తా' అని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదిలా ఉంటే.. హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతోపాటు ఆమె సోదరి రెహానా, మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంటు జారీ అయింది.

# టారిఫ్‌ల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు

## చైనాకైతే రాయితీ ప్రసక్తే లేదు:డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా టారిఫ్‌ల నుంచి ఏ దేశానికి మినహాయింపు లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెగేసి చెప్పారు. మరీ ముఖ్యంగా చైనాకు ఎటువంటి రాయితీ లభించదని తేల్చేశారు. తన కఠిన వాణిజ్య విధానాన్ని ఆయన ఆదివారం పునరుద్ఘాటించారు. 'మా నుంచి అసంబద్ధమైన వాణిజ్య మిగులు, నాన్ మానిటరీ టారిఫ్ అడ్డంకులు సృష్టించిన ఏ దేశానికి మినహాయింపు లభించదు. ముఖ్యంగా చైనాకు రాదు. ఆ దేశం మాతో దారుణంగా వ్యవహరించింది. శుక్రవారం టారిఫ్ మినహాయింపు ప్రకటించలేదు. ఆ ఉత్పత్తులు 20 శాతం ఫెంటనిల్ పన్ను పరిధిలోకి వస్తాయి. అవి కేవలం ప్రత్యేకమైన టారిఫ్ బకెట్‌లోకి మారాయి. తప్పుడు వార్తలు రాసేవారికి ఇది తెలుసు కానీ, వారు దీనిని రిపోర్టు చేయరు. రానున్న నేషనల్ టారిఫ్ ఇన్వెస్టిగేషన్‌లో సెమికండెక్టర్లు, మొత్తం ఎలక్ట్రానిక్ సామగ్రిని పరిశీలిస్తున్నాం. దీనిని బట్టి దేశీయంగా వీటిని ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉందని తేలింది. అప్పుడే మనం చైనా చేతిలో బందీగా మారకుండా ఉంటాం. ఆ దేశం అమెరికా ప్రజల శక్తిని దెబ్బతీయడానికి ఉన్న ప్రతీ అవకాశాన్ని వాడుకొంటోంది. దానిని కొనసాగనీయం. ఆ రోజులు ముగిశాయి. అమెరికా స్వర్ణయుగం మొదలైంది. భవిష్యత్తులో పన్ను, నియంత్రణల్లో భారీ మొత్తం మినహాయింపులు లభించనున్నాయి. మన దేశంలోని వస్తువులు తయారుచేసి గతంలో ఇతర దేశాలు ముఖ్యంగా చైనా మనతో ఎలా వ్యవహరించిందో మనం కూడా అలానే చేద్దాం. చివరిగా చెప్పేదేంటంటే మన దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత పెద్దది, మెరుగైంది, బలమైందిగా మార్చనున్నాం. మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అని ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు.

**మరిన్ని టారిఫ్‌లు:** ఇక అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆదివారం మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ వస్తువులపై ట్రంప్ కార్యవర్గం ఇచ్చిన మినహాయింపులు తాత్కాలికమైనవే అన్నారు. రెండు నెలల్లోపు ప్రకటించనున్న సెమీకండక్టర్ టారిఫ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. వాటి ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు తరలించేలా వాటిపై దృష్టి పెట్టనున్నామన్నారు. 'మాకు సెమీకండక్టర్లు, చిప్స్, ఫ్లాట్ ప్యానల్స్ అవసరం. అమెరికాను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఉంది. మాకు అవసరమైన అన్ని వస్తువుల కోసం మేము ఆగ్నేయాసియాపై ఆధారపడదల్చుకోలేదు. అందుకే వారిని ప్రతీకార పన్నుల నుంచి మినహాయించి.. సెమీకండక్టర్ పన్నుల పరిధిలోకి తీసుకొద్దామని ట్రంప్ అంటున్నారు' అని లుట్నిక్ వెల్లడించారు.

## ట్రంప్ హత్యకు డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను కాల్చిచంపిన యువకుడు

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికాలో డబ్బులివ్వలేదని తల్లిదండ్రులను ఓ యువకుడు(17) దారుణంగా కాల్చి చంపిన కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడని తెలిపింది. అందుకోసం డబ్బులు ఇవ్వట్లేదనే తల్లిదండ్రులపై దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ మేరకు ఫెడరల్ వారెంట్‌లో అధికారులు వెల్లడించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీ ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల నికిటా క్యాసప్ అనే కుర్రాడు, ఫిబ్రవరి 11న తన తల్లి టటియానా, సవతి తండ్రి డొనాల్డ్ మేయర్‌ను తన నివాసంలోనే అతి దారుణంగా తుపాకీతో కాల్చాడు. అనంతరం వారిద్దరూ మృతిచెందారు. ఆ తర్వాత వారి మృతదేహాలతో పాటే నివసించాడు. అనంతరం 14వేల డాలర్లు నగదు, పాస్‌పోర్ట్ తదితర వస్తువులు తీసుకుని ఇంటి నుంచి పరారయ్యాడు. ఘటన జరిగిన కొద్ది రోజులకు నిందితుడి ఇంటి ఈ నుంచి దుర్వాసన రావడం మొదలైంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి వచ్చి చూడగా హత్య విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మార్చిలో కాన్సస్‌లో నిందితుడు నికిటాను అరెస్టు చేశారు పోలీసులు. అనంతరం తమదైన శైలిలో విచారించగా నిందితుడి గురించి సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఆర్థిక అవసరాలు, స్వేచ్ఛకోసమే అతడు తల్లిదండ్రులను చంపినట్లు వెల్లడైంది. అంతేకాకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేందుకు నికిటా కుట్ర చేసినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. అయితే, నిందితుడు పన్నిన దారుణమైన ఈ కుట్ర గురించి తల్లిదండ్రులకు తెలియడం వల్లనే వారిని నికిటా చంపేసినట్లు తెలిసింది. వారిని చంపిన తర్వాత ఆ నిందితుడు ఓ డ్రోన్, ఇతర పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడని దర్యాప్తులో తెలిపింది. అధ్యక్షుడిని అంతమొందించే ప్లాన్ ఓ రష్యా వ్యక్తితో కలిసి నిందితుడు వేసినట్లు తెలుస్తోంది. టిక్‌టాక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా యాప్‌లలో ఇతడు సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అధ్యక్షుడిని చంపేసిన తర్వాత ఉక్రెయిన్ పారిపోవాలని నిందితుడు ప్లాన్ వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంచలన కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది.



## ట్రంప్‌కు షాకిచ్చిన చైనా

### ప్రధాన ఖనిజాల ఎగుమతులు నిలిపివేసిన డ్రాగన్

**బీజింగ్, ఏప్రిల్ 14:** అమెరికా చైనాలమధ్య ట్రేడ్ వార్ మరింత తీవ్రం అయింది. అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను ఎగుమతిచేయడం చైనా నిలిపివేసింది. దీనితో పశ్చిమదేశాల్లో ఆయుధాలు ఎలక్ట్రానిక్స్, ఆటో మోబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీకండక్టర్లు కంపెనీలకు సమస్యలు ఎదురవుతున్నాయి. ఎగుమతులకు సంబంధించిన నిబంధనలు చైనా రూపొందిస్తోంది. అప్పటివరకూ చైనా పోర్టులనుంచి మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసారు. ట్రంప్ ప్రారంబించిన వాణిజ్యయుద్ధానికి ప్రతిస్పందనగానే కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 90 శాతం చైనానుంచే వెళుతున్నాయి. ఈనెల 2 నుంచి చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 54శాతం ట్యారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. వీటినికాకుండా పర్మనెంట్ మాగ్నెట్లు ఇతర ఉత్పత్తులను కూడా నిలిపేసారు. ఈ లోటును భర్తీచేసుకోవడం అగ్రరాజ్యానికి ఇబ్బందికరంగా మారనుంది. అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముందిరితే ఇలాంటి చర్యలుచేపడతామని చైనా ఎప్పటినుంచో చెపుతోంది.





# అయ్యప్ప బంగారులాకెట్లు పంపిణీ ప్రారంభం

## మొదటి లాకెట్ ఆంధ్రప్రదేశ్ భక్తుడికే..

**తిరువనంతపురం, ఏప్రిల్ 14:** అయ్యప్ప రూపంలో ఉన్న బంగారు లాకెట్ల పంపిణీ సోమవారం విషు పర్వదినం సందర్భంగా ప్రారంభించింది. శబరిమల ఆలయం గర్భ గుడిలో ఉంచి పూజించిన బంగారు లాకెట్ల పంపిణీని కేరళ దేవాదాయశాఖ మంత్రి వీఎన్ వాసవన్ ప్రారంభించారు. దీంతో చాలాకాలంగా ఉన్న అయ్యప్ప భక్తుల డిమాండ్ నేరవేరిందని బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తుడికి మంత్రి వాసవన్ మొదటి లాకెట్ అందజేశారు. ఆ తరువాత శబరిమల తంత్రి (ప్రధాన పూజారి) కందరారు రాజీవరు, టీడీబీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్, బోర్డు సభ్యుడు ఏ అజికుమార్ మిగిలిన భక్తులకు లాకెట్లను పంపిణీ చేశారు. అయ్యప్ప లాకెట్లను 2 గ్రాములు, 4 గ్రాములు, 8 గ్రాములలో సైజుల్లో తయారు చేసినట్లు టీడీబీ తెలిపింది. 2గ్రాముల బంగారు లాకెట్ ధర రూ. 19,300 గా నిర్ణయించారు. 4గ్రాముల లాకెట్ ధర రూ.38,600, 8గ్రాముల బరువున్న బంగారు లాకెట్ ధర రూ.77,200 అని టీడీబీ తెలిపింది. బుకింగ్ ప్రారంభమైన రెండు రోజు ల్లోనే మొత్తం 100 మంది భక్తులు లాకెట్లను బుక్ చేసుకున్నారని టీడీబీ ప్రకటనలో పేర్కొం ది. అయ్యప్ప భక్తులు ఈ బంగారు లాకెట్లను రెండు విధాలుగా కొనుగోలు చేయవచ్చని దేవస్థానం బోర్డు ఇంతకుముందు తెలిపింది. ఆన్ లైన్ లేదా ఆలయ ప్రధాన ప్రాంతమైన సన్నిధానంలోని దేవస్వోమ్ పరిపాలనా కార్యా లయంలో నగదు చెల్లించడం ద్వారా పొందవ చ్చని వెల్లడించింది. బంగారు లాకెట్‌ను ఆలయ పవిత్ర గర్భ గుడి లోపల పూజలు నిర్వహించి అందజేస్తారు. ఇలాచేయడం వల్ల భక్తులకు అదనపు ప్రత్యేకతను ఇస్తుందని దేవస్థానం పేర్కొంది. అయ్యప్ప స్వామి ఫొటోతో బంగారు లాకెట్లను తయారు చేసి సప్లై చేసే టెండర్లను తమిళనాడుకు చెందిన జీఆర్‌టీ జ్యువెల్లర్స్, కేరళకు చెందిన కల్యాణ్ జ్యువెల్లర్స్ దక్కించుకున్నాయి. మలయాళ క్యాలెండర్‌ప్రకారంసంవత్సరంలోని తొలి మాసం పేరు మెదమ్. ఈ నెలలోని మొదటి రోజే విషు. విషు పర్వదిన వేడుకల్లో ఈ బంగారు లాకెట్లు ముఖ్యమైన భాగం. ఇది శబరిమల సందర్శించే వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మరింత సుసంపన్నం చేస్తుందనే భావన ఉంది.

# వక్ఫ్ ఆందోళనలతో ముర్షిదాబాద్‌లో భయం..భయం!





**ముర్షిదాబాద్, ఏప్రిల్ 14:** వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ బంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు 150 మందిని అరెస్టు చేశారు. కొత్తగా ఎక్కడా హింసాత్మక సంఘటనలు జరగలేదని పోలీసులు తెలిపారు. ముర్షిదాబాద్ జిల్లాలోని సుతి, ధులియాన్, సంసేర్‌గంజ్, జంగీపూర్ ప్రాంతాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు విధించిన పోలీసులు, హైకోర్టు ఆదేశాల మేరకు తీలీసీ బలగాలను కూడా మోహరించారు. ఉన్నతాధికారులు రాత్రంతా ఆయా ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. హింసకు పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు ఆదివారం తెల్లవారుజామున మరో 12 మందిని అరెస్టు చేశారు. వీరితో కలిపి ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారి సంఖ్య 150కి చేరినట్లు సీనియర్ అధికారి తెలిపారు. హింసాత్మక ప్రాంతాల్లో ఇంటర్నెట్ నిలిపివేసినట్లు చెప్పారు. హింసాత్మక ఘటనలపై దర్యాప్తు జరుగుతోందని మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వివరించారు. 400 కుటుంబాలు పక్క జిల్లాకు ముర్షిదాబాద్‌లో హింసాత్మక ఘటనల తర్వాత ఓ వర్గానికి చెందిన వారు భయంతో మరో ప్రాంతానికి తరలి వెళుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దాదాపు 400 కుటుంబాలు ధులియాన్ నుంచి సమీపంలోని మాల్దా ప్రాంతానికి తరలివెళ్లారని బంగాల్ శాసనసభ విపక్షనేత సువేందు అధికారి ఎక్స్‌లో పోస్టు చేశారు. బాధితులంతా స్థానిక నదిని దాటుకోని మాల్దా జిల్లాలోని బైష్ణాబ్‌నగర్ ఉన్న ఓ పాఠశాలలో తలదాచుకుంటున్నారని తెలిపారు. ఓ వర్గంపై క్రమంగా తప్పకుండా దాడులు జరుగుతున్న నేపథ్యంలో బంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న జిల్లాలను సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం కింద కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించాలని బీజేపీ ఎంపీ జోతిర్మయి సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణ, నదియా జిల్లాల్లో దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దాదాపు 86 కుటుంబాలకు చెందిన ఇళ్లు, దుకాణాలను ధ్వంసం చేయడంతో పాటు లూటీ చేశారని ఆరోపించారు. ముర్షిదాబాద్‌లో శాంతిని నెలకొల్పేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ ఇషా ఖాన్ చౌదరీ ఖాన్ కోరారు. శాంతిని పునరుద్ధరించడానికి అన్ని వర్గాల నాయకులను, పార్టీలను ఏకతాటిపైకి తీసుకరావడం కీలమని అన్నారు.

# అరేబియా తీరంలో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**అహ్మదాబాద్, ఏప్రిల్ 14:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సీజీ డేరింగ్ ఆపరేషన్ చేసింది. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్‌తో కలిసి రూ.1800 కోట్లు విలువ చేసే 300 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఐసీజీ అధికారులు వివరాలు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను మెథాంఫెటమైన్ గా అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తును ఏటీఎస్‌కు అప్పగించారు. కోస్ట్‌గార్డ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, స్మగ్లర్ల కార్యకలాపాలపై ఇండియన్ కోస్ట్ గార్డ్‌కు సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 1213 అర్ధరాత్రి గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఏటీఎస్‌తో కలిసి ఆపరేషన్ చేపట్టింది ఐసీజీ. బోటుపై వెళ్తున్న స్మగ్లర్లను చీకట్లో కోస్ట్‌గార్డ్ నౌక వెంటాడింది. తమ వైపు సమీపిస్తున్న ఐసీజీ నౌకను చూసిన స్మగ్లర్లు డ్రగ్స్‌ను సుముద్రంలో పారేసి ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌ను దాటి వెళ్లిపోయారు. అయితే, స్మగ్లర్ల బోట్‌ను గుర్తించే సరికి అది ఐఎమ్‌బీఎల్‌కు సమీ పంలో ఉందని, అందుకే వారు తప్పించుకునేం దుకు అవకాశం ఏర్పడిందని కోస్ట్‌గార్డ్ తెలిపింది. ఆ తర్వాత కోస్ట్ గార్డ్ సిబ్బంది రంగంలోకి దిగి అత్యంత ప్రతికూల, చీకటి వాతావరణంలో డ్రగ్స్‌ను సముద్రం నుంచి బయటకు తీశాయని వెల్లడించింది. తదుపరి విచారణ కోసం సీజ్ చేసిన మెటీరియల్‌ను ఐసీజీ ద్వారా పోరు బందర్‌కు తరలించినట్లు పేర్కొంది.

ఇటీవలి కొన్నేళ్లలో ఐసీజీ, ఏటీఎస్ 13 విజయవం తమైన ఆపరేషన్లలో భాగమయ్యాయని వెల్లడించింది. గతేడాది నంబర్‌లో కూడా ఐసీజీ భారీ అపరేషన్ చేపట్టింది. అండమాన్ నికోబార్ తీరంలో కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా మాదక ద్రవ్యాలను పట్టుకున్నారు. ఫిషింగ్ బోటు నుంచి ఆరు టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం ఇదే తొలిసారి. 6,000 కిలోల మెథాంఫేటమిన్‌నుతరలిస్తున్న బోటును సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కోట్ల రూపాయల విలువ చేసే మెథాం ఫేటమిన్‌ను 2కిలోల చొప్పున 3 వేల ప్యాకెట్లలో తరలిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 23న కోస్ట్ గార్డ్ డోర్నియర్ విమానం పైలట్ సాధారణ పెట్రోలింగ్‌లో ఉన్నప్పుడు, పోర్ట్ బ్లెయిర్ నుంచి దాదాపు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న బారెన్ ద్వీపంలో ఒక ఫిషింగ్ బోటు అనుమానాస్పద కదలికను గమనించినట్లు డిఫెన్స్ అధికారి తెలిపారు. దాడిచేస్తే భారీ మొత్తంలో ఉన్న మెథాఫెంటమిన్ బయటపడింది.

# నాకుటుంబ ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా..

## ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. నేను రాజకీయాల్లోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తే, కచ్చితంగా నా కుటుంబ సభ్యుల ఆశీస్సులతో వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. నాకు గాంధీ కుటుంబంతో ఉన్న అనుబంధం వల్లనే రాజకీయాలతో సంబంధం ఏర్పడింది. చాలా సంవత్సరాలుగా పలు రాజకీయ పార్టీలు నన్ను రాజకీయాల్లోకి లాగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో లేదా ఇతర రాజకీయ గొడవల సమయంలో నా పేరును బాగా వాడుకుంటుంటాయి. ప్రియాంక నుంచి చాలా నేర్చుకున్నా. నా కుటుంబం నుంచి,ముఖ్యంగా నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకున్నా. వాళ్లు పార్లమెంట్‌లో చాలా చక్కగా పనిచేస్తున్నారు. నేను ఎప్పుడూ ప్రియాంక పార్లమెంట్‌లో ఉండాలని కోరుకున్నాను. ఇప్పుడు ఆమె ఎంపీగా ఉంది. చాలా కష్టపడి పనిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ నన్ను రాజకీయాల్లో తేవాలని నిర్ణయిస్తే, విభజన శక్తులతో పోరాడడానికి, దేశాన్ని లౌకికంగా ఉంచడానికి కృషి చేస్తా. ఇందుకోసం పార్లమెంట్‌లో మరిన్ని గొంతుకలు అవసరం అని నేను అర్థం చేసుకున్నా. నా కుటుంబ సభ్యులతో ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా. క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో, ఏ మార్పు అవసరమో నాకు చాలా అవగాహన ఉందని వారికి తెలుసు.'బ్యాంక్ రుణాల ఎగవేత కేసులో ప్రధాన నిందితుడిగా ఉండి, దేశం నుంచి పారిపోయిన వ్యాపారవేత్త మెహుల్ ఛోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేయడంపై రాబర్ట్ వాద్రా తనదైన రీతిలో స్పందించారు. మెహుల్‌ను అరెస్ట్ చేయడం మన దేశానికి చాలాపెద్ద విషయం. అయితే అరెస్ట్ చేయడం ముఖ్యమైనదే అయినప్పటికీ, అతను దోచుకున్న సొమ్మును తిరిగి వసూలు చేయడం, నష్టపోయిన వ్యక్తులకు తగిన విధంగా పరిహారం అందించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం దీని గురించి ఆలోచించాలి. నీరవ్ మోదీ సహా, ఆర్థిక నేరస్థులను తిరిగి భారత దేశానికి రప్పించాలి. నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేలా చూడాలి అని రాబర్ట్ వాద్రా అన్నారు. 65ఏళ్ల వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రూ.13,850 కోట్ల రుణం తీసు కుని ఎగ్గొట్టాడు. ఇతని మేనల్లుడు నీరవ్ మోదీ కూడా ఈ మోసంలో ప్రధాన పాత్రధారిగా ఉన్నాడు. వీరిద్దరి గురించి సీబీఐ, ఈడీలు గాలి స్తున్నాయి. 2018 జనవరి 2న భారతదేశం నుంచి పారిపోయిన మెహుల్ ఛోక్సీని బెల్జి యంలో సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.



# జడ్జిని దొంగగా చూపించిన పోలీస్



**లక్నో, ఏప్రిల్ 14:** ఒక పోలీస్ అధికారి ఏకంగా జడ్జిని దొంగగా పేర్కొన్నాడు. ఆ చిరునామాలో వెతికినా కనిపించలేదంటూ కోర్టుకు నివేదిక ఇచ్చాడు. ఆ న్యాయమూర్తి ఇది చూసి కంగు తిన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఆ పోలీస్‌పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 2012లో రాజ్‌కుమార్ అలియాస్ పప్పుపై దొంగతనం కేసు నమోదైంది. నాటి నుంచి అరెస్ట్ కాకుండా అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. పలుసార్లు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరుకాలేదు. దీంతో రాజ్‌కుమార్‌ను నేరస్థుడిగా ప్రకటించి సంబంధిత సెక్షన్ కింద చర్యలు తీసుకోవాలని చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నగ్మా ఖాన్ పోలీసులను ఆదేశించారు. కాగా, సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బన్వరీలాల్ కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. దానిని పూర్తిగా చదవకుండానే కోర్టుకు నివేదిక ఇచ్చాడు. నిందితుడి పేరుకు బదులు న్యాయమూర్తి నగ్మా ఖాన్ పేరును ప్రస్తావించాడు. ఆ చిరునామాలో వెతికినప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయిన నిందితుడ్ని కనుగొనలేకపోయినట్లు అందులో పేర్కొన్నాడు. మరో వైపు మార్చి 23న ఈ కేసుపై కోర్టులో విచారణ జరిగింది. ఎస్ఐ బన్వరీలాల్ కోర్టుకు సమర్పించిన నివేదిక చూసి న్యాయమూర్తి నగ్మా ఖాన్ గందరగోళం చెందారు. నిందితుడి పేరు బదులు తన పేరు ఉండటం చూసి ఆమె షాకయ్యారు. ఆ పోలీస్ అధికారి నిర్లక్ష్యం పై మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ బన్వరీలాల్‌ను సస్పెండ్ చేశారు. ఆయనపై శాఖాపరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్, 14: ప్రభాతవార్త
అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా విశాఖపట్నం అగ్ని మాపక కేంద్రంలో అగ్నిప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పిస్తు, ప్రజలకి అవగాహన కల్పించే ఉద్దేశంతో సోమవారం ఉదయం సూర్య బాగ్ లో గల అగ్నిమాపక కేంద్రంలో జిల్లా అగ్ని మాపక అధికారి శ్రీ ఎస్ రేణుకయ్య అగ్ని మాపక వాహనాలు జెండా ఊపి ఊరేగింపు ప్రారంభించారు. జిల్లా లో గల నాలుగు అగ్ని మాపాక కేంద్రాలు అయినా సూర్యబాగ్, మర్రిపాలెం., పెదగంట్యాడ, చిట్టివలస, ఆటోనగర్, అగ్ని మాపాక వారోత్సవాలు ప్రారంభించడం జరిగింది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు

### మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం ఏప్రిల్ 14, ప్రభాతవార్త
న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం స్థానిక ఎల్ ఐ సి జంక్షన్, అంబేద్కర్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, దక్షణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ యాదవ్,, ఎమ్.ఎల్.సి వేపాడ చిరంజీవిరావు లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారన్నారు. అంటరాని కుటుంబంలో పుట్టి, మహా వ్యక్తులలో మహోన్నతుడుగా ఆయన ఎదగడానికి కారణం విద్య ఒక్కటే కాదని దానికి తోడుగా కార్యసిద్ది కూడా ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని అవలంబిస్తూ పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు. అటువంటి వ్యక్తిని ఈ పుడమి ఉన్నంతవరకు గుర్తుంచుకోవాలన్నారు. దక్షణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో బడుగు బలహీన వర్గాలకి రిజర్వేషన్లు కల్పించి వారు ఉన్నతకి ఎనలేని కృషి చేశారని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కే విశ్వనాథన్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, సోషల్ వెల్ఫేర్ డిడి రామారావు, వివిధ కుల సంఘాల నాయకులు, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈపిడిసిఎల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 14:
బాబా సాహెబ్ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయునికి సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఘనంగా నివాళులర్పించింది. సోమవారం ఉదయం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించిన అంబేద్కర్ యావత్ జాతికి ఆదర్శంగా నిలిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, న్యాయశాస్త్ర కోవిదుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ చేసిన కృషిని సీఎండీ కొనియాడారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) బి రామచంద్ర ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు, టిఏస్ఎన్ మూర్తి, బి అశోక్ కుమార్, పి వెంకటేశ్వరరావు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి నుంచి
# చేపల వేట నిషేధం అమలు

విశాఖపట్నం, ఏప్రిల్ ప్రభాతవార్త
ఏపీలోని తూర్పు తీర ప్రాంతంలో చేపల వేట నిషేధానికి గంట మోగింది. సోమవారం అర్ధరాత్రి నుంచి 61రోజుల పాటు జూన్ 15వరకు కొనసాగనుంది. ఇందుకోసం అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మత్స్యసంపద వృద్ధి చెందేల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెండు నెలలపాటు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తున్నాయి. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి వేట చేస్తే కేసులు నమోదు చేస్తామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు, ఐఏఎస్, కాన్వెంట్ జంక్షన్లో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం, దేశానికి మార్గదర్శకంగా నిలుస్తూ.. ప్రతి పౌరునికి గౌరవాన్ని అందించిందని, ఈ రోజు ప్రతి భారతీయుడికి గౌరవాన్నిచ్చే ప్రాముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. పాత డి సి ఐ భవనానికి "డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్"గా నామకరణం చేయనున్నట్లు చైర్ పర్సన్ ప్రకటించారు. పోర్ట్ పరిసర ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పాఠశాల విద్యార్థులకు "ఫెలోషిప్" మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ శ్రీ దుర్గేశ్ కుమార్ దూబే, ఐ ఆర్ టి ఎస్, ప్రధాన విజిలెన్స్ అధికారి పి.ఎస్.ఎల్. స్వామి, ఐ ఓ ఎఫ్ ఎస్, విభాగాధిపతులు, వీసీపి అధికారులు, ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని పోర్ట్ ఎస్సీ ఎస్టీ అధికారులు అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.

## భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య..!



(7వ పేజీ నుంచి తరవాయి)
మృతి చెందడంపై స్థానికులు కంటతడి పెట్టారు. సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇక వివరాల్లోకి వెళ్తే.. అడ్డరోడ్డు ప్రాంతానికి చెందిన కీధర అనూషను, దువ్వాడ ప్రాంతానికి చెందిన గెడ్డాడ జ్ఞానేశ్వర్ 2022 డిసెంబర్ 10న గెడ్డాడ జ్ఞానేశ్వర్ పెళ్లి చేసుకున్నారు. వీరిద్దరిదీ ప్రేమ వివాహం. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీ లో వీరు నివాసం వుంటున్నారు. వాళ్ళింట్లో వీళ్ళిద్దరికి పెళ్లి అయినట్లు కానీ, ఆమె గర్భవతి అయినట్లు కానీ తెలీదు. ఇదిలావుండగా హాస్పిటల్ లో సోమవారం నాటికి డెలివరీ డేట్ కూడా ఇచ్చారు. రెయిన్ బో హాస్పిటల్ లో ఆదివారం అడ్మిట్ కావాలిసి ఉంది. ఆదివారం ఎందుకు సోమవారం వెల్దామని భర్త నచ్చ చెప్పాడు. అయితే ఈ క్రమంలో ఆదివారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. జ్ఞానేశ్వర్ కు మరొక మహిళతో వివాహేతర సంబంధం ఉందన్న విషయంపై తరచుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతూ ఉండేది. ప్రతిసారి ఏదో ఒకటి చెప్పి ఆమెకు సర్ది చెప్పేవాడు. అయినప్పటికీ అతని వ్యవహార శైలిపై ఆమెకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి. వారిద్దరి మధ్యన జరిగిన ఘర్షణ నేపథ్యంలో చున్నీతో ఆమె మెడకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశాడు. ఆమెను అత్యవసర నిమిత్తం కేజీహెచ్ తరలించారు. ఇప్పటికే ఆమెకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తానే చంపేసినట్లుగా భర్త అంగీకరించినట్లు సమాచారం. పోలీసులు కూడా హత్య గా కేసు నమోదు చేశారు. గెడ్డాడ జ్ఞానేశ్వర్ కు సాగర్ నగర్ వ్యూ పాయింట్ లో రెండు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు కూడా ఉన్నాయి.క్షణికావేశంలో తాను ఈ తప్పు చేశానని పోలీసుల ముందు అంగీకరించినట్లు తెలుస్తోంది.

# కీర్తిశేషులు పైడా కౌశిక్ నాటకోత్సవాలు

### అత్యంత ఉన్నత స్థాయిలో నాలుగు నాటికలు ప్రదర్శన

విశాఖపట్న, ఏప్రిల్ 14, ప్రభాతవార్త
కళాభారతిలో జరుగుతున్న కీర్తిశేషులు పైడా కౌశిక్ నాటకోత్సవాలు 2025 ఘనంగా నిర్వహించబడుతున్నాయి. మూడవరోజు నాటికల ద్వారా చక్కటి సందేశాలు అందజేశారు. రెండు నాటికలు ప్రదర్శించబడ్డాయి. ఒకటి అభినాయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇది అతని సంతకం , రెండవ నాటిక శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరు వారి జనరల్ బోగీలు , రెండు నాటికలు ప్రదర్శనకు ముందుగా ముఖ్య అతిధులుగా రాజగోపాల్ చౌదరి, బ్రహ్మానందం, అధ్యక్షులు మంతెన సత్యనారాయణరాజు, కార్యదర్శి రామదాస డాక్టర్ రాంబాబు మహారాజు పోషకులు కళాభారతి కోశాధికారి పైడా కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజల్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో ముఖ్య అతిధి పాల్గొని మాట్లాడుతూ కళలకు నిలయం కళాభారతి విశాఖ అని అన్నారు. మంచి నాటికలను ప్రదర్శిస్తు మంచి నాటికలను ప్రదర్శిస్తూ కళాభారతి లో నిత్యం ఏదో ఒక కార్యక్రమాలు జరుగుతుంటాయి. మన సంస్కృతి సాంప్రదాయాన్ని నిలబెట్టే దిశలో నడుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అభినందించారు. అతిధులను జ్ఞాపికతో శరణ్య వేంకటేశ్వరస్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత ప్రదర్శించిన నాటికల్లో మెుదటి నాటిక అభినయ ఆర్ట్స్ ఇది అతని సంతకం జీవితంలో ప్రతి మనిషి ఏదో ఒక స్థాయికి చేరాలని ఒక గోల్ పెట్టుకుంటారు. దానికి తగ్గట్టుగా ఒక నిర్థిష్టమైన ప్రణాళిక కూడా పెట్టుకుంటారు. అలాగే ఒక బలమైన నిర్ణయం కూడా తీసుకొని వాటిని ఆచరణలో పెట్టి సాధించుకో గల వారి జీవితం పరిపూర్ణమవుతుంది. సమస్యలు వస్తాయి. ఎదిరించాలని సందేశాన్ని అందించారు. ఈ కథలో ప్రధాన పాత్రధారి కృష్ణమూర్తి అబద్ధం లేని జీవితంలో జీవించారు. ప్రయాణించాడు. వేసే ప్రతి అఉగులోను తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది ఇతని సంతకం వృత్తాంతం అంటే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా ఉండాలి ఆ బాటలోనే వెళా&లి దృడమైన నిర్ణయంతో ఉండాలి అన్నారు. రెండవ నాటిక జనరల్ బోగీలు కొలకలూరు వారిది . ఈ జనరల్ మెఆబో గిలే సారాంశం రైల్లో ప్రయాణం చేయని వాళ్లు మా దాదాపుగా ఉండరనే చెప్పవచ్చు జనరల్ బోగీలో ప్రయాణించడానికి చాలా మంది ఇష్టపడతారు. ఈ మధ్య జనరల్ బోగీల సంఖ్య ప్రభుత్వం తగ్గించడంతో జనరల్ భోగి, ఎల్ఎల్ లు లేని కిక్ చేసి ఉంటున్నాయి. ఈ దౌర్భాగ్యం పోవాలని జనరల్ బోగీలను పెంచాలని అందులో ప్రయాణించే ప్రయాణికులు ఉండాలని వాళ్లకు గుర్తింపు ఇవ్వాలని, సావిత్రమ్మ ఉత్తరాల ఉద్యమం ప్రారంభిస్తుంది ఎందుకంటే రైడ్ ప్రమాదానికి గురైన ఆవిడ కొడుకు జడ కోసం హైకోర్టు కూడా వెళ్లింది. అయిన ప్రయెఆజనం లేకపోలేదు లేకపోయింది చివరకు పోరాటానికి దిగింది ఆమె పోరాటం కొందరు ప్రముఖులకు ఇబ్బంది కలిగించింది. ఎలాగైన ఆరెస్టు చేయాలని చూసి వేస్తారు మద్దతు పలికి మనం కూడా మద్దతు పలుకుదాం జనరల్ బోగీలో కష్టాలు పడుతున్న వారికి కష్టాలు తీర్చలేక మన వంతు ప్రయత్రం చేద్దాం అని ఒక సందేశాన్ని అందించారు. అందరు వారి వారి పాత్రలలో ఒదిగిపోయి జీవించి నటించినందుకు హర్షధ్వానాలతో అందరు అభినందించారు.

# క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా

### మీడియా సమావేశంలో ప్రకటించిన హెూం మంత్రి అనిత

అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :
కోట ఊరట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్ర లో ఆదివారం జరిగిన ప్రమాదంపై సోమవారం అనకాపల్లి స్థానిక గుండాల కూడలి ఎస్.ఆర్. శంకరణ్ సమావేశ మందిరం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించిదని, ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడ ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడం జరిగిందని ఆమె తెలిపారు. సాధారణంగా అగ్ని ప్రమాద%శీ% జరిగిన ఘటనలో చనిపోయిన వ్యక్తుల మృతుల కుటుంబాలకు ఐదు లక్షల పరిహారం ఇస్తాం కాని మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించడం జరిగిందని. వీలైనంత త్వరగా మృతుల కుటుంబ సభ్యులకు పరిహారం అందజేస్తాం అన్నారు. మృతుల దహన సంస్కార ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కూడ క్షతగాత్రులకు 50 వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించిదన్నారు, క్షతగాత్రుల వైద్యపరమైన ఖర్చులన్ని ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు. కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రం ప్రమాదంపై విచారణ కొనసాగుతుందని ప్రాథమిక విచారణలో ఉండాల్సిన మెటీరియల్ కన్నా ఎక్కువ మేటీరియల్ ఉన్నదని అధికారులు నిర్థారించారన్నారు. పూర్తి నివేదిక వచ్చిన తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో 40 వరకు బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయని వాటిలో 21 తయారీ కేంద్రాలకు మాత్రమే లైసెన్స్ ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాణా సంచా తయారి కేంద్రాలపై అధ్యయనం చేస్తున్నామని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని బాణాసంచా తయారీ కేంద్రాలు ఉన్నాయి, వాటిలో భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అన్న దాని పై కమిటి వేసి విచారణ జరిపిస్తాం అన్నారు. ఎల్జి పాలిమర్స్ ప్రమాదంలో మృతులకు కోటి రూపాయలు ప్రకటించిన వైసిపి ప్రభుత్వం, ఇప్పటి వరకు వారికి పరిహారం అందజేయలేదని, ఎల్జీ పాలిమర్స్ ఘటనలో బాధితులను అప్పటి ముఖ్యమంత్రి ఎలా పరమర్శించారో అందరికి తెలుసని మంత్రి అన్నారు.


# ఈ దారుణానికి బాధ్యులెవరు..?

(7వ పేజీ నుంచి తరవాయి)
పేలుళ్ళు, 8 మంది మృతి, మరో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు ? జిల్లాలో మొత్తం బాణాసంచా తయారీ కేంద్రాలు 40 ఉండగా వీటిలో 20 కి మాత్రమే అనుమతులు ఉన్నాయి. మిగిలినవి అనధికారికంగా కొనసాగుతున్నాయంటే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో తెలుస్తుంది. కోటవురట్ల బాణా సంచా తయారీ కేంద్రం కు వచ్చే ఏడాది వరకూ లైసెన్స్ కు అనుమతులు ఉన్నప్పటికీ పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల నుంచి ఏటా తీసుకోవాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లు లేనట్లు గా తెలుస్తోంది. ఈ మూడు శాఖలు కూడా రొటీన్ చెకప్ కూడా చేయలేనట్లు తెలుస్తుంది. అనుమతులకు మించి ప్రమాదకరమైన మందుగుండు ముడిసరుకు నిల్వలు ఉన్నాయని సాక్షాత్తు హెూం మంత్రి అనిత మీడియా సమావేశంలో చెప్పారు. ఈ నిల్వలు అధికంగా ఉన్న కారణంగా ప్రమాద తీవ్రత పెరిగిందనే చెప్పాలి. ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎస్. రాయవరం మండలం లో బాణాసంచా తయారీ కేంద్రంలో ఏడేళ్ల క్రితం పేలుడు సంభవించి ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గతంలో అంత పెద్ద ప్రమాదం సంభవించినపుడు అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉన్నారు ?ఈ ప్రమాదాలు పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపమనే చెప్పవచ్చు. ఆదివారం జరిగిన ప్రమాదంలో బాణాసంచా కేంద్రం నిర్వాహకుడు కూడా మృతి చెందడంతో బాధితులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. జనావాసాల నడుమ బాణాసంచా తయారీ కేంద్రం కు అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ ఇచ్చినా పర్యవేక్షణ నిరంతరం ఉండాలని గ్రామస్తులు చెబుతున్నారు. మృతుల్లో ముగ్గురు సామర్లకోట కు చెందిన వారు కాగా, మిగిలిన వారు కోటవురట్ల ప్రాంతంలో వేరు వేరు గ్రామాలకు చెందిన వారు.

**కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత...**


పేలుడులో మృతి చెందిన వారి దేహాలను అధికారులు ఆయా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆరు మృతదేహాలకు నర్సీపట్నం లో పోస్ట్ మార్టం నిర్వహించగా, రెండు మృతి దేహాలకు అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. క్షతగాత్రులు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త :
జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి అంబేద్కర్ కాలనీలో వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక తొలి శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహాల పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 మధ్యప్రదేశ్ లో గల మావ్ ఊరులోజన్మించారు. విదేశాల్లో ఎకనామిక్స్ డాక్టరేట్ పొందిన తొలి ఇండియన్ గా స్వతంత్రం తర్వాత మన దేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా రాజ్యాంగం పరిషత్ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా సేవలందించి 64 సబ్జెక్టుల్లో మాస్టారు, ఆ తరంలో అత్యుత్త విద్యావంతులు అనగారిన వర్గాలకు విద్య, అంటరాని వారికి సమాన హక్కులకు కోసం పోరాటన వ్యక్తిగా దేశంలోనే భారతరత్న అవార్డు పొందిన వ్యక్తిగా అలాగే డాక్టర్ బిరుదులు పొందిన వ్యక్తిగా బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా వెలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషం విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్ఆర్సిపి వార్డు ప్రెసిడెంట్ ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దానప్పలు, 87 వార్డు సెక్రటరీ బోండా గోవిందరాజులు, అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఉత్తమ మార్కులు సాధించిన 40 మందికి గోల్డ్ మెడల్స్ బహూకరణ



విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎచివర్స్ జూనియర్ కాలేజ్ ఇంటర్ ఉత్తమ ఫలితాల విజేతలు 40 మందికి గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. సోమవారం సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రీజనల్ బిజినెస్ సేల్స్ హెడ్ నిశాంత్ మిశ్రా, అసిస్టెంట్ డైరెక్టర్లు వై లక్ష్మీనారాయణ, ఈశ్వర్ ప్రసాద్ గోల్డ్ మెడల్స్ తో వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్, జేఈఈ లలో ప్రతి ఏటా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న మాదిరిగానే ఈ ఏడాది ఇంటర్ ఫలితాలలో జిల్లా ప్రథమ స్థానంలో 991 మార్కులు సాధించి కొల్లి హంసిక రాష్ట్రంలో టాప్ త్రీ గా నిలిచిందని తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఫలితాలలో కప్పల ఉదయ్ 464/470, సాత్విక్ 463/470, సారిక 462 మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థులు గుర్తించబడ్డారన్నారు. వెలువడిన ఇంటర్ ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 991 మార్కులతో కొల్లి హంసిక, 984 మార్కులు జయకర్, నాగస్వాతి సారిక సాధించారన్నారు. అదేవిధంగా తమ విద్యార్థులు నేహాదేవి 430, ధన్విక 427, రోషిని 984/1000 హేమలత 983, సంజన 982 మార్కులు సాధించి తమ ప్రతిభ చాటుకున్నారన్నారు. విజేత లైన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆకాష్ అచీవర్స్ విద్యాసంస్థలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు జి సంతోషి, రవి కాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..

(7వ పేజీ నుంచి తరవాయి)
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొడ్డేపల్లి జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ 920లో కోలంబియా, లండన్ విశ్వవిద్యాలయాలకు వెళ్లిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఆయన సతీమణి రమాబాయి చేసిన త్యాగం గొప్పదన్నారు. పూణేలో తాను చదువుకునే రోజుల్లో అంబేద్కర్, రమాబాయిల విగ్రహాలు ఎక్కువగా కనిపించేయని పేర్కొన్నారు. మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాన్ని గుర్తుచేస్తూ చంద్రబాబునాయుడు ప్రతిభాభారతి, బాలయోగిని స్పీకర్ స్థాయిలో కూర్చోబెట్టడం జరిగిందని తెలిపారు. నర్సీపట్నం ప్రాంతంలో డాక్టర్ సుధాకర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని జీవించిన వ్యక్తి అని, దురదృష్టవశాత్తు మాస్క్ అడిగినందుకే ఆయనను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పేరుతో నర్సీపట్నం ప్రాంతంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి గవిరెడ్డి రెడ్డి వెంకటరమణ, బైపిరెడ్డిపాలెం శ్రీను, యాదగిరి దాసు, జల్లూరు రాజా, పెద్దపుదేపల్లి మరియు పాత బైపిరెడ్డిపాలెం అంబేద్కర్ యూత్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఇంటికీ చేరాలి

(7వ పేజీ నుంచి తరవాయి)
సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలోని అసమానతలను తొలగించాలని ఆశయంతో నిరంతరంగా పోరాటం సాగించారు. అన్ని వర్గాలకూ సమాన హక్కులు కలిగేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా ఆయన భారతదేశ చరిత్రలో అద్భుతమైన కృషి చేశారు. అంతరాయం లేకుండా హక్కులు, అవకాశాల విషయంలో సమానత్వం ఉండాలనే ఆయన కలను సాకారం చేయాలన్నది మన బాధ్యత. అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన త్యాగాలు మరువలేనివి," అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఇంట్లోకి చేరాలని, ప్రతి పౌరుడు ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి సమాజాన్ని సమానత్వ పథంలో నడిపించాలని ఎంపీ శ్రీభరత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## వైకాపాకు 'బెహరా' గుడ్ బై

(7వ పేజీ నుంచి తరవాయి)
కత్తులు ఎలా ఇముడుతాయో చూడాలన్న ఉత్సుకతను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గణబాబుకు వ్యతిరేకంగా స్థానికంగా తీవ్రంగా శ్రమించిన బెహరా భాస్కర్ రావు అతి కొద్ది రోజుల్లోనే జనసేన పార్టీలో చేరనున్నారన్న ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో వీరిద్దరూ కలిసి ఎలా పని చేస్తారో, వేదికలను ఏ విధంగా పంచుకుంటారో చూడాలన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. రాజకీయాలు ఎంతటి వారినైనా ఏ విధంగానైనా మారుస్తాయని, బద్ధ రాజకీయ శత్రువులు సైతం కాలానికి అనుగుణంగా కలిసి పోతారని మరో మారు రుజువు కానుంది అన్న వ్యంగ్యాస్త్రాలు కూడా విరివిగానే వినిపిస్తున్నాయి.

## ప్రమాదఘటనలో మృతి చెందిన వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

(7వ పేజీ నుంచి తరవాయి)
పోస్టుమార్టం నిర్వహించి బంధువులు కు అప్పగించారు. గాయాలు తగిలిన వారిని తక్షణమే కేజీహెచ్ కు పంపి, మెరుగైన వైద్య సదుపాయాలు అందించడం జరిగింది. ఈ ప్రమాద స్థలమునకు ఏ.పీ ఎస్.డి.ఆర్.ఎఫ్ ,క్లూస్ టీం ప్రమాదం జరిగిన ప్రదేశమును సందర్శించి ఈ ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను సేకరించారన్నారు. ఈ ప్రమాద ఘటన గురించి తెలుసు కొనుటకు గాను 6 టీములను ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకొనుటకు పూర్తి ఫోటోగ్రఫీ, డ్రోన్ ను ఉపయోగించి వీడియోగ్రఫీ తీయడం జరిగింది. పేలుడు పదార్థాలు పసిగట్టే జాగిలం ఉపయోగించారు. ఇందులో మృతి చెందిన కుటుంబాలకు విశాఖ డిఐజి గ, అనకాపల్లి జిల్లా ఎస్పీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ ను విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించి మెరుగైన వైద్యము కొరకు డాక్టర్లకు సూచించారు. అదే విధంగా ఇతర ప్రదేశాల్లో ఇటువంటి మందు గుండు తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నటువంటి వారికి ఒక హెచ్చరిక అన్ని నిబంధనలు సరిగా ఉన్నవి లేనివి చెక్ చేయడం జరుగుతుంది. నిబంధనలు ప్రకారమే నడపవలసిందిగా, లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ ప్రమాదము రాపిడి, జ్వలన వలన జరిగి ఉండవచ్చును. దీనిపై పూర్తి దర్యాప్తు ఇంకా చేయవలసి ఉంది. దర్యాప్తు నిమిత్తం 6 టీములను ఏర్పాటు చేయడం జరిగింది. డ్రోన్, పోలీస్ జాగిలాలను ఉపయోగించడం జరిగింది. సదరు ప్రమాదం పై కోటవురట్ల పోలీస్ స్టేషన్ నందు కేసు నం.42/2025 సెక్షన్ 105, 125 (ఏ) ఆర్/డబ్ల్యూ3 (5) గా నమోదు చేయదమైనది. ఈ దురదృష్టకర ఘటనపై విచారణ జరుగుతుందని, ప్రాథమికంగా భద్రత నిబంధనల ఉల్లంఘన కారణంగానే జరిగిందా? అనే విషయాలు నివేదికలు వచ్చిన తర్వాత తెలియ జేస్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తయారీ కేంద్రాల వద్ద భద్రత ప్రమాణాలు సమీక్షిస్తామన్నారు. ఇటువంటి ఘటనలు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు కఠినంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. తక్షణ చర్యలు తీసుకొని ప్రాణ నష్టం ఇంకా జరగకుండా, క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి చర్యలు తీసుకున్నందుకు కోటవురట్ల ఎస్ఐ రమేష్ ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంసించడం జరిగింది మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణారావు, నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, నక్కపల్లి ఇన్స్పెక్టర్ కుమార్ స్వామి, కోటవురట్ల ఎస్సై రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి ముగ్గురు కార్పొరేటర్లు

(7వ పేజీ నుంచి తరవాయి)
తీసుకురావడానికి వంశీకృష్ణ శ్రీనివాస్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. జనసేన పార్టీ ఇప్పటికే 11 మంది కార్పొరేటర్లు ఉండగా మరో ముగ్గురు కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేర్చేందుకు సమ్మహాలు చేస్తున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కర్ రావు కూడా పార్టీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు, ఆయన సతీమణి 91 వ వార్డు బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి , ఆయన కోడలు 92వ వార్డు కార్పొరేటర్ జ్యోత్స్న లతో సంప్రదింపులు జరిపి జనసేన పార్టీలో చేరేందుకు మార్గం సుగమనం చేశారు. అదేవిధంగా కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి జనసేన పార్టీ లో చేరనున్నారు.విశాఖ నగర జనసేన అధ్యక్షులు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్, మాజీ మంత్రివ , అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ,రూరల్ జనసేన అధ్యక్షులు , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సారధ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి , జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కల్యాణ్ సమక్షం లో జనసేన పార్టీలో త్వరలో చేరనున్నారు. దీంతో జీవీఎంసీ అవిశ్వాస తీర్మానంలో కూటమి పార్టీ నెగ్గేందుకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పటికే కూటమి కార్పొరేటర్ లో జీవీఎంసీ అవిశ్వాసంలో నెగ్గడానికి రెండు మూడు ఓట్లు తక్కువ ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. అవిశ్వాసం నెగ్గడం కష్టమే నన్న తరుణంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కార్పొరేషన్ ను కూటమి ఖాతాలో వేసే బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇందులో భాగంగా బెహరా భాస్కరరావు ఆయన సతీమణి కోడలు ఇద్దరినీ జనసేన పార్టీలో చేర్చడానికి సిద్ధం చేశారు. దీంతో జీవీఎంసీ మేయర్ పీఠం కూటమి పార్టీ ఖాతాలో చేరబోతుంది.

## సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి
# చింతకాయల విజయ్ శంకుస్థాపన

విశాఖ పట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
నర్సీపట్నం పట్టణ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాల లో భాగంగా, 25వ వార్డు లో 8వ రోజు సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, సభాపతి సతీమణి, కౌన్సిలర్ పద్మావతి, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చింతకాయల విజయ్ మాట్లాడుతూ ం నర్సీపట్నం పట్టణ అభివృద్ధిలో భాగంగా 25వ వార్డు సరస్వతి ప్రెస్ లైన్ రోడ్ ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతమని, వ్యాపారాలు ఎక్కువగా సాగుతూ ఉండే ఈ ప్రాంతాన్ని గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గెలిచిన వెంటనే ప్రాధాన్యతతో పరిగణించారని అన్నారు. అందులో భాగంగానే ఈరోజు ఈ నిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన జరిగిందని వివరించారు. వార్డులో ఎటువంటి సమస్యలు లేకుండా కౌన్సిలర్లు రాజేష్, పద్మావతి గారు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించారని చెప్పారు. కష్ట సమయంలో రాజేష్ కు అండగా నిలిచి గెలిపించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వార్డులో సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఇతర వార్డుల కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు

- మహిళలు, కార్మికుల హక్కుల కొరకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు బాబాసాహెబ్ అంబేద్కర్
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

⏭ తరువాయి 6లో..

## బీఆర్. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి..

**టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**





**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

పాత బైపిరెడ్డిపాలెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా



## క్షతగాత్రులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా

### మీడియా సమావేశంలో ప్రకటించిన హోంమంత్రి అనిత

6 లో



సిసి రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి చింతకాయల విజయ్ శంకుస్థాపన

- వార్త 6లో..

## ఈ దారుణానికి బాధ్యులెవరు ?

**అంతులేని నిర్లక్ష్యం...కొరవడిన పర్యవేక్షణ**

**జిల్లాలో సగం అనుమతులు లేని బాణాసంచా కేంద్రాలు**



**అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త**

రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే అనకాపల్లి జిల్లాలో జరిగినన్ని ప్రమాదాలు ఏ జిల్లాలో కూడా కానరావు. పారిశ్రామిక హబ్ గా రూపుదిద్దుకుంటున్న తరుణంలో జిల్లాకు ఇటువంటి పరిణామాలు ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. కైలాస పట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ఆదివారం జరిగిన భారీ

⏭ తరువాయి 6లో..

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఇంటికీ చేరాలి

**సమాజాన్ని సమానత్వ పథంలో నడిపించాలన్న ఆయన ఆశయాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలి.**

**విశాఖ తూర్పు నియోజకవర్గం ఆరిలోవ 11, 12 వార్డుల్లో ఎమ్మెల్యే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ.**

**ఉత్తర నియోజకవర్గం 46వ వార్డులో అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ ఎంపీ శ్రీభరత్**



**విశాఖపట్నం, ఏప్రిల్ 14: ప్రభాతవార్త**

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో జరిగిన పలు అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాల్లో విశాఖ ఎంపీ శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహాలకు పుష్పాంజలులు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

⏭ తరువాయి 6లో..

## అర్ధరాత్రి నుంచి చేపల వేట నిషేధం అమలు



- వార్త 6లో..

## వైకాపాకు 'బెహరా' గుడ్ బై

**గోపాలపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవులకు, పార్టీ సభ్యత్వానికి స్థానిక నేత బెహర భాస్కరరావు గుడ్ బై చెప్పారు. ప్రస్తుతం ఆయన పార్టీ మండల అధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా లభించిన గుర్తింపుకు, పదవులకు గాను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాలవల్ల రాజీనామా చేస్తున్నట్లు బెహరా పేర్కొన్నారు.

**ఒకే ఒరలో రెండు కత్తులు!!**

మారనున్న సమీకరణాల నేపథ్యంలో స్థానికంగా రాజకీయ చిత్రాలపై ఆసక్తికర వ్యాఖ్యానాలు వస్తున్నాయి.

⏭ తరువాయి 6లో..



## ప్రమాదఘటనలో మృతి చెందిన వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి , ఏప్రిల్ 14: ప్రభాతవార్త**

ప్రమాదఘటన లో మృతి చెందిన వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించిన జిల్లా ఎస్పీ ఆదివారం కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో విజయలక్ష్మి గణేష్ ఫైర్ వర్క్స్ నందు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే కోటవురట్ల ఎస్సై రమేష్ వారి సిబ్బంది, ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని, గాయపడిన వారిని వెంటనే హాస్పిటల్ కి వైద్యం కొరకు పంపించారు. మృతి చెందిన వారిని నర్సీపట్నం ఏరియా హాస్పిటల్, అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ మార్చురీ కి తరలించారు. ఈ విజయలక్ష్మి గణేష్ ఫైర్ వర్క్స్ కి మొదటగా 2012 సంవత్సరంలో డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్, విశాఖపట్నం వారు పర్మిషన్ ఇచ్చి ఉన్నారు. చివరగా ఆర్డీవో నర్సీపట్నం వరకు పర్మిషన్ యిచ్చినారు. ఇందులో మరణించిన వారికి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ నందు శవపంచినామా జరిగిపించి,

⏭ వివరాలు 6లో..

## భర్త చేతిలో నిండు గర్భిణి దారుణ హత్య..!

- విశాఖ మరోలో దారుణ ఘటన
- అనుమానపు మనస్పర్థలతో ఇద్దరి మధ్య ఘర్షణలు..!
- నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**మధురవాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

మానవ సంబంధాలు మంట గలిసిపోతున్నాయి. అనుమానం అనే పెను భూతంతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. నూరేళ్ల



నిండకుండానే అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. ఇందులో ఆర్థిక సంబంధాలు కారణం కాగా మరికొన్ని వివాహేతర సంబంధాల కారణంగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి వుడా కాలనీలో నూరేళ్లు తనకు తోడు ఉంటానని నమ్మబలికిన భర్త నిండు గర్భిణీ అయిన తన భార్యను అతికిరాతంగా హత్య చేశాడు. ఈ సంఘటన స్థానికంగా కలకాలం రేపింది. నిండు గర్భిణీ భర్త క్షణికా వేశానికి

⏭ తరువాయి 6లో..



## కీర్తిశేషులు పైడా కౌశిక్ నాటకోత్సవాలు

**అత్యంత ఉన్నతస్థాయిలో నాలుగు నాటికలు ప్రదర్శన**

6 లో

## అగ్నిమాపక వారోత్సవాలు



⏭ వివరాలు 6లో..



ఈపిడిసిఎల్‌లో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

⏭ వివరాలు 6లో..



## విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

⏭ వివరాలు 6లో..

## జనసేన పార్టీలోకి ముగ్గురు కార్పొరేటర్లు

**దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్న కార్పొరేటర్లు**

**జీవీఎంసీ అవిశ్వాసంలో కూటమి గెలుపుకు ఫలిస్తున్న జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యూహం**

**జనసేన పార్టీ లోకి 74వార్డ్, 91 వార్డ్, 92 వార్డ్ కార్పొరేటర్లు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

జీవీఎంసీలో అవిశ్వాసం నెగ్గేందుకు జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యూహాలు ఫలిస్తున్నాయి. జీవీఎంసీ మేయర్ కూటమి ఖాతాలోకి



⏭ వివరాలు 6లో..

# అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోదీ పాలన

**ఆయన పేరు పలికే హక్కు బీజేపీకి లేదు**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణ మూర్తి**




విశాఖపట్నం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రపంచ మానవుడని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. సమాజానికి ఆయన అందించిన స్ఫూర్తి ప్రపంచం వ్యాప్తంగా నేడు అంబేద్కర్ జయంతి వేడుకల రూపంలో కనిపిస్తుందని పేర్కొన్నారు. ఆయన సేవలకి గుర్తింపుగా లండన్ లైబ్రరీలో కారల్ మార్క్స్ విగ్రహంతో పాటు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వ కారణం అని తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నగరంలోని ఎల్ ఐ సి ఆఫీస్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదాన్ని భుజాలకు ఎత్తుకున్న కేంద్రంలోని బీజేపీ పాలకులకు అంబేద్కర్ పేరు ఉచ్చరించే అర్హత లేదని పేర్కొన్నారు. రాజ్యాంగ సాక్షిగా అంబేద్కర్ పేరు పలకడం కంటే దేవనామస్మరణ చేస్తే పుణ్యమైనా వస్తుందని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల్లో అంబేద్కర్ అంటే వారికి ఉన్న చులకన భావం వ్యక్తం అవుతోందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా మోదీ పాలన సాగుతున్నదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని తొలగించి మనువాద సిద్ధాంతాన్నే రాజ్యాంగంగా మార్చాలనేది బీజేపీ ఎత్తుగడగా ఉందని తెలిపారు. దీనికోసం నిరంతరం ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం మనువాదానికి వ్యతిరేకంగా అన్ని శక్తులు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, ఎ ఎస్ ... సమితి సభ్యులు ఎం ఏ బేగం, ఎస్ నాగభూషణం, ఎ దేముడమ్మ, బి పుష్పలత, ఎ ఆదినారాయణ, పి నారాయణరావు, ఎస్ సూరిబాబు, బీఎస్ఎన్, ఎన్ అప్పన్న, యు నాగరాజు, ఎం శ్రీనివాసరావు, శేఖర్, హేమంత్, దుర్గ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆ పార్టీ డి.సి.సి. ముఖ్య నాయకులు పాల్గొనకపోవడంతో పాటు కనీసం కార్యాలయం తాళం కూడా తీయకపోవడంతో పలు విమర్శలు ఎదురవుతున్నాయి. దీంతో ఆ పార్టీ అభిమానులు అంబేద్కర్ జయంతి వేడుకలు గేటు బయట చేయవలసిన పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఆ పార్టీ అభిమానులు తోపాటు కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ కస్తూరి వెంకట్రావు ఆధ్వర్యంలో ఏపీ సి సి స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జి వి ఎ ఎస్ కమలాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. భారత జాతి స్వేచ్ఛా పతాక సమత కోసం గళమెత్తిన చైతన్య గీతిక.. జాతి భవిత కోసం దారి చూపిన జయ కేతనం.. భారత రాజ్యాంగ రచనా దేవుడు.. మన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ మాజీ చైర్మన్ ఖాన్, విశాఖ యువజన అధ్యక్షులు అభిలాష్ సతీష్, వెస్ట్ కోఆర్డినేటర్ బిటి సూర్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, కారక అప్పారావు, గుర్రం కనకరాజు, షరీఫ్, ఈశ్వరరావు, వెంకటేష్, వరహాలమ్మ తో పాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



విశాఖపట్నం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త

స్వర్గీయ డా.బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సీతంపేట జంక్షన్ వద్ద గాంధీ హరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, ఏ పి స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ జి వి ఎ ఎస్ కమలాకర్, పెద్దాడ రమణ, భీమవరపు శ్రీనివాసరావు, బొగవలి గోవింద విచ్చేశారు. అంబేద్కర్ భారత దేశ గర్వించదగ్గ నాయకులు అని, పేద బలహీన వర్గాలకు ఎంతో సేవలు చేశారు అని కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఫ్రూట్ జ్యూస్ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో పెద్దాడ రాజు, గంట్యాడ ఆదినారాయణ, మంచిపల్లి ఆదినారాయణ, జోగిరెడ్డి కనకరాజు, గుమ్మడి గోపి, జోగిరెడ్డి వెంకటప్పారావు, లక్ష్మణ్ రావు, జామి శివ, వెంకట రెడ్డి, కనకరాజు, విజయ్, అఖిల్, భబ్లూ, తదితరులు పాల్గొన్నారు

# సత్య డిగ్రీ కాలేజీలో నేడు క్యాంపస్ డ్రైవ్

మాధవధార :ఏప్రిల్ 14 ప్రభాతవార్త

సత్య డిగ్రీ,పీజీ కళాశాలలో మంగళవారం దక్షన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారితో పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ప్రొడక్షన్ విభాగం లో ట్రైనీ కెమిస్ట్ పోషన్ కొరకు బిఎస్సి, కెమిస్ట్రీ, ఎమ్ ఎస్సి బి జెడ్.సి, డిప్లొమా మెకానికల్ పాసైనా, ఫైనల్ ఇయర్ చదువుతున్న చివరి సెమిస్టర్ వరకు బ్యాక్ లాగ్స్ లేని 18 నుంచి 27 సంవత్సరాల వయసు గల పురుషులు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఎంపిక అయిన అనంతరం వారికి ఆ కంపెనీలో నెలకు 19,477/- జీతం ఇవ్వడం జరుగుతుందన్నారు. హాస్టల్ సదుపాయం, ట్రాన్స్పోర్ట్ సదుపాయం ఉంటుందన్నారు. ఆసక్తి గల అర్హత ఉన్న అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీన 9గంటలకు తోటపాలెం సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలకు ధ్రువ పత్రాలతో హాజరు కావాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు 70132 93316, 90327 72661, 99630 69332, 70137 87725 ఈ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:

సీబీఐ మాజీ జేడీ వి వి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు సామాజిక సేవలో భాగంగా వేసవి కాలం నేపథ్యంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాక బీసీ రోడ్డు అరుణ లాడ్జి ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక సి ఐ పార్థసారధి విచ్చేసి జేడీ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించాను అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూరి అను మాట్లాడుతూ సేవలో ఫౌండేషన్ ముందు వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ మెడికల్ బుజ్జి రావు, తాడి వరలక్ష్మి, స్థానికులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అగనంపూడి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు.

అగనంపూడి ప్రభాత వార్త..

జీవీఎంసీ 85 వార్డ్ అగనంపూడి ఎస్సీ కాలనీలో సోమవారం హాల్ వద్ద ఏర్పాటు చేసిన జై భీమ్ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రపంచ దేశాలకే ఆదర్శవంతమైన విధంగా రాజ్యాంగం రూపకల్పన చేసిన మహానుభావుడు అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు యువత సమాజంలో అందరూ చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధి భీమునిపల్లి రమణబాబు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు పుప్పు గురుమూర్తి రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు పాల్తేటి పెంటారావు జ్యోతిరావు పూలే అంబేద్కర్ ఫౌండేషన్ చైర్మన్ కేతంశెట్టి అంబేద్కర్ కత్తి ముత్యాలు బలిరెడ్డి సత్యనారాయణ 85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రి దశరథ, 85 వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు గవర సోమశేఖర్, విద్యాసంస్థల అధినేత కొర్లయ్య నాగరాజు, బిసీపి నాయకులు కరుమొల్ల శ్రీనివాసరావు, వార్డు తెలుగు యువత అధ్యక్షులు బండారు చందు రమేష్ స్థానిక సంఘ నాయకులు ఓదిరి అప్పారావు సబ్బవరపు రవి సాయి రాజేష్ వడ్ల సతీష్ స్థానిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో అంబేద్కర్ జయంతి

విశాఖపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ వి మీనాక్షి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు డాక్టర్ మీనాక్షి మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవలు వారు దేశానికి ఇచ్చిన భారత రాజ్యాంగం కోసం ఆయన చేసిన కృషి మొదలగు విషయాలు ను మిటింగ్ లో పాల్గొన్న సిబ్బంది ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ మనోజ్, డాక్టర్ కల్యాణి, డాక్టర్ సౌజన్య, జూనియర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది , వైద్య సిబ్బంది పాల్గొని అంబేద్కర్ కి నివాళులు అర్పించారు

# పద్మనాభంలో బి.జె.పి.అధ్వర్యాన అంబేద్కర్ జయంతి వేడుకలు

పద్మనాభం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:



మండలంలో పాండ్రంగి,పద్మనాభం, రెడ్డిపల్లి గ్రామాలలో సోమవారం మండల బిజెపి అధ్యక్షురాలు టి.నాగమణి, గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రతినిధి రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకి వారు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను,అనగారిన వర్గాల ప్రజల అభివృద్ధికి చేసిన సేవలను వివరించారు. అంబేద్కర్ ప్రపంచ గర్వించదగ్గ మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమేశ్వరరావు,కృష్ణారావు,వెంకట్రావులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



: భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కె.రాంబాబు అన్నారు. మండల దళిత సంఘ అధ్యక్షుడు ఈర్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో పద్మనాభంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వారితో పాటు నాయకులు సన్యాసినాయుడు, అప్పారావు, అప్పలరాజు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో అనగారిన నిమ్నజాతుల వర్గీయులు, మానవ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడిన మహానయుడనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరి, నాయకులు నారాయణరావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# సముద్రంలో గడ్డి మైదానాలు ఏర్పాటుతోనే వాతావరణ సమతుల్యత

**నలుగురు విద్యార్థులను సత్కరించిన డాక్టర్ షీరీన్ రెహమాన్.**

విశాఖపట్నం ఏప్రిల్ 14 ప్రభాతవార్త



వాతావరణంలో సమతుల్యత కోసం పయనీరింగ్ బ్లూ కార్బన్ ఎకోసిస్టమ్స్ లో భాగంగా సముద్ర తీరంలో గడ్డి మైదానాలను ఏర్పాటు చేసి భారతదేశం తరపున ది క్లైమేట్ ట్యాంక్ యాక్సిలెటర్ పోటీలో గెలిచి అమెరికాలో 10రోజులు ఫెలోషిప్ మరియు వెయ్యి డాలర్ల ప్రైజ్ మనీ గెలుచుకున్న బీఎస్సీ మరియు సీఎంబీటీ చివరి సంవత్సరం చదువుతున్న బుల్లయ్య కళాశాల విద్యార్థులు టి. హర్షిత,ఎ. తేజాంబిక్ ఎం. అశ్విని,జె. కార్తికేయ నారాయణ్ లను సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగా సన్మానించింది. ఈ విద్యార్థులు ఒడిశాలోని చిలకా లగూన్ నుండి సముద్ర గడ్డి మొక్కలైన హలోఫిలా ఓవాలిస్ మరియు హలోడ్యూల్ పినిఫోలియాలను సేకరించి చెక్క ఫ్రేమ్‌లను ఉపయోగించి రుషికొండ సముద్రగర్భంలో ఆ గడ్డిని నాటారు. ఈ సందర్భంగా బుల్లయ్య కళాశాలలో సోమవారం ఏర్పాటుచేసిన సభకు ముఖ్య అతిథి హాజరైన నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ సముద్ర వాతావరణం పరిరక్షించేందుకు సముద్రంలో గడ్డి పెంచడం అవసరమన్నారు. పర్యావరణ సమతుల్యత కోసం విద్యార్థులు ఈ ప్రాజెక్ట్ చేపట్టడం ముదావాహమన్నారు. ముఖ్యంగా పాల ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ ఏ విధంగా డిస్పోజల్ చేయాలి అనే దానిపై విద్యార్థులు అధ్యయనం చేయాలని విశాఖపట్నంలో రోజూ 80 లక్షల పాల ప్యాకెట్లు వాడుతున్నారని ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో వాటిని మటుమాయం చేసేందుకు విద్యార్థులు ప్రయత్నాలు చేయాలన్నారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ బుల్లయ్య కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు సముద్ర వాతావరణం పరిరక్షించేందుకు చేపట్టిన ప్రాజెక్టు తమకు ఎంతగానో నచ్చడంతో వారిని సత్కరించేందుకు ముందుకు వచ్చామని తెలియజేశారు. కాలుష్యంపై ఇప్పటికే పోరాడుతున్నామని సముద్ర వాతావరణం కూడా కాపాడాలన్నారు. పేదరిక నిర్మూలనకల, సామాజిక రుగ్మతలపై పోరాటం సాగిస్తున్నామని ఈ నేపథ్యంలోనే 1987లో తమ సంస్థ ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఆచార్య శివరామకృష్ణారావు మాట్లాడుతూ విశాఖపట్నంలో పోర్ట్ ట్రస్ట్ వల్ల కాలుష్యం వెదజల్లుతున్న మాట వాస్తవమేనని ఈ నేపథ్యంలో పొల్యూషన్ను అరికట్టేందుకు పోర్టుతో సంప్రదింపులు జరువుతున్నామని వివరించారు. బుల్లయ్య కళాశాల ప్రిన్సిపాల్ జి. ఎస్. కె.చక్రవర్తి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు రెండు అంశాల్లో పోటీ పడినప్పటికీ సముద్రంలో గడ్డిపెంపకంకు విద్యార్థులకు అవార్డు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల కార్యదర్శి జి.మధుకుమార్, సోమేశ్వరరెడ్డి, మెంటర్లు మాధవి, శైలజ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. నలుగురు విద్యార్థులను డాక్టర్ షిరీన్ రహమాన్ ఘనంగా సన్మానించారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిరస్మరణీయుడు





ఆనందపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ఆనందపురం మండలం వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుమ్మెద అప్పలసూరి ఆద్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు మాట్లాడుతూ సమాజ సంస్కర్తగా, బడుగు వర్గాల బహు ముఖ వికాసానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కోరాడ వెంకట్రావు, నాయకులు మజ్జి వెంకట రావు, బంక సత్యం మరియు మండలం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**పెద్దిపాలెంలో......** మండలంలోని పెద్దిపాలెంలో అంబేద్కర్ జయంతిని బిజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు అధ్యక్షన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు ఈ దేశానికి, సమాజానికి మరువలేనివి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.భారతమ్మ , ఎంపీటీసీ సభ్యురాలు ఎం.పద్మజ, న్యాయవాది ఎం.చిన్నయ్య పాత్రుడు, బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు పీవీ ప్రసాద్ రావు, మండల అధ్యక్షురాలు పిళ్ళా విజయ, నాయకులు ఎం.సురేష్, ముదిలి చిన్నయ్య పాత్రుడు, ఎల్.నానాజి, మీసాల రామనాయుడు పాల్గొన్నారు.

**తర్లువాడలో....** గుడిలోవ శ్రీ సరస్వతి విద్యా విహార ఆధ్వర్యంలో తర్లువాడ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజి సర్పంచ్ పైలి కొండమ్మ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యా విహార పాఠశాల ఆచార్య బి. ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డు బి.ఎన్.ఆర్ నగర్‌లో అన్న సమారాధన

ఆరిలోవ , ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం తూర్పు నియోజకవర్గం 10వ వార్డు బి ఎన్ ఆర్ నగర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, పార్లమెంటరీ బిసి అధికార ప్రతినిధి బలగ సుధాకర్, గాడి సత్యం , నింగిబోతు శ్రీనివాసరావు, ఒమ్మి పోలరావు, కేతా సత్యనారాయణ, కుందూరి కొండమ్మ, మామిడి మోహన్, తులసి పార్వతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విలాసఖానపాలెంలో నూతన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

పద్మనాభం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

మండలంలో విలాసఖానపాలెంలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగి కె.ముత్యాలు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాపతో కలిసి వివాహిత అదృశ్యం

మాధవధార :ఏప్రిల్ 14:ప్రభాతార్త



రెండేళ్ల పాపతో కలిసి వివాహిత అదృశ్యమైన సంఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాడి సన్యాసి నాయుడుకు 2022లో రోహిణి ఆమె ఆమెతో వివాహం అయ్యింది. అప్పటి నుండి కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల తుమ్మడి పాలెంలో నివాసం ఉంటున్నాడు. వారికి రెండేళ్ల పాప కూడ ఉంది. పాడి సన్యాసి నాయుడు రోజు వారి కూలి నిమ్మిత్తం జిలేబి షాప్ లో పని చేస్తూ ఉంటాడు. ఎప్పటిలాగానే సన్యాసి నాయుడు ఏప్రిల్ 12వ తేది కూలి పనుల నిమ్మితం బయటకు వెళ్లి సాయంత్రం 4గంటలకు ఇంటికి వచ్చాడు. ఇంటికి వచ్చేసరికి భార్య రోహిణి,పాప సాహిత్య ఇంట్లో లేరు. ఇంట్లో లేకపోవడంతో చుట్టూ పక్కల వ్యక్తులకు అడిగిన ఆచూకీ లభించలేదని,అప్పటి నుంచి స్నేహితులను,తెలిసిన వారికీ అందరిని అడగడం జరిగిందని అయినప్పటికి ఆచూకీ లభించలేదు. ఇంట్లో ఆమె తాళి బొట్టు,మెట్టెలు వదిలేసి,సెల్ ఫోన్ లో నేను వెళ్ళిపోతున్నాను నన్ను వెతకవద్దు అని రికార్డు చేసి ఉందని సన్యాసి నాయుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు పోలీస్ వారు తెలిపారు. అయితే రోహిణి తన ఇంటి ఎదురుగా ఉన్న వ్యక్తితో సన్నిహితంగా ఉండడం గమనించినట్లు సన్యాసినాయుడు పిర్యాదు లో పేర్కొనట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కంచరపాలెం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తప్పిపోయిన వివాహిత వయసు 26 సంవత్సరాలు ఉంటాయని,తెలుపు రంగు కలిగి ఉంటారని,పాప వయసు 2సంవత్సరాలు ఉంటుందని కావున ఎవరికైనా ఆచూకీ లభ్యం ఐతే వెంటనే దగ్గర లో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేయాలనీ పోలీస్ వారు తెలిపారు. బాధితులు పిర్యాదు మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మిస్సింగ్ కేసు నమోదు చేసి,హెడ్ కానిస్టేబుల్ వరహానరసింహం దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:



భారతమాతముద్దు,రాజ్యాంగనిర్మాత,భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్134వ జయంతివేడుకలు అత్యంత ఘనంగానిర్వహించారు. కూర్మన్నపాలెం కూడలి వద్ద సోమవారంజరిగినఈ వేడుకల్లో రాష్ట్ర చేనేత అధ్యక్షులు పప్పు రాజా రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దళితుల ఆశాజ్యోతి, విద్యావంతుడు,మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కొలిపాక అప్పా రావు, సేసెట్టి అప్పా రావు,డాక్టర్ రాజు, రిటైర్డు ఎస్ ఐ వానపల్లి జగ్గా రావు, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

**సమానత్వం, స్వేచ్ఛ కోసం**

# నిరంతరం పరితపించిన వ్యక్తి అంబేద్కర్

**హోంమంత్రి అనిత**




అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాత వార్త :

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం అనకాపల్లి పట్టణం స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి హెూం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి శాసనభ్యులు కొణతల రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం గుండాల జంక్షన్ వద్ద ఉన్న ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు హెూం మంత్రి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. కార్యక్రమనికి ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ సమానత్వం మరియు స్వేచ్ఛ కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని అన్నారు. దేశం ఏకతాటిపై నడుస్తునడానికి కారణం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే అన్నారు. ఇందులో ముఖ్యంగా విద్య అనే ఆయుధం ఉపయోగ పడిందని ఆమె అన్నారు. దానితో సాధించిన విజయాలతో సమాజానికి తిరిగి ఇవ్వడం నేర్చుకోవాలన్నారు. ఏప్రిల్ లో ముగ్గురు మహనీయుల జయంతి జరుపుకున్నామని తెలిపారు. సమాజానికి ఒక గొప్ప దిశానిర్దేశం చేసిన మహనుభావులని అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆయన విగ్రహం లేని ఊరు లేదు-వాడ లేదు అన్నారు. అంబేద్కర్ ఎన్నో అవమానాలు పడ్డారు స్వేచ్ఛ మరియు సమానత్వం కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసారని. అంబేద్కర్ నిత్య విద్యార్థి అని అయన జీవితాంతం చదువు కొనసాగించారాని. నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం అంబేద్కర్ గారి ఆశయాలను అనుగుణంగా ముందుకు వెలుతున్నా%శీ% అని ఆమె పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల వారి కోసం జిల్లా కేంద్రంలో ఎస్సీ భవనం, విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం అని వీటికి తగిన ప్రతిపదనలు ప్రభుత్వ నికి పంపించాలని కలెక్టర్ ని కోరారు. కార్యక్రమం అనంతరం హెూం మంత్రి వంగలపూడి అనితను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కొణతల రామకృష్ణ, శాలువాతో సత్కరించి గౌతమి బుద్ధుని విగ్రహాన్ని బహుకరించారు. జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ విద్య ద్వారానే అత్యున్నత స్థానానికి చేరుకోవచ్చునని స్పష్టం చేశారు. దీనికి అంబేద్కర్ మహనీయుని జీవితమే ఉదాహరణ అని పేర్కొన్నారు. విద్య, సమానత్వం, సాంఘిక న్యాయం, మహిళల హక్కుల కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని మనకోసం రూపొందించారని అన్నారు. నేడు బడుగు బలహీన వర్గాలకు విద్య, సమానత్వం, రిజర్వేషన్లు, వివిధ సంక్షేమ పథకాలు, హక్కులు అందుతున్నాయంటే, అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలవేనని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను అధ్యయనం చేసి, స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా షెడ్యూల్డ్ కులముల మరియు సాధికారిత అధికారి కె రాజేశ్వరి, వివిధ మండలాల సంక్షేమ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిదులు, ఎస్సీ సంఘాల నాయకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.

# 20న అన్నమాచార్య సంకీర్తనా పోటీలు

జగదాంబ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ఈనెల 20వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారథ్యంలో అన్నమాచార్యుని జయంతి సందర్భంగా సబ్ జూనియర్స్ , జూనియర్స్ , సీనియర్స్ , సూపర్ సీనియర్స్ నాలుగు విభాగాలలో అన్నమాచార్య సంకీర్తన పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం అర్చకులు జి శేషాచార్య స్వామి ఆవిష్కరించి ఆశీస్సులను అందజేశారు .పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం ఎస్ మాధవ్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్ , ప్రోగ్రాం కన్వీనర్ సత్యనారాయణ,కే రాజు , మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు . సంకీర్తన పోటీలలో పాల్గొన దలచినవారు 92466 22563 సెల్ నెంబర్లో సంప్రదించాలని కోరారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి...

**విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్**

ఆరిలోవ ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని విశాఖ పార్లమెంట్ సభ్యులు ముతుకుమిల్లి శ్రీ భరత్ అన్నారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక 12వ వార్డు, పెదగదిలి జంక్షన్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం నీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ తోపాటు విశాఖ తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకల జరుపుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడని, ఆయన చూపించిన మార్గం లో పయనించి అందరు చదువు కోవాలని, ఈ ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కొరకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ పదకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, పార్లమెంటరీ సెక్రటరీ ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు , దువ్వి సంతోష్, వానపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి

జగదాంబ ఏప్రిల్ 14 ప్రభాతవర్త



నవభారత రాజ్యాంగ నిర్మాత డా"బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ విశాఖ ఉమ్మడి జిల్లా మాజీ డివిఎంసి మెంబర్ డా"ఈతలపాక సుజాత విశాఖపట్నం సిటీ లో పలు ప్రాంతాలలో ఎల్ ఐ సి భవనం దగ్గర, జిల్లా టిడిపి కార్యాలయం, 55వ వార్డు ధర్మానగర్ అంబేద్కర్ గ్రంధాలయం, 55వ వార్డు ధర్మానగర్ క్రాంతి యువజన ప్రగతి మండలి,55వ వార్డు టిడిపి కార్యాలయం, 48వ వార్డు పెదకొత్తూరు, ఎం ఇ ఎస్ సివిల్ ఎంప్లాయిస్ ఎస్సీ అసోషియేషన్ ఆధ్వర్యంలలో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహారులర్పించారు

# అంబేద్కర్‌కు గీతం ఘన నివాళి



విశాఖపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి ని సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఘనంగా నిర్వహించింది. విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ లా ప్రాంగణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ డా. సిహెచ్ లక్ష్మణరావు పుష్పగుచ్చాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణాన్ని చేశారని , సమాజంలో అట్టడుగు వర్గాలను ఉన్నత స్థానంలో తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. మానవతా విలువలు మానవ హక్కులు సామాజిక రుగ్మతులకు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా పరిష్కారం చూపించారని పేర్కొన్నారు. తరాలు మారిన ఆయన చూపిన మార్గం ప్రజల జీవితాలకు వెలుగు వంటి దన్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ఇన్‌చార్జి డీన్ ప్రొఫెసర్ ఎ రాజేంద్రప్రసాద్‌మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ తరపున నిలిచి బాలమైన సమాజాన్ని నిర్మించాలని అంబేదక్కర్ భావించేవారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర& జె ప్రతిమ, న్యాయ కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆనందపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:

ఆనందపురం 33/11 కేవి సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కొరకు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్, జోన్ -3,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కారణంగా మండలంలోని ఆనందపురం, వేములవలస, యల్.వి.పాలెం, ఈగలవానిపాలెం, పాలవలస, గుడిలోవ, బాకురుపాలెం, ఐటీబీపీ, పందలపాక, పొడుగుపాలెం, చందక, కుసులవాడ, గొట్టిపల్లి, జగన్నాధపురం, వెంకటాపురం, తదితర ప్రాంతాలకు గృహ , పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

# దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

గాజువాక,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గాజువాక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి గాజువాక బిజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి,ఆర్థిక శాస్త్రవేత్త,సంఘ సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అతను అంటరానితనం కుల వివక్ష నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేసారని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి ప్రదాని నరేంద్ర మోదీ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. బిజేపి పార్టీ పెద్దల పిలుపు మేరకు గాజువాకలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను శుభ్రపరిచి పూలమాలలతో అలంకరించి ఘణంగా నివాళులు అర్పించామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దీనంకొండ కృష్ణంరాజు,గూటూరు శంకరరావు ,మనోహర్,రంగనాయకులు,సురేష్ రెడ్డి,గణపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బుద్ధ



అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని 80వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, బోడి వెంకటరావు, పిళ్ళా తారకేష్, మల్ల గణేష్, యల్లపు నూకేష్, దాడి అప్పారావు, రామోజీ శ్యామ్ సుందర్ బొడ్డేడ దేవయ్య బుద్ధ భువనేశ్వరరావు పెంటకోట శివరాం బుద్ధ మహాలక్ష్మి నాయుడు కాండ్రేగుల జగదీష్ కాండ్రేగుల వెంకట సూరిబాబు పెంటకోట వరప్రసాద్ బుద్ధ విశ్వనాథం సూరిశెట్టి శ్రీనివాసరావు కాండ్రేగుల రవీంద్ర దాడి వేణు శ్రీకాకుళం గణపతి చింతపల్లి కృష్ణ కాండ్రేగుల గోపికృష్ణ బుద్ధ శ్రీనివాసరావు బొడ్డేడ నూకరాజు పెంటకోట శివరాం గొడుగు కొణతాల బాల సాలాపు నాయుడు నడిపూరి నడిపూరి వీరి నాయుడు ఎర్రమల్లికేశవ మర్ర జోగారావు కట్ట అప్పలరాజు గోవాడ రాజు నేతల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని సోమవారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌కు తీర్థ ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా ఆలయ మర్యాదలు పూర్ణకుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి షేక్ ఆయిషా, సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి, దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మునగపాక మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మళ్ల కాళీశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు విలువైనవి, ఆ విధానంలో నడిచి దేశాన్ని కాపాడుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దెం సూర్యనారాయణ, మాజీ అధ్యక్షులు యల్లపు. రాజేశ్వరరావు, దొడ్డి సత్యనారాయణ, మల్ల రామ జోగి నాయుడు, వేగి అప్పల నాయుడు, బీర శ్రీనివాస రావు, శివ సూరి అప్పారావు గ్రామ యువత పాల్గొన్నారు.

## రిక్షా కార్మికులకు చీరలు దుప్పట్లు రేజేటి మారుతి వితరణ

కసింకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



సమాజ సేవకుడు, మారుతి పీఠం ఉపాసకులు శ్రీమన్ రేజేటి రామాచార్యులు తనయుడు రేజేటి మారుతి పుట్టినరోజు సందర్భంగా కసింకోట శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వద్ద వందమంది రిక్షా కార్మికులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాథ్, దాకారపు శ్రీనివాసరావు, వేగి వెంకటరావు, బర్ల దుర్గారావు, రిక్షా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కసింకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలోని గ్రామ గ్రామాన రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కసింకోటలో బజార్ వీధిలో గల అంబేద్కర్ విగ్రహానికి కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ తనయుడు పీల శ్రీకాంత్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, కోన గంగరాజు, దొమ్మేసీ సత్యారావు, బోని గణేష్, ఆళ్ల వెంకట అప్పారావు, పావడ సన్యాసిరావు, శివలెంక సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశ సాధన అందరూ కృషి చేయాలి



నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. ఎం శివయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన, బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించి మనకు అన్ని రకాల హక్కులు స్వేచ్ఛను అందించారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కొరకు మనమందరం అంటరానితనాన్ని తరిమికొట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన సిపిఎం నాయకులు

నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం, కైలాస పట్నం, విజయలక్ష్మి ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రం లో జరిగిన ప్రమాదంలో గాయాలు పాలై విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, వారుకి కావలసిన వస్తువులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు చేతులు మీదుగా అందించి ధైర్యం చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చనిపోయిన వారికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని లోకనాదం కోరారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి ఆర్థిక సహాయం అందజేయాలని అన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

డా.బి.ఆర్అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం నక్కపల్లి పట్టణంలో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి హోం మంత్రి వంగలపూడి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దేశం ఏకతాటిపై నడుస్తుందనానికి కారణం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లే అన్నారు. ఇందులో ముఖ్యంగా విద్య అనే ఆయుధం ఉపయోగ పడిందని, విద్య ఒక ముఖ్య సాధనమని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ముగ్గురు మహనీయుల జయంతి జరుపుకున్నా మని తెలిపారు. సమాజానికి ఒక గొప్ప దిశానిర్దేశం చేసిన మహనుభావులని అన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అని ఆయన విగ్రహం లేని ఊరు లేదు-వాడ లేదు అన్నారు. అంబేద్కర్ ఎన్నో అవమానాలు పడ్డారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసారని చెప్పారు. అంబేద్కర్ నిత్య విద్యార్థి అని అయన జీవితాంతం చదువు కొనసాగించారాని, నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ముందుకు వెలుతున్నామని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్‌కు మనం ఇచ్చే గౌరవం-ఆయన సిద్ధాంతాలను గౌరవించడమేనని అన్నారు. షెడ్యూల్డ్ కులాల వారి కోసం జిల్లా కేంద్రంలో ఎస్సీ భవనం, విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్ త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం అని, వీటికి తగిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్‌ని ఆదేశించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమానత్వం కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లుగా భావిస్తూ వారికి అత్యుత్తమ సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, జై భీమ్ సభ్యులు కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం.. బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు!

నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాలను ఆయా గ్రామాల్లో దళిత సంఘాలతో పాటు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు సయుప్తంగా ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న విగ్రహాలు పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ మేరకు గునుపూడి, దేవవరం, వేంపాడు డియల్ పురం, గుడిచర్ల చిన్న దొడ్డిగల్లు, సీతంపాలెం, న్యాయం పూడి, కాగిత, ఉద్దండపురం, తదితర గ్రామాల్లో ఆయా సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు(మణిరాజు), పేర్రాజు(బాబు), సురేష్ రాజు, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్రెల నరసింహమూర్తి, దండు బల రామరాజు, కొరిమి గణపతి, ఒడిస్సా రమణ, ఒడ్డిమెట్టశివ, గణేష్, దళితి నాయకులు బి.ఏసు, తులసి, రాము, పుష్పవతి, ప్రభావతి, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## బీఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : వీసం, కొప్పిశెట్టి



నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ ఆవరణలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెంకటేశులు మాట్లాడుతూ 1920లో కోలంబియా, లండన్ విశ్వవిద్యాలయాలకు వెళ్లిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఆయన సతీమణి రమాబాయి చేసిన త్యాగం గొప్పదన్నారు. పూణేలో తాను చదువుకునే రోజుల్లో అంబేద్కర్, రమాబాయిల విగ్రహాలు ఎక్కువగా కనిపించేయని పేర్కొన్నారు. మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలనాటి అప్పారావు, బాబురావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

ఎలమంచిలి :ఏప్రిల్ 14, ప్రభాతవార్త



పట్టణంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులంతా ఈ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక మెయిన్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చలపతిరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగాన్ని భారత పరిపాలన విధానానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. దళితులు వారి హక్కులను సాధించుకోవడానికి రాజ్యాంగం ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, డాక్టర్ త్రినాథ్, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కరణం రవికుమార్, జనసేన నాయకులు కొటారు శ్రీనివాసరావు,దళిత నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

తేజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భం గా ట్రస్ట్ డైరెక్టర్ దూలపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేవవరపు వెంకటేశ్వరరావు, గెట్టం నానాజీ, పొడగట్ల రాజారావుతో పాటు ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

## ప్రగడ నాగేశ్వరరావును పరామర్శించిన ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు..





ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావును ఆదివారం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, సోమవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరామర్శించారు. ప్రగడ నాగేశ్వరరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అచ్యుతాపురంలోని ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజాన సన్యాసినాయుడు, రమేష్ కుమార్, జనపరెడ్డి శ్రీనివాసరావు, నర్సింగరావు, డ్రీమ్స్ నాయుడు, నీరుకొండ నర్సింగరావు, మెరుగు బాపు నాయుడు, కర్రి ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌తో బోడపాటి





నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

తిరుపతి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఐజీ గోడౌన్‌లో నిర్వహించిన తనిఖీలో భాగంగా చైర్మన్ తోట సుధీర్‌తో పాటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఉన్నారు. తిరుపతి డీఎం తోపాటు సిబ్బంది, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.అదే సమయంలో వాగన్ నుంచి లోడ్ అయిన 22 లారీలు ఆన్లైన్ డేటా సమస్య వలన 24 గంటల పాటు నిలిచిపోవడంతో, సాంకేతికమైన పరిస్థితులపై సంబంధిత సభ్యులతో చైర్మన్ మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేసినట్లు శివ దత్తు తెలిపారు.

## నెహ్రూ నగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఎలమంచిలి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 15వ వార్డు నెహ్రూ నగర్‌లోని డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ నగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం జీవితాన్ని త్యాగం చేసి మనకు ఇచ్చిన రాజ్యాంగం ఎంతో విలువైందని అన్నారు. అనంతరం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంపన అప్పారావు, కౌన్సిలర్ గణేష్, హరి, బాలు, అప్పారావు, శివ నెహ్రూ నగర్ అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.





**నక్కపల్లి పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమానికి రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితతో పాటు భీమిలి శాసనసభ్యులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొనగా ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, ఆదర్శ విద్యాసంస్థల అధినేత నల్లపురాజు సీతారామరాజు, వెంకటరాజు, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, కర్రి వెంకట సత్యనారాయణ (కే.వి), పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్, కొప్పిశెట్టి బుజ్జి, కురుందాసు నూకరాజు, కోసూరు శ్రీనివాసరావు లు ఉన్న దృశ్యం. ( నక్కపల్లి- ప్రభాతవార్త)**

## ఉత్తమ విద్యార్థులే లక్ష్యంగా బోధన ఉండాలి: "కొప్పిశెట్టి"!

### అంగరంగ వైభవంగా గురూస్ ఐదవ వార్షికోత్సవం



నక్కపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

నక్కపల్లి గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ లక్ష్యాలతో ఉత్తమ విద్యార్థులను తయారు చేసే విధంగా అడుగులు వేస్తున్న గురూస్ లాంటి విద్య సంస్థలు ఈ ప్రాంతంలో ఉండడం సంతోషదాయకమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి పట్టణంలో ఉన్న గురూస్ విద్యాసంస్థల ఐదవ వార్షికోత్సవాన్ని ఆదివారం రాత్రి కరస్పాండెంట్ సుబానీ అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ సినీ నటి విషిక చేతుల మీదుగా జ్యోతిని వెలిగించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు వైపు గురూస్ విద్యాసంస్థలు అడుగులు వేయాలని ఆకాంక్షించారు ముందుగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను సంతోష భరితులను చేశారు. ఈ మేరకు వెంకటేష్ మాట్లాడుతూ స్వంత, గడ్డపై ఎదిగిన సుబానీ ఈ ప్రాంతంలో పేద విద్యార్థులకు ఎంతో కొంత అవకాశం కల్పిం చాలనే ఉద్దేశ్యంతో ముందుకువచ్చి గురూస్ విద్యా సంస్థల పేరున గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పడం వలన ఎంతో ఉపయోగాలు చూడగలుగుతున్నామన్నారు. ప్రధానంగా విద్యార్థులు క్రమశిక్షణగా నడుచుకుంటే అనుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకోగలుగుతామని, ప్రైవేటు విద్యాసంస్థ పేద విద్యార్థుల పట్ల సహకారులుగా ఉండాలని, సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నక్కపల్లి మండలం పారిశ్రామికంగా ఎదుగుతున్న సమయంలో ఇటువంటి విద్యాసంస్థలు మన ప్రాంతంలో ఉండడం ప్రధానంగా అందుబాటులో ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సీనియర్ పాత్రికేయులు కోరాడ చంద్రరావు, బిజెపి జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి అనుగుణంగా తల్లిదండ్రులు పిల్లలు చదువు పట్ల నిరంతర పర్యవేక్షణ చేయాలని అప్పుడే ఉత్తమ లక్ష్యాల వైపు అడుగులు వేస్తారని అన్నారు. ఈ ప్రాంతంలో నెలకొల్పిన ఈ విద్యాసంస్థ రానున్న కాలంలో వృత్తి విద్య కోర్సులు కూడా ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నించాలని అన్నారు. అనంతరం చైర్మన్ సుబానీ చేతుల మీదుగా నటి విషిక తో పాటు వెంకటేష్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలు, యువ నాయకులు మేడేటి శంకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కక్కిరాల సురేష్, మామిడి తాతాజీ ,కొత్త శ్రీనివాసరావు, జనసేన పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు తదితరులు ఉన్నారు.

## సబ్బవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సబ్బవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



సబ్బవరం మండలం మేజర్ పంచాయతీ సాయి నగర్ కాలనీలో అంబేద్కర్ యువజన నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి కనిపించే దేవుడు ఎవరైనా ఉన్నారంటే అది అంబేద్కర్ ఒక్కడే అన్నారు.తన మేధాశక్తితో రాజ్యాంగాన్ని రాసి ప్రతి వ్యక్తి స్వేచ్ఛ స్వతంత్ర జీవితాన్ని అవలంబించడానికి దోహదపడ్డారన్నారు. అనంతరం దళిత నాయకుడు గొల్ల అర్జునరావు వితరణ మేరకు పేద మహిళలకు చీరలు, బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి నగర్ దళిత యువ నాయకులు బుర్ర జయరాజు, ఎర్రంశెట్టి రాము, గొట్టువాడ సంతోష్ కుమార్, నడింపల్లి సుధీర్, కొమ్ము చైతన్య, గోలమాల కోటేశ్వరరావు, అక్కు బాబు, తదితరులు పాల్గొన్నారు. బోధవలస అయ్యన్నపాలెం గ్రామాల్లో జిల్లా దళిత చైతన్య సేవా సంఘ అధ్యక్షుడు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మొగలిపురం ఎస్సీ కాలనీ నందు దేశానికి రాజ్యాంగాన్ని అందించి భారతావనికి దిక్సూచిలా దారి చూపిన గొప్ప రాజనీతిజ్ఞుడు మహనీయుడు, రాజ్యాంగనిర్మాత బాబా సాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ ఘన నివాళిలు అర్పించి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయనతో వైస్సార్సీపీ నాయకులు ఉప సర్పంచ్ సిరపరపు వాసు, ఐ డి బాబు, యడ్ల నాయుడు, దొమ్మిసి ఈశ్వరరావు, ఐ గోపి, బత్తినవెంకట్, గొటివాడ కృష్ణ, తదితరులు గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు. ప్రతి గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను అలవర్చుకొని విద్యార్థులు ఎదగాలి : హైకోర్టు రిజిస్టర్ శ్రీనివాస్



సబ్బవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

సబ్బవరం మండలంలో గల డి.ఎస్.ఎన్.ఎల్.యులో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విశ్వ విశ్వావిద్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ రిజిస్ట్రార్ అడ్మిన్ వివిఎస్ శ్రీనివాస శర్మ ముఖ్య అతిధిగాను, భీమవరం డిస్ట్రిక్ట్ జడ్జి బి. లక్ష్మి నారాయణలు అతిథిగా హాజరైనారు. హైకోర్ట్ రిజిస్ట్రార్ (అడ్మిన్) శ్రీనివాస శర్మ మాట్లాడుతూఅంబేద్కర్ అంటే రాజ్యాంగం అని, రాజ్యాంగం అంటే అంబేద్కర్ అని అంటూ, డా.బి.ఆర్.అంబేద్కర్ భారతదేశ సామాజిక, ఆర్థిక రాజకీయ సమానతను రాజ్యాంగంలో పొందు పరచి దేశం ఒక సుస్థిరమైన దిశలో పురోగతి సాధించేందుకు కావసిన లక్ష్యాలను అంబేద్కర్ రూపొందించారని తెలుపుతూ, అదే సమయంలో మనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూ, బాధ్యతలను పాటిస్తూ, అంబేద్కర్ ఆశించిన అసమానతలు లేని సమసమాజం కోసం పాటు పడదామని ఉద్బోదించారు. మరొక జడ్జి బి.లక్షినారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ తన అసమాన ప్రతిభతో, సామాజిక అధ్యయనంతో దేశంలోని నిమ్న వర్గాలకు రాజ్యాంగ రక్షణ కలుగజేశారని, నిమ్న వర్గాలు నేడు పొందుతున్న ఫలాలు ఆయన కృషి ఫలితమే అన్నారు.అంబేద్కర్ నాటి సమాజంలో ఎదుర్కొన్న అసమానతలు, అయన నిమ్న జాతి కోసం పోరాడేలా చేశాయని, ఆ దిశగా ఆయన చూపిన పట్టుదల, నిబద్ధతతో ఎంతోగొప్పదనితెలిపారు. ఒక మనిషి ఎంతగా సమాజమును మార్చాగలదో మరియుప్రభావంచేయగలదొ అంబేద్కర్ చరిత్రను చుస్తే తీలుస్తున్నదనినేటి విద్యార్థులు అయనను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని తెలిపారు. విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రో.డి.సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ, అంబేద్కర్‌లోని ఏడు రకాలైనదృక్పధలనువివరిస్తూ, అన్ని దృక్పదంలోనూ అంబేద్కర్ అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా కన్పిస్తుందని తెలుపుతూ, నాటి సమాజంలో ఉన్న అన్ని సమస్యలను సంపూర్ణ అధ్యయనం చేసి న ఒక మేధావిగా అంబేద్కర్‌ను గుర్తించి, నాటి తరం నాయకులు ఏకగ్రీవంగా ఆయనను డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ నిర్నెంచుకున్నారని, అందుకు అనుగుణంగా అంబేద్కర్ రాజ్యాంగ రచన చేసి అందరి హక్కులకు రక్షణ కలుగ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఇంచార్జి రిజిస్ట్రార్ డా.విశ్వ చంద్రనాథ్ మాదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగులాపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



అనకాపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నాగులపల్లి. గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగం రచించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఎంతోమంది ఆనందంగా జీవిస్తూ, చిరస్థాయిగా అంబేద్కర్‌ని దేవుడు కంటే ఎక్కువగా కొలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ సర్పంచ్ జామి చిన్నమ్మలు, ఉప సర్పంచ్ గోసాల గోవింద్, డొక్కా రాజు, పొలమరశెట్టి నాగు, పి రాజు నాయుడు తదితర పెద్దలు పాల్గొన్నారు.

## జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ జయంతి వేడుకలు

రోలుగుంట, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం, బుచ్చెంపేట గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ గెస్ట్‌గా అనిమిరెడ్డి రమణ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్ర మంను జయప్రదం చేసారు. యూత్ ప్రెసిడెంట్ అయినా అనకాపల్లి కొండబాబు అన్న దానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ మల్లవరపు చిరంజీవి, అనకాపల్లి భూషణం, లోవరాజు, మంగి రాజేష్, శ్రీను, రామకృష్ణ, చరణ్, అనకాపల్లి చిన లోవరాజు, హరి, పెదపూడి దుర్గారాజు, పూడి గణేష్ పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలోని అరకు సంత బయలు గ్రామంల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను బాక ఈశ్వరి, జెడ్పిటిసి జానకమ్మ ఆధ్వరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి అనే వాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అరకు సర్పంచ్ గుగూడు శారద, ఎంపీటీసీ వరహాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్ వలనే దేశంలో సమానత్వం

### అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాడేరు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



నవభారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థిక వేత్త, రాజకీయవేత్త, భారత రత్న డా.బిఆర్ అంబేద్కర్ అని పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బస్టాండ్ జంక్షన్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భాగ్యలక్ష్మి, పార్టీ శ్రేణులతో కలిసి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ మహనీయులు వల్లే దేశంలో సమానత్వం అనేది వచ్చిందన్నారు. మా లాంటి దళిత, గిరిజన,బడుగు బలహీన వర్గాల వారు పార్లమెంట్, అసెంబ్లీ మా గొంతును వినిపించగల్గుతున్నామన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితోనే మన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి 50శాతం బీసీ ఎస్టీ, ఎస్సి, మైనారిటీలకు రిజర్వేషన్ కల్పించి మానవత్వంను అంబేద్కర్ చాటుకున్నారనీ మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. అంబేద్కర్ వలనే దేశంలో సమానత్వం సాధించిందన్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన వారిలో తుంపాడ ఎంపీటీసీ–నరసింహామూర్తి, కుజ్జెలి సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు, వైసిపిమహిళా అధ్యక్షులు కురసా పార్వతమ్మ, పాడేరు వైస్ ఎంపీపీ కుంతుర్ల కనకాలమ్మ, గుత్తుల పుట్టు మాజీ సర్పంచ్ కోడాసుశీల, వైస్సార్సీపీ సీనియర్ మహిళా అధ్యక్షులు లకే రత్నాబాయి, ఎంపీటీసీలు చల్లా చిట్టెమ్మ,లకే సత్యవతి,వైసిపి నాయకులు కొట్టగుల్లి కొండజీ, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొనారు.

## డి.గొందూరులో గ్రామసభ విజయవంతం

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



పాడేరు మండలం డి.గొందూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సీధరి రాంబాబు అధ్యక్షతన జరిగిన చట్టబద్ధ గ్రామసభ విజయవంతం అయింది. ముందుగా డా.బి అర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి గ్రామపంచాయతీ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు అనగా మంచినీరు, రహదారులు, పంటకాలువలు, పీఎం జన్ మాన్ హౌసింగ్ బిల్స్ జజేఏమ్ పనులు తొందరగా అయ్యేలా మరియు వివిధ సమస్యలపై ప్రజలతో చర్చించి వాటి పరిష్కారానికి చర్యల కొరకు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లడం జరుగుతుందని సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ కాసు, వీఆర్వో, పెసా సభ్యులు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి ఆశ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది, వీఆర్పీలు, మహిళలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్‌కు ఘన నివాళి

### సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త




భారత రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు అవసరమని ఇదే నిజమైన ఘన నివాళి అని ప్రజా సంఘాల, రాజకీయ పార్టీలకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస పిలుపు నిచ్చారు. పాడేరు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన డా.బి.అర్ అంబేద్కర్ 134వ జయంతిలి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస మాట్లాడుతూభారత రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తున్న పాలకులు కేంద్రంలో ఉన్నారని, వారివిధానాల వల్ల తీవ్ర నష్టం కలుగుతోందని,ముమ్ముందు ఇది మరింత తీవ్రం కానుందనితెలిపారు. ఈ పరిస్థితుల్లో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన అవసరముందని తెలిపారు.అందుకోసం సెక్యులర్, ప్రజాస్వామ్య శక్తులు కలిసిపోరాడాల్సిన అవసరముందని అప్పలనరస పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.దాస్, చిన్నారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే మన ధ్యేయం

### ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు -జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే మన ధ్యేయంగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.అంబేద్కర్ ఆశయ సాధనకు మనందరం కలిసి కృషి చేద్దామన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ డా.భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని, ఆయన గొప్ప రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త, న్యాయవాది,ఆర్థికవేత్త అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించి నందున ఆయనను భారత రాజ్యాంగ పితామహుడిగా కూడా పిలుస్తారని, స్వతంత్ర భారతదేశానికి తొలి న్యాయ శాఖ మంత్రి గా పని చేశారని గుర్తు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ మన సమాజానికి చేసిన కృషికి 1990లో భారతరత్న అవార్డుతో సత్కరించబడ్డారని తెలిపారు. ఎస్పి అమిత్ బర్దర్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా ముక్త పదార్థాలు లేని సమాజం ఏర్పడాలని, అందుకు ఏజెన్సీలో గంజాయిని జీరో స్థానానికి తీసుకువెళ్లాలని సూచించారు. అంతకుముందు ఐటిడిఎ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఏ ఎస్ పి ధీరజ్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ ఎం పీ పీ బొర్రా విజయ రాణి, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డిడి ఎల్.రజని, డిఆర్‌డిఏ పిడి వి మురళి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి జనార్దన్ రావు, బి ఏ ఎం సి ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. దిలీప్ కుమార్, జిల్లా సమన్వయకర్త సిహెచ్ మేనక, జనసేన పార్టీ ఇన్చార్జి డా.వంపూరు గంగులయ్య,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు పి కిరణ్, కె. మంజుల వల్లి, డా.కే సుధాకర్, మిల్లి వాసి సంఘ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కర్జ వై కుమార్,సమరెడ్డి నాగబ్బాయి, పలువురు ప్రజాప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## డప్పుగుడలో దారుణ హత్య

### ఫైనాన్స్ తగదాలే ఘటనకు కారణం -సమగ్ర విచారణ చేపడుతున్న పాడేరు డిఎస్పి

అరకు రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలో దారుణ హత్య చోటు చేసుకుంది. దప్పుగూడ గ్రామానికి చెందిన చిట్టి పూరిపొల్లు అనే గిరిజనుడు అదే గ్రామానికి చెందిన గడబంటుభీమన్నను దారుణంగా హత్య చేశాడు. ఫైనాన్స్ తగాదాలు కారణంగా ఈ దారుణ హత్య జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ సంఘటనకి సంబంధించి పాడేరు డిఎస్పి షహబద్ అహ్మద్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని గన్నెల పంచాయతీ పరిధిలోకి వచ్చి దప్పు గూడా గ్రామానికి చెందిన భీమన్న, పొల్లు మధ్య ఇటీవల కాలంలో ఫైనాన్స్ పరంగా తగాదాలు ఉండేవి. దాని కారణంగానే ఇరువురి మధ్య తరచూ వాగ్వాదాలు జరుగుతుండేవి. దీంతో పొల్లు ఇంకో వ్యక్తి సహాయం తీసుకుని హత్య కు పాల్పడ్డాడని, హత్యకు పాల్పడిన ఒక వ్యక్తి అరెస్టు చేశామని మరొకరు పారారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. దప్పు గుడ గ్రామంలో దారుణ హత్య చోటు చేసుకుందన్న విషయం మండలంలో చర్చానీయాంమయ్యింది.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### రాజేంద్రపాలెం జయంతి వేడుకల్లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు

కొయ్యూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంటూ ఎంపీపీ బడుగు రమేష్ బాబు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం, అలాగే మండలంలోని వెలగలపాలెం, డౌనూరు, రత్నంపేట అన్ని పంచాయతీలలో, గ్రామ సచివాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం, పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజబాబు తదితరుల నేతృత్వంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో ఎంపీపీ రమేష్ బాబు పాల్గొని భారత రాజ్యాంగ రచనా సంఘ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. డౌనూరు ఎంపీటీసీ, మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. రత్నంపేటలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆరిమెల రాజు అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వెలగల పాలెంలో సూపర్ సర్పంచ్ సతీష్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

## నెల్లిపాకలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎటపాక, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎటపాక మీడియా ఆధ్వర్యంలో సోమవారం నెల్లిపాక ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక విలేకరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ క్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిపాక సర్పంచ్ కోర్స భద్రమ్మ, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని ప్రతీ పౌరునికి జీవించే హక్కును కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసిన మహావ్యక్తి అని పేర్కొన్నారు. మన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని, అంతటి ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. అంతేకాకుండా గొప్ప సామాజిక వేత్త, ఆర్థిక వేత్త, కులరహిత సమాజం, సమ సమాజ స్థాపన కోసం ఆయన చూపిన మార్గం ఎనలేనిదని పేర్కొన్నారు. భారతదేశ పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన పోరాట పటిమ, ఆశయ సాధన ప్రతీ ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అటువంటి మహానుభావుని జయంతి నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రత్యూష్, విలేకరులు తిరువీధుల మల్లిఖార్జున, ఇసంపల్లి శ్రీనివాస్, అగ్నిపర్తి వెంకట్, అంబోజి రామ్, గంటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### డా.బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆరాధ్యదైవం : బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



అందరికీ ఆరాధ్యదైవం డా.బి.ఆర్ అంబేద్కర్ అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి అన్నారు. సోమవారం పాడేరు జిల్లా కేంద్రంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల జిల్లా శ్రీ మాన్ కమిటీ ఇంచార్జీ రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి పాడేరు అంబేద్కర్ సెంటర్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి డా.బి అర్ అంబెద్కర్ విగ్రహానికి బీజేపీ నేతలు అందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతకుమారి మాట్లాడుతూ డా.బిఆర్ అంబెద్కర్ ప్రపంచ మేధావి అని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్‌గా ఉండి ఆయన అనేక మందితో కలసి రాజ్యం పొందు పరిచారు అని ఆమె అన్నారు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్ పెనుమాక, ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు శాంత కుమారి, మాజీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, ట్రైకార్ చైర్మన్ కూడా కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, లకే అబ్బాయి దొర రిటైర్డ్ ఆర్మీ ఇంజినీరు, కుడుముల వెంకట రమణ, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిడీ రాజు,ఎం రమణ, యువమోర్చా జోనల్ ఇంచార్జీ జి.గోపాల పాత్రుడు, జనసేన వీర మహిళ కితలంగి పద్మతో కలసి పాడేరు జిల్లా ఏరియా ఆసుపత్రిలో (జిజిహెచ్)లో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్‌కు బొర్రా నాగరాజు ఘన నివాళి

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



డా.బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అల్లూరి జిల్లా కేంద్రం పాత బస్టాండ్ కూడల్లో ఉన్న డా.అంబేద్కర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జి.మాడుగుల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సమరెడ్డి నాగబ్బాయి అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విఆర్ఓ వెంకటలక్ష్మి పూలదండ వేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంబేద్కర్ నివాళి

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం నిర్వహించారు. కళాశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థులు నివాళులర్పిం చారు. బాబా సాహెబ్ స్వప్నాల సాకారానికి యువత ఆదర్శంగా నిలవాలి, ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి పిలుపు నిచ్చారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంత్ ఉత్సవాలను జరుపుకుంటున్నాం. ఈ సమయంలోనే భారత రాజ్యాంగము అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతుండడం చారిత్రాత్మక విషయమని మరియు ఇలాంటి పవిత్ర సందర్భంలో రాజ్యాంగ విలువలపై చర్చించడం బాబా సాహెబ్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అవుతుందని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయానికి దళితులకు సాధికారత కల్పనకు నిత్య స్ఫూర్తినిచ్చే దాతాన్ని, పౌరులందరికీ సమానత్వము గౌరవం కల్పించేం దుకు డా.అంబేద్కర్ చూపించిన దానికి భారతీయులు నిరంతరం ఆ మహనీయుడికి రుణపడి ఉంటారని అయన ఆన్నారు. అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో ఇంచార్జ్ కె.అప్పలనాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెకెసి కోఆర్డినేటర్ జి.భాస్కర్ జువాలజీ విభాగతిపతి జి.దామోదర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జానకిరామ్, పి.సౌజన్య, ఇవిజయలక్ష్మి, కే.అప్పలనాయుడు మత్స్యరాజు నగేష్ ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు డా.బి.ఆర్.అంబేద్కర్ : సర్పంచ్ కె.సూరిబాబు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు అన్నారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా చికిలింత సచివాలయం వద్ద సర్పంచ్ కె. సూరిబాబు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్, సచివాలయం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పూలమాలలను వేసారు. అందరూ రిజర్వేషన్ ఫలాలు పొందటానికి అంబేద్కర్ చేసిన రాజ్యాంగ కృషి ఫలితమే అని సర్పంచ్ సూరిబాబు వెల్లడించారు. పంచాయితీ ప్రగతి, సమస్యలు, పరిస్కారాలపై కార్యదర్శి కోనేటి రాంబాబు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, వార్డు మెంబర్లు దబ్బా సునీత, జనుమూరి శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కోనేటి రాంబాబు, పీసా కమిటీ కాకర రాజబాబు, కొచ్చా రాంబాబు, పెయ్యల పాపారావు, పొత్తూరి రాంబాబు, సచివాలయ ఉద్యోగులు ఎం.నవీన్ కుమార్, డి.శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్.అప్పలరాజు, డి.ప్రియదర్శిని, ఆర్.యం. సింహాద్రి, ఆర్.జ్యోత్స్న ఆశలు, అంగన్ వాడీ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాజవొమ్మంగి బస్టాండ్ వద్ద పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నూతన నిర్మాణంలో భాగంగా పురాతన విగ్రహాలను శాస్త్రోక్తంగా పూజలను చేసి తొలగించారు. సోమవారం రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు ఆధ్వరంలో ఆలయ కమిటీ సభ్యులుతో వేదపండితులు పుల్లేటికుర్తి సత్యనారాయణ (సత్తిబాబు) శంఖుస్థాపన పూజలను చేయించారు. సి.ఐ.సన్యాసినాయుడు, దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, బి.వి.ఎస్. ఎన్.గుప్త, మలిరెడ్డి గోవింద్, చింతలపూడి వెంకటరమణ, భోజనపల్లి నాగేశ్వరరావు, పురోహితులు పుల్లా బట్ల అంజనేయ శర్మ (అంజిబాబు), రవితేజశర్మ, శ్రీనివాసు శర్మ, శంకరం, స్థానికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య నివారణకు అన్ని వర్గాల వ్యాపారస్తులు సహకరించాలి

### చింతపల్లి ఎస్సై వెంకటరమణ

చింతపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త



ఈ నెల 24 నుండి 27 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా చింతపల్లి గ్రామం రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాల యజమానులు, వ్యాపారస్తులు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సహకరించాలని చింతపల్లి ఎస్సై వెంకటరమణ కోరారు. చింతపల్లి ఎస్పీ నవ జ్యోతి మిశ్రా, సీఐ ఎం .వినోద్ బాబు ఆదేశాల ప్రకారం సోమవారం చింతపల్లిలో వ్యాపారస్తులకు ట్రాఫిక్ సమస్యపై నెలకొంటున్న పరిస్థితులపై తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర జరిగే సమయంలో వ్యాపార వస్తువులు గాని సామాన్లు గాని రోడ్డుపై పెట్టి విక్రయించవద్దన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య పెరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. చింతపల్లి మెయిన్ రోడ్‌లో ఉన్న వ్యాపారం చేసుకుని వ్యాపారులందరూ సహకరించాలని ఆయన కోరారు. ట్రాఫిక్ సమస్యకు విఘాతం కలిగించిన వారిపై పోలీసు శాఖ చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. చింతపల్లి వ్యాపారులందరూ సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

### రాజ్యాంగ నిర్మాత జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన సియ్యారి దొన్నుదొర

అరకురూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అరకు వ్యాలీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా అంతా అడుగుల వేద్దామని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్, చైర్మన్ టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి సియ్యారి దొన్నుదొర అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అరకులోయలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. సియ్యారి దొన్ను దొర, మాట్లాడుతూ బడుగు బలహీనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆదివాసి ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు గా ఉన్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన బిక్షేనని.మహిళలకు, కార్మికులకు సమాన హక్కులు లభించాలని ఆయన పోరాటం ఫలితంగానే ఈరోజు మనకి ఈ స్వేచ్ఛని తెలిపారు. మహానీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.అరకు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, పెదలబుడు వైస్ ప్రెసిడెంట్ శెట్టి విజయ్ నిర్మల, ఎంపీటీసీ ఎల్బి భీమరాజు, మాజీ ఎంపిటిసి కుమార్, పద్మాపురం మాజీ సర్పంచ్ లోకోయి మహాదేవ్, సాగర సూపర్ సర్పంచ్ కొర్ర సీతారాం, టిడిపి సీనియర్ నాయకుడు కొర్ర సుబ్బారావు, మాడగడ మాజీ ఎంపిటిసి బోరి బోరి లక్ష్మి, టిడిపి నాయకురాలు తులావతి, మాదల వార్డు సభ్యులు, సోనాయి గంగ, లాయర్ రత్నం, రాజు, లెమన్ రాజు, బురిడీ కొములు నాయుడు, వార్డు నెంబర్ కిముడు త్రినాధ్, కొర్ర నాగరాజు, టిడిపి సీనియర్ నాయకుడు దీసరి అర్జున్, వంతల ధర్మ, కిలో సిద్దు, కొర్ర భీమన్న, కొర్ర సుబ్బారావు, సివేరి సుబ్బారావు, టిడిపి నాయకుడు మజ్జి అప్పలస్వామి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ ఆర్థిక దోపిడీని నిలువరించండి..!

### పోలీసులకు ఫిర్యాదునిచ్చిన మంప సెల్ వినియోగదారులు

కొయ్యూరు,ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రూ.వేలకు వేలు సెల్ రీఛార్జిల రూపంలో డబ్బులు దోపిడీ చేసి, సెల్ సంకేతాలు మాత్రం ఇవ్వకుండా వినియోగదారులను మోసం చేస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని మంప బిఎస్ఎన్ఎల్ టవర్ పరిధి వినియోగదారులు సోమవారం మమత పోలీసులకు ఫిర్యాదును అందించారు. మాజీ ఎంపీటీసీ, స్థానిక టిడిపి నేత బి. శివరామరాజు నేతృత్వంలో వినియోగదారులు లిఖిత పూర్వకంగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మంపలో సుమారు పది సంవత్సరాల క్రితం బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేశారని, ఆది నెలకు కనీసం రెండు రోజులు కూడా సక్రమంగా పని చేయడం లేదని, దీనివలన వినియోగదారులంతా రీఛార్జ్ రూపంలో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారుల తీరులో మార్పు రాకపోతే వినూత్నంగా ఆందోళన చేస్తామని వినియోగదారులు హెచ్చరించారు.

## రాజేంద్రపాలెం బస్‌షెల్టర్‌ను ఆధునీకరించండి..!

### ఎంపీ తనూజారాణికి వైసిపి మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ వినతి

కొయ్యూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



నిత్యం ప్రయాణికుల రద్దీ ఉండే మండల కేంద్ర మైన రాజేంద్రపాలెం బస్సు షెల్టర్ ం ఆధునీకరిం చాలని అరకు ఎంపీ తనుజారాణిని మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ లిఖితపూర్వకంగా కోరారు. సోమవారం మండల వైసీపీ నేత మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, అలాగే స్థానిక వైసీపీ నేతలు దిబ్బా కుమారి, దిబ్బా నారాయణమ్మ, కాకర బాలరాజుతో కలిసి సోమవారం ఆయన ఎంపీ తనుజారాణితో భేటీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజేంద్రపాలెంలో ఉన్న బస్సు షెల్టర్ శిదిలావస్థలో ఉండడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఆ బస్సు షెల్టర్ స్థానే నూతన బస్సు షెల్టర్ నిర్మించాలని ఎంపీ ని కోరారు. దీనికి ఎంపీ తనుజారాణి స్పందిస్తూ, నూతన బస్సు షెల్టర్ నిర్మిస్తానని హామీ ఇచ్చినట్టు వైసిపి మండల ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ తెలిపారు.

## డా.బిఆర్ అంబేద్కర్‌కు మాజీ మంత్రి, రాష్ట జిసిసి చైర్మన్ కిడారి ఘన నివాళి

అనంతగిరి,ఏప్రిల్14,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాలు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కులకు రూపం కల్పించిన మహనీయుడు అంబేద్కర్. ఆధునిక భారతదేశ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర కీలకం. ప్రజలకు స్వేచ్ఛ, కల్పించిన మహనీయుడు అంబేద్కర్. ఆయన ఆశయ సాధన ద్వారా మాత్రమే సమసమాజ స్థాపన సాధ్యం. భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అన్నారు.



## బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న పాడేరు ఆధ్యాత్మిక సామాజిక సేవా సంఘం చైర్మన్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, అల్లంగి వరహాల రాజు, రమాదేవి, వసంత కుమారి, జంపరంగి నాగేంద్ర, బాంషేప్ ప్రతినిధులు, మహిళా సామాజిక సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్‌కు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఘన నివాళి

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటారనితనం వివక్షాలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశాదిశాలను చూపిన పూర్తి ప్రదాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, ఊర్వశిరాణి, మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, కిల్లో కోటిబాబు నాయుడు, కొణతాల ప్రశాంత్, కూడి వలసం నాయుడు పాల్గొన్నారు.



## మలేరియా నిర్మూలనకు సహకరించండి

### -నేటి నుండి మలేరియా స్ప్రేయింగ్: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ మంగళవారం నుండి మలేరియా నివారణకు మొదటి విడత దోమల మందు(ఎసిఎం 5%) పిచికారి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లాలోని మూడు ఐటీడీఏల పరిధిలో గల 22 మండలాలలో 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల 311 సచివాలయాల ప్రాంతాలలోని 2,086 ఎంపిక చేసిన గ్రామాలలో 5.16 లక్షల జనాభా లక్ష్యంగా పిచికారి కార్యక్రమం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసిన కలెక్టర్ గ్రామాలు వారిగా సూక్ష్మ ప్రణాళిక సిద్ధం చేయాలని గ్రామస్థాయి టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణలో పిచికారి జరపాలని సూచించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ మండల సమన్వయ కమిటీ సహకారంతో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో ప్రతి ఇంటిలో పిచికారి జరిగే విధంగా మలేరియా అధికారులు సిబ్బంది చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా జిల్లా మలేరియా అధికారి ఎం. తులసి ఆధ్వర్యంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు, పిఎస్ పర్యవేక్షకులు పారామెడికల్ సిబ్బందికి చాము అందించడం జరిగింది. వైద్య అధికారులు మండల డివిజన్ స్థాయి అధికారులకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. 2086 గ్రామాలకు సరిపడా పిచికారి మందు స్ప్రేయింగ్ మిషన్లు ఇతర సామగ్రి అందుబాటులో ఉంచడం జరిగింది. గ్రామాలలో పిచికారీతో పాటు ఇంటి లోపల కూడా తప్పనిసరిగా పిచికారి చేయించాలని తద్వారా మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యాచకురాలు మృతి.!

నక్కపల్లి, ఏప్రిల్14,ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై గుర్తి తెలియని వాహనం ఢీ కొట్టిన ప్రమాదంలో యాచకురాలు మృతి చెందింది.! ఆదివారం రాత్రి తెలియని సుమారు( 55) సంవత్సరాలు వయసు కలిగిన ఈ మహిళ తుని నుంచి విశాఖపట్నం వెళ్లే మార్గంలో హెటిరో కంపెనీ దారి ఎదురుగా సారిపల్లెపాలెం గ్రామం దగ్గరలో రోడ్డు దాటుతుండగా ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొట్టిన ప్రదేశంలోనే ఆమె మృతి చెందిందని వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై సన్నీ బాబు తెలిపారు. ఆమె వివరాలు కోసం 48 గంటల పాటు నక్కపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీ ఉంచడం జరిగిందని చెప్పారు.

## డా.అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



**రోలుగుంట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

కుసర్లపూడి గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రామ పంచాయతీ గౌరవనీయులు గ్రామ సర్పంచ్ మద్దు అప్పల నాయుడు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు వైస్ ఎంపీపీ కొల్లు సన్యాసి నాయుడు, సబ్బవరపు పెద్దినాయుడు, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లు రాజబాబు, యూత్ లీడర్లు, దళిత సంఘాల నాయకులు కిరణ్, గంగరాజు, గ్రామ ప్రజలు కలిసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై చాలా ఉత్సాహంగా డా.అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ స్వీపర్లు అందరికి అంబేద్కర్ జయంతి సందర్భంగా వారిని గౌరవ సర్పంచ్ మద్దు అప్పల నాయుడు వైస్ ఎంపీపీ గొల్లు సన్యాసినాయుడు సబ్బవరకు పెద్ది నాయుడు, గ్రామ పెద్దలు నాయకులు స్వీపర్లకి కండువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది మరియు పిల్లలకి పెద్దలకి అందరికీ మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ కార్యదరి, సచివాలయం సిబ్బంది మెడికల్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొని అంబేద్కర్‌కి నివాళులర్పించడం జరిగింది.అనతరం గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామసభలో భాగంగా గ్రామ ప్రజలు, వార్డు మెంబర్లు అందరూ అటెండ్ అయ్యి గ్రామ సభను విజయవంతం చేయడం జరిగింది.

## దేశానికే నాయకుడు అంబేద్కర్

**చోడవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



అంబేద్కర్ ఒక కులానికి నాయకుడు కాదని, దేశానికి నాయకుడని స్థానిక ఎమ్మెల్యే అన్నారు. సోమవారం చోడవరం అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ విదేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఒక పండుగలా చేస్తున్నారు అని కొనియాడారు. ఎంపీపీ గాడి కాసులమ్మ, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సియ్యాద్రి శ్రీనివాసరావు,అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ నడుపూరి సన్యాసి రావు, అనకాపల్లి ఎంపీ కాన్స్టెన్సీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, వేచలపు ప్రకాష్, యర్రంశెట్టి వరప్రసాద్, కందేల వెంకట రావు, నడపూరి దేముడు మాస్టర్, ఎంపీడీవో ఆంజనేయులు, టీవీ రమణ, కార్యాలయం సిబ్బంది ఈఓఆర్డి ఓ మహేష్ పాల్గొన్నారు.

## జంపెనలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**వి.మాడుగుల,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**

మాడుగుల మండలం జంపెన గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల ఎంపీడీవో కొంకి అప్పారావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మనకి రాజ్యాంగాన్ని అందించి మనకు పరిపాలన విధానం తెలియజేసిన మహా మేధావి అందుకే అంబేద్కర్ అంటే కొందరి వాడు కాదు అందరివాడు అని కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, సిపిఎం జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మానస సంస్థ సెక్రెటరీ పరమేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీ మహిళలు పెద్దలు వెలుసూరి సన్యాసి మరియు కాగిత ఈశ్వరరావు అందరు పాల్గొని సంక్షిప్త భోజనం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ మెంబర్స్ సకల లక్ష్మణరావు విలుసూరి నారాయణరావు, దాసు, యేసు మరియు మామిడి త్రినాధ్ పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉపాధ్యాయునికి ఘన సత్కారం

**మాకవరపాలెం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మాకవరపాలెం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం మాకవరపాలెం ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కాలనీ పాఠశాలలో గతంలో పది సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయునిగా పనిచేసిన పైడిపాలకు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు రుత్తల సన్యాసిరావు మాస్టారుకు సందర్భంగా సంఘ సభ్యులు ఘన సత్కారం చేశారు. పాఠశాలలో పనిచేస్తూ తన వద్ద చదువుకున్న విద్యార్థులు యువజన సంఘానికి నాయకత్వం వహించడం, తనను సత్కరించడం పట్ల సత్కార గ్రహీత సన్యాసిరావు మాస్టారు ఆనందం వ్యక్తపరిచారు. మాకవరపాలెం ఎస్సీ కాలనీ పాఠశాలలో 10 సంవత్సరాలు పనిచేసిన నన్ను గుర్తు పెట్టుకుని అంబేద్కర్ జయంతి రోజున ఇటువంటి సత్కారం చేసిన యువజన సంఘ సభ్యులకు గ్రామ పెద్దలకు సన్యాసిరావు మాస్టారు కృతజ్ఞతలు తెలియజేశారు. మరిముఖ్యంగా తోటి విశ్రాంతి ఉపాధ్యాయులు సూరి మాస్టారు యువకులను ప్రోత్సహించి ఇటువంటి కార్యక్రమం చేపట్టడం పట్ల సన్యాసిరావు హర్షం వ్యక్తపరిచారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్యాసిరావు మాస్టారుకి మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష, మాజీ సర్పంచ్ ఇనపసప్పల మాణిక్యం సూరి మాస్టారు చేతుల మీదుగా సత్కార నిర్వహించారు. అంబేద్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## సమసమాజ స్వప్నికుడు అంబేద్కర్
### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**వి.మాడుగుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

సమసమాజ స్వప్నికుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మరువాడ ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కాశి బాబు, సూర్యనారాయణ రాజు, జొన్న పల్లి రమేష్, ప్రకాష్, నాగేశ్వరరావు, జనసేన శ్రీనాధు విజయ్ మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఇష్తుమ విందులో పాల్గొన్న చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు

**చోడవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



చోడవరం ద్వారకా నగర్‌లో ఇఫ్తుమ విందు కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా చోడవరం ఎమ్మెల్యే రాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చోడవరం, గోవాడ, వడ్డాది, కేజే పురం ఈ నాలుగు గ్రామాల ముస్లిం సోదరులు అందరూ కలిసి విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అలాగే మీ అందరి కోరిక మేరకు అరబిక్ పాఠశాలకు స్థలం తప్పకుండా కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే రాజుకు ముస్లిం మత పెద్దలు ఘనంగా సాల్వాతో సత్కరించారు అలాగే స్థానిక సమస్యలు తెలుపుగా సమస్యలు తీర్చే విధంగా స్థానిక వార్డ్ మెంబర్ శ్రీనివాస్ కు త్వరితగతిన పూర్తి చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు సాహెబ్, యాకబ్, కాజా సాహెబ్, లాలూ భాయ్, మీరా, జాకీర్ భాయ్, హుస్సేన్, మదీనా, మోతి, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, టిడిపి యువ నాయకుడు సకురు కోటేశ్వరరావు, పంచాయతీ మెంబర్ శ్రీనివాస్, ద్వారపురెడ్డి శ్రీనివాస్, బాలి బోయిన దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా కేంద్రాలను పరిశీలించిన డి.ఎస్.పి



**చోడవరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

కోటవురట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కైలాస పట్నం వద్ద బాణసంచా తయారీ కేంద్రం వద్ద ఆదివారం జరిగిన ప్రమాదం నేపథ్యంలో ముం దస్తు చర్యల్లో భాగంగా సోమవారం చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బాణాసంచా తయారీ కేంద్రాలను అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు అనకాపల్లి డిఎస్పి శ్రావణి పరిశీలించారు. డీఎస్పీతో పాటు చోడవరం సిఐ అప్పలరాజు ఫైర్ రెవెన్యూ అధికారులు చోడవరం మండలంలో ఉన్న బానాసంచ తయారీ కేంద్రాల వద్ద ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.

## శ్రీరాంపురంలో గ్రామ సభ - అంబేద్కర్‌కు ఘనంగా నివాళులు



**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీరాంపురంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. పంచాయితీ కార్యాలయం వద్ద జరిగిన ఈ గ్రామ సభలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డా.బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి సంధర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశ అభివృద్ధికి డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో ఈ ఏడాది చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమా లపై గ్రామ సభలో చర్చించి, తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వై వి సత్యనారాయణ, వార్డు మెంబర్లు మంతిన నరసింహ మూర్తి, పిరమళ్ల మల్లిబాబు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వినయ్, డిజిటల్ అసిస్టెంట్ మణికంఠ, అగ్రికల్చర్ అసిస్టెంట్ వీరబాబు, మహిళా పోలీసు మహమ్మద్ నూర్ సుల్తానా, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వారికి 5లక్షల పరిహారం ఇవ్వాలి: సీపీఎం

**నర్సీపట్నం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



కోటవురట్ల మండలం కైలాసపట్నం పేలుడు పదార్థాల తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డ క్షతగ్రాతులకు తక్షణమే రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న బాధితులను సిపిఎం బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న కైలాసపట్నంకు చెందిన గుంపున వేణు, సూరిబాబు, సంగరాచి శ్రీనివాస్లతో మాట్లాడగా చాలా కాలం నుండి పని చేస్తున్నామని, సూరిబాబుకి కంటికి, తలకి తీవ్రంగా గాయాలయ్యాయన్నారు. కేజిహెచ్ ఏడుగురు, ఇక్కడ ఇద్దరు వైద్యం పొందుతున్నారన్నారు. వీరు ఒక్కొక్కరికి 5లక్షలు పరిహరం చెల్లించాలి, అలాగే కంటిచూపు, వినికడు ఇతర శారీరకమైన వైకల్యంను గుర్తించి వికలాంగుల సర్టిఫికేట్స్, తగిన పింఛన్ మంజూరు చేయాలన్నారు. అలాగే బాణాసంచా గుకాణాలపై అగ్నిమాపక, ఇతర ప్రభుత్వ అధికారల పర్యవేక్షణ లోపం ఉందని, ప్రమాదాలు జరగకముందు అదికారులు పర్యవేక్షించాలని, భద్రతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎల్.గౌరి, కేవి.సూర్యప్రభ, డిశవ, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**నర్సీపట్నం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయ సాధరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పాత బయపురెడ్డి పాలెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాయల విజయ్ ఆవిష్కరించారు. అనంతరం పెదబొడ్డేపల్లి జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. చింతకాయల విజయ్ మాట్లాడుతూ 1920లో కోలంబియా, లండన్ విశ్వవిద్యాలయాలకు వెల్లిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తుచేశారు. ఆయన సతీమణి రమాబాయి చేసిన త్యాగం గొప్పదన్నారు. పూణేలో తాను చదువుకునే రోజుల్లో అంబేద్కర్, రమాబాయిల విగ్రహాలు ఎక్కువగా కనిపించేయని పేర్కొన్నారు. మహిళలు రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాన్ని గుర్తుచేస్తూ చంద్రబాబునాయుడు ప్రతిభాభారతి, బాలయోగిని స్పీకర్ స్థాయిలో కూర్చోబెట్టడం జరిగిందని తెలిపారు. నర్సీపట్నం ప్రాంతంలో డా.సుధాకర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని జీవించిన వ్యక్తి అని, దురదృష్టవశాత్తు మాస్క్ అడిగినందుకే ఆయనను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పేరుతో నర్సీపట్నం ప్రాంతంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్, టిడిపి పట్టణ కార్యదర్శి గవిరెడ్డి రెడ్డి వెంకటరమణ, బైపిరెడ్డిపాలెం శ్రీను, యాదగిరి దాసు, జల్లూరు రాజా, అంబేద్కర్ యూత్, ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్
### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర

**నర్సీపట్నం(నాతవరం),ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్.అంబేద్కర్ అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమ వారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో ప్రతీ ఒక్కరు ఇంత స్వేచ్ఛగా, స్వాతంత్రంగా జీవిస్తున్నారంటే దానికి కారణంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. మాజీ ఎమ్.పి.టి.సి.మాకెరెడ్డి పుల్లయ్య నాయుడు, పంచాయతీ సెక్రటరీ లోవరాజు, జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, నల్లబెల్లి దేముడు నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ రమణారావు, ఆశ, ఉపాధి హామీ సిబ్బంది, వీఆర్పీలు పాల్గొన్నారు.

## గుంటపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం గుంటపల్లిలో ఘనంగా నిర్వహించారు. స్థానికి అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పాయకరావుపేట నియోజక వర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి ముఖ్య అతిధిగా విచ్చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బర్త్ డే కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. భారత దేశ అభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన సేవలను కొని యాడారు. జనసేన పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి పల్లి దుర్గారావు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ ఏడాది గ్రామంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి, తీర్మానాలను అమోదించారు. పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సునీత, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వంచంగిలో గ్రామసభ

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



వంచంగి సచివాలయం వద్ద సోమవారం గ్రామసభ సర్పంచ్ కొర్రాబు పద్మావతి అధ్యక్షతన జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాబి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచులు కె.పద్మావతి, మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజులు పూలమాలలను వేశారు. మహానీయులు డా.బి.ఆర్.అంబేద్కర్ కృషి వలనే అందరూ ప్రభుత్వ ఫలాలను పొందుతున్నామని సర్పంచ్ పద్మావతి అన్నారు. గ్రామసభలో 2024-25 సం. పంచాయితీల జమ, ఖర్చులు, ఇంటిపన్నులు వసూలు, బకాయిలు, 15వ ఫైనాన్స్ నిధులు వినియోగం, ప్రస్తుత వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రగతిపై పంచాయితీ కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొర్రాబు పద్మావతి, సర్పంచ్ తొంటా ఆది రాజు, మాజీ సర్పంచ్ తమదాల సత్యనారాయణ, ఉపసర్పంచ్ కోసూరి చిన్నబ్బాయి, వార్డు మెంబర్లు జర్తా సత్యవతి, జర్తా రాజేశ్వరి, వేమా వెంకట్రావు, చవల భారతిదేవి, కలింకోట నూకరాజు, సచివాలయ కార్యదర్శి సుమ్మర్ల రాంబాబు, కోసూరి సహాదేవుడు, లోతా నాగసుబ్బలక్ష్మి, జనసేన జర్తా సత్తిబాబు, ప్రకృతి వ్యవసాయ యం. సి. ఆర్పీ రత్నరాజు, ఆశలు, అంగన్వాడీ వర్కర్లు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**అరకు రూరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా అరకలోయలో ఎస్సీ దళిత మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు పొందుపరచిన ప్రయోజనాలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఎస్సీ దళిత మాల మహానాడు కమిటీ గౌరవ అధ్యక్షులు, స్థానిక న్యాయవాది రత్న రాజు, లెనిన్ రాజు, కమిటీ ప్రెసిడెంట్ నాని, సెక్రటరీ కిరణ్, ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులు బైకు ర్యాలీని నిర్వహించారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంకు హాజరైన స్పీకర్

**నర్సీపట్నం,ఏప్రిల్ 14,ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటి పరిధిలోని అప్పన్నదొర పాలెంలో ఏర్పాటు చేసిన శ్రీసీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ముఖ్య అతిథు లుగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ సీతారాముల వారికి ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా కొనసాగింది. వేద పండితులు వేదమంత్రాలతో మహోత్సవాన్ని నిర్వర్తించారు. ప్రతిష్ఠ అనంతరం సీతారాముల వారికి విశేష పూజలు నిర్వహించగా, స్పీకర్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గన్నారు. వేద పండితులు స్పీకర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమానికి గ్రామస్థులు హాజరై, భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చింతపల్లి,ఏప్రిల్ 14, ప్రభాతవార్త.**

రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయ రాజకీయ ఉద్యమకారుడు డా.భీమ్ రావ్ అంబేద్కర్ జయంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన మహత్తర కార్యాలను పలువురు వక్తలు, రాజకీయ ప్రముఖు లు గుర్తు చేసుకున్నారు. అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గౌడు గంగరాజు, ఉపాధ్యక్షుడు లోచలి రామకృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ గిరిజనులకు పొందుపరిచిన చట్టాలను, హక్కులను కనుమరుగు కాకుండా కాపాడుకునేందుకు ప్రతి గిరిజన నాయకుడు చట్టసభల్లో మాట్లాడాలన్నారు. చింతపల్లి ప్రభుత్వాసు పత్రిలో సూపరిండెంట్ ఇందిరా ప్రియాంక నేతృత్వంలో రోగులకు పండ్లు రొట్టెలు పంచారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాగిన రామరాజు పడాల్,అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాగిన పూర్ణచంద్రరావు మాజీ జిల్లా సంయుక్త ప్రధాన కార్యదర్శి గాసాడి పద్మనాభం చింతపల్లి మండల గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు జయపూరి శశి కుమార్, గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు మురలవెంకటరమణ జిల్లా కార్యదర్శి కుడుముల వెంకటరమణ ,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు శెట్టి రామకృష్ణ ,ప్రధానోపాధ్యాయుడు సరమండ వెంకటరమణ ,సాగిన జగన్నాథం, వంజరి శ్రీనివాసరావు, పూజారి నారాయణరావు సరమండ తిలక్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ : ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డా.బి.ఆర్. అంబేద్కర్ అని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి లో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో గల అంబేద్కర్ విగ్ర హానికి ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సి.ఐ సన్యాసి నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ పూలమాలలను వేశారు. ఎంపిపి మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్న తికి కృషి చేసిన మహనీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాణంలో విశేష కృషి చేశారని, నేడు ఆరాజ్యాంగంతోనే పాలన సాగుతుందని అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరూ గుర్తించుకోవాల్సిన మహనీయులు అని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు.ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సి. ఐ సన్యాసి నాయుడు, గొల్లపూడి పెద్దిరాజు, వంతు బాలకృష్ణ, కనిగిరి దుర్గాప్రసాద్, వజ్రపు అప్పారావు, గుండేపల్లి జీవరత్నం, బొడపాటి కామరాజు, ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు పాల్గొ న్నారు.రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వ హించారు. రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు ముఖ్య అతిధులుగా విచ్చేసారు. సి.ఐ సన్యాసినాయుడు మండల పరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మనోహర్, కనిగిరి వీరబాబు, జిలానీ, ఉపాధి హామీ, వెలుగు సిబ్బంది శివ భవానీ యూత్ పాల్గొన్నారు. రాజవొమ్మంగి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులు, బొడారపు కృష్ణ, అల్లూరి రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఉదయ భాను పూలమాలలను వేశారు. సింగిరెడ్డి అచ్చారావు, నోరి దత్తాత్రేయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సచివాలయంలో సర్పంచ్ గొల్లపూడి రమణి డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలను వేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన సర్పంచ్ దుర్గ



**దేవీపట్నం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం చిన్నరామయ్యపేట పంచాయతీ సచివాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం కి పువ్వలమాలేసి నివాళులర్పించిన సర్పంచ్ మడకం దుర్గ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎల్ పి ఓ రంపచోడవరం వారు ఎంపీటీసీ సోది రత్నకుమారి వైస్ సర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ పంచాయతీ సెక్రెటరీ పిఎస్ సురేష్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చింతూరులో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**చింతూరు ఏప్రిల్ 14 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి డా .బి.ఆర్.అంబేద్కర్ జయంతిని చింతూరులో ఘనంగా నిర్వహించారు. చింతూరు ఐటీడిఏలో ఐటీడి ఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ అంబేద్కర్ చిత్ర పటనికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, ఆయన విద్యాబాసం, అంటరానితనం గురించి, కులనిర్మూలన పట్ల, భారత రాజ్యాంగ రచనలో ఎదుర్కొన్నా కష్టాలు, సవాళ్ళ గురించి, ఆయన నిర్వహించిన భాద్యతల గురించి తెలియ పర్చారు, భారత రాజ్యాంగం మూలాలలో మార్పులు చేయడానికి వీలు లేని విధముగా ముసాయిదాలు చేశారని, అదే డా.బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనము అని తెలియపర్చారు. ఏపిఓ(టిడబల్యూ), పి.జగన్నాధరావు , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కే.జి.బి.వి. విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతపాడేరు గ్రామానికి చెందిన గిడ్డి తిరుమల దేవి
### అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో 'డాక్టరేట్'



**పాడేరు,ఏప్రిల్14,ప్రభాతవార్త**

పాత పాడేరు గ్రామస్తులు కీ.శే గిడ్డి అప్పలనాయుడు సింహాచలంల పెద్ద కుమారుడు గిడ్డి విశ్వేశ్వర కుమార్ కోడలు వరలక్ష్మి దంపతుల రెండవ కుమార్తె మన ఆదివాసీ బిడ్డ గిడ్డి తిరుమల దేవి అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో డాక్టర్ పూర్ణిమ దాస్ ఆధ్వర్యంలో పి హెచ్ డి పూర్తి చేసి అధికారికంగా అస్సాం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతుల మీదుగా ఈ నెల 9న"డాక్టరేట్" అందుకున్నారు. కుటుంబ సభ్యులు తాతయ్య కుంతూరు భీమునాయుడు అమ్మమ్మ సింహాచలం,తిరుమల దేవి భర్త అల్లంగి హరీష్, మామయ్య అల్లంగి సత్యనారాయణ అత్త అల్లంగి లక్ష్మీ, మరదలు పావని చిన్న నాన్నలు గిడ్డి విజయ్ కుమార్ విజయ శ్రీనివాస కుమార్ సత్యవతి మహేంద్ర కుమార్ కాంతమ్మ, మురళీ మోహన్ కుమార్ సింహాచలం, అన్నయ్యలు రాజేసుమార్ ఒదిన మాధవి,తమ్ముళ్ళు గిడ్డి రేవంత్ నాయుడు దీపక్ సాయి కుమార్ ఒదిన సోనీ, కిషోర్ కుమార్ నాయుడు,రేవంత్ నాయుడు అక్క గిడ్డి కోటేశ్వరి, వెంకట రామ జ్యోతి చెల్లెళ్ళు తనూజ, అమ్ము మేన మామయ్యలు కుంతూరు రమేష్ నాయుడు మణికుమారి, బాబ్జినాయుడు, మేన మరిది గంగా శివరామ్ ప్రసాద్ నాయుడు, చిన్ని అల్లుళ్ళు కిషన్ కౌశల్,హేమ ఆదిత్య నాయుడు,మేనత్త పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,బాబాయ్ అనకాపల్లి జిల్లా విద్యాధికారి గిడ్డి అప్పారావు నాయుడు,మేనత్తలు డిప్యూటీ డైరెక్టర్ సేరికల్చర్ నంద్యాల,గిరిజన ఉద్యోగ సంఘం మహిళా నాయకురాలు గిడ్డి వరలక్ష్మి ,మంగమ్మ అత్త తౌడమ్మ అత్త కాంతమ్మ అత్త,శోభా వెంకటరమణమ్మ అత్త ,దుర్గా అత్త భవాణి అత్త మొదకొండమ్మ అత్త, కృష్ణ మూర్తి నాయుడు బాబాయి,శివ బాబాయ్, డిప్యూటీ తహసీల్దార్ గిడ్డి రాజ్ కుమార్ బాబాయ్,గ్రామ పెద్దలు ఆనందోత్సవంతో అభినందనలు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు.

## అగ్ని ప్రమాదంలో రెండు పూరిల్లు దగ్ధం.!

**నక్కపల్లి, ఏప్రిల్14,ప్రభాతవార్త**



మండలంలోని ముకుంద రాజు పేట గ్రామంలో ప్రమాదవ శాత్తు రెండు పూరిల్లు సోమవారం మధ్యాహ్నం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కొత్వాల నరసమ్మ, లోవరాజు లకు సంబం ధించిన ఈ పూరీలు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయాయి. పరిస్థితి గమనించి బయటికి రావడంతో ఇంట్లో ఏ ఒక్క వస్తువు తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో రెండు తులాల బంగారం కాలిపోయింది. సుమారు 5 లక్షలు నష్టం సంభవించి ఉంటాదని అంచనా వేశారు. విషయం తెలిసిన వెంటనే ఉప తాసిల్దార్ నారాయణరావు పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న విఆర్ఓ రాజబాబు పూర్తిస్థాయి సంఘటన వివరాలను తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కుటుంబాల్ని ఆదుకోవాలని సర్పంచ్ తో పాటు గ్రామస్తులు కోరారు.

## మహోన్నత వ్యక్తి బి.ఆర్.అంబేద్కర్ : మాజీ డి సీఎం



సాలూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అంటరాని దళిత కులానికి సామాజిక న్యాయం ఇంకా పౌర హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పీఎన్ బొడ్డువలస లో ఉన్న ఆయన విగ్రహానికి రాజన్నదొర చేతులు మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ అత్యంత విద్యావంతులైన భారతీయ రాజకీయ నాయకుడని అలాగే బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అని స్పష్టం చేశారు. అంతే కాకుండా డా.బి.ఆర్ అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసిద్ధి చెందారని అలాగే భారత రాజ్యాంగ నిర్మాతలలో ఒకరని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మాజీ వైస్ చైర్మన్ గిరిరఘు, పిరిడి రామకృష్ణ, దండి శ్రీను, కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంటలో ఘనంగా జరుపుకున్న అంబేద్కర్ జయంతి

పాచిపెంట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బిఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి ప్రమీల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. 134వ జయంతి పురస్కరించుకొని కార్యక్రమంలో నిర్వహించినట్లు ఏమన్నారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి సత్కరించారు. ఎంపీపీ ప్రతినిధి చిన్న బాబు ఎంపీడీవో పాత్రో యుపి ఆర్ డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలో పాంచాలి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహానికిసాలూరు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ గ్రామస్తులు పూలమాలలు వేసి సత్కరించారు.

## అణగారిన ప్రజల ఆశా జ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్

### బొబ్బిలి శాసనసభ సభ్యులు బేబీ నాయన

రామభద్రపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



నూతన అంబేద్కర్ విగ్రహంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేబీనాయన నూత విగ్రహంనకు లక్ష రూపాయలు విరాళాలు ఇచ్చిన ధాత చింతల రామకృష్ణ టీడిపి రాష్ట్ర కర్త నిర్వాహక కార్యదర్శి రామభద్రపురం శ్రీరామనగర్ కాలనీ లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. నూతన అంబేద్కర్ ఆవిష్కరణ పూలమాలలు వేసి విగ్రహంనకు నివాళి అర్పించారు. ఎమ్ఎల్ఏ బేబీ నాయన మాట్లాడుతూ అణగారిన జాతుల జీవుల ఆశ జ్యోతి బిఆర్ అంబేద్కర్ అన్నారు విగ్రహం దేటా చింతల రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు వెలుగును ప్రసాదించిన ధాత బిఆర్ అంబేద్కర్ టిడిపి మండలం అధ్యక్షులు కర్ణం విజయ్ భాస్కర్‌రావు మాట్లాడుతూ బడుగు వర్గాల ప్రజలకు మార్గం చూపించిన దాత బి ఆర్ అంబేద్కర్ అన్నారు ఏఏ కార్యక్రమం నకు తహసీల్దార్ ఏ సులోచన రాణి, సర్పంచ్ రవ్వ ఈశ్వర్ రావు, పంచాయతీ మెంబెర్ చింత రాము యువజన సంగం సభ్యులు శ్రీరామ నగర్ కాలనీ వాసులు నివాళు అర్పించారు.

## ప్రకృతి సేద్యంలో నవధాన్యాలు సాగు మేలు

పాచిపెంట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



నవధాన్యాల సాగు నేలతల్లి బాగుకోసమే భూ సారాన్ని పెంచే ఒక కొత్త శాస్త్రం ఈ నవధాన్యాల సాగు అని ప్రకృతి సేద్య రీజనల్ ట్రైనింగ్ ఆఫీసర్ కే ప్రకాష్ అన్నారు. వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు తో కలిసి కొత్తవలస గ్రామంలో ఉన్న కొటికిపెంట రైతు సేవా కేంద్రంలో నవధాన్యాల మిశ్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలను సాగు చేసి భూమిలో కలియ దున్నటం వలన భూ సారం పెరుగుతుందని తెలిపారు. రకరకాల వేరు వ్యవస్థలు భూమిలో ఉండి అనేక రకాల సూక్ష్మజీవులకు ఆవాసంగా మారుతాయని తద్వారా భూమిలో జీవ వైవిధ్యం పెరిగి మృత్తిక మెరుగుపడి నీటిని పోషకాలను నిల్వ చేసుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని కలుపు ఉధృతి తగ్గుముఖం పట్టి ఎండకు గాలికి వర్షానికి సారవంతమైన మట్టి నష్టపోకుండా చేసి భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడమే ఈ పీఎండీఎస్ నవధాన్యాల సాగు ప్రాముఖ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం క్లస్టర్ ఇన్చార్జ్ కర్రీ శ్రీనివాసరావు గురువినాయుడుపేట క్లస్టర్ ఇన్చార్జ్ సూర్యారావు గ్రామ వ్యవసాయ సహాయకులు పాచిపెంట లక్ష్మణ్ మరియు ఎల్ టు సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



దేశ ప్రజల బాగోగులు కోసం నిరంతరం కష్టపడిన మహోన్నత వ్యక్తి భారత రాజ్యాంగ ధర్మకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు సందర్భంగా మండలంలోని మరడాం మధుర గ్రామమైన మర్రి వలస వంగర ఎం లింగాలవలస గ్రామాల్లో బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ సోమవారం మంత్రి చేతుల మీదగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సభలో మంత్రి మాట్లాడుతూ ప్రపంచ గొప్ప మేధావుల్లో ఒకరిగా ప్రపంచానికి స్ఫూర్తిదాతగా నిలిచిన అంబేద్కర్ భారతీయునిగా జన్మించడం మన అదృష్టమని కొనియాడారు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు అతను అంటరాని తనానికి ఎంతో కృషి చేశారని స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారన్నారు చదువు తోని జ్ఞానాన్ని ఇస్తుందని పిల్లలు కూడా తల్లిదండ్రులకు చదువు నేర్పించాలని అప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందన్నారు కుల మత ప్రాంతాలకతీతంగా రాజ్యాంగఫలాలు అందాలని నిరంతరం కష్టపడి రాజ్యాంగా%శీ% రచించారన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి గోపాల్ రాజు. సర్పంచ్ పోతల రామలక్ష్మి దత్తి నారాయణ అప్పలనాయుడు గణేష్ జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## డా.బిఆర్.అంబేద్కర్ జయంతి

పార్వతీపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



డా.బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం, సమాన త్వం, దళితుల హక్కుల కోసం పోరాడిన మహోద్యమకారుడని నర్సిపురం మాజీ వైస్ ఎంపీపీ గొట్టాపు వెంకటరమణ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఆయన విగ్రహానికి కూటమి నాయకులు, గ్రామస్తులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకట్ రమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు గాంచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాలు ఆశాజ్యోతిగా అంబేద్కర్ చిరస్థాయి చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత రాజ్యాంగంలో ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




కురుపాం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జయంతి వేడుకలు కురుపాంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గాంధీనగర్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను సాధనకు కృషి చేయాలని, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కృషి ఫలితంగా నేడు వెనుక బడిన వర్గాలకి అన్ని రంగాల్లో ప్రాముఖ్యత లభించిందని ఆమె పేర్కొన్నారు. మాజీ ఎంపీ వైరు చర్ల ప్రదీప్ చంద్ర దేవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే బిజెపి సీనియర్ నాయకుడు కౌన్సిల్ సభ్యుడు ఎన్ దూళికేశ్వరావు జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కంఢ్రక కవాటి, టిడిపి మండల కన్వీనర్ కొండయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

చీపురుపల్లి,ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అగ్నిమాపక వారోత్సవాలు 2025 సంవత్సరంలో భాగంగా చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రం లో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఫైర్ సర్వీస్ లో ఈ సంవత్సరం విధి నిర్వహణలో అసువులు బాసిన ఫైర్ సర్వీసెస్ సిబ్బందికి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఫైర్ అవగాహన సంబంధించి ముందు జాగ్రత్తలతో కూడిన సూచనలు సలహాలు లి కరపత్రాలు ను విడుదల చేశారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజులు పాటు పాఠశాలలు కళాశాలలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు, అసెంబ్లీ హాళ్ళ, హాస్పటల్స్ మొదలగు వాటిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అగ్నిమాపక కేంద్ర అధికారి డి. హేమసుందర్ రావు తెలిపారు. చీపురుపల్లి అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీ డి హేమ సుందర్ రావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గరివిడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



గరివిడి ఏప్రిల్,14 ప్రభాతవార్త

భారతరత్న బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం గరివిడి లో ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, వద్ద గల అంబేద్కర్ విగ్రహాలు,చిత్ర పటాలుకి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చింత బంగార్రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం అంబేద్కర్ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కొండపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పి.ప్రమీల, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, కార్యనిర్వహణాధికారి నాగమణి, పి.కుమార్ బాబా సాహెబ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు., తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాలు నాయకులు, టీడీపీ నాయకులు, యూటీఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, సారేపాక సురేష్, తూట శ్రీను, పాకలపాటి వర్మ రాజు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీను,దళిత నాయకులు గుంటుబారిక లక్ష్మణ్, టో%శీ%పల సంజీవ్, గరివిడి యస్.ఐ. బి.లోకేశ్వర రావు, యూటీఎఫ్ నాయకులు ఏ.సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కాగా గరివిడి పశు వైద్య కళాశాల వద్ద కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఏ యు ప్రొఫెసర్ డాక్టర్ గోవడా వీర్రాజు, డాక్టర్ ఎం.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మధ్య నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేత లు గా నిలిచిన చారుపల్లి సాయి,అల్లు తరుణ్,ఎస్.వి.ఎస్.ఎస్.శ్రీ ప్రవల్లిక కు బహుమతులు అందజేశారు.

## ఏపీ మోడల్ జూనియర్ కళాశాల స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌ని ఘనంగా సన్మానించిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు

మెరకముడిదాం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో ఉన్న ఆదర్శ జూనియర్ కళాశాలల్లో గర్భాం మోడల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర బైపీసీ విద్యార్థిని తాడ్డి తనూజ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి రాష్ట్రంలో ఉన్న ఆదర్శ కళాశాల విద్యార్థుల అందరిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా జిల్లాలో ఆదర్శ పాఠశాలల్లో జిల్లా ఫస్ట్ ర్యాంకు గర్భాం మోడల్ స్కూల్‌కి చెందిన పవిత్ర జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిరువురని సోమవారం గర్భాం రామ మందిరం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మండల నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ స్టేట్ ర్యాంకు సాధించడం అందరికీ గర్వకారణమని అన్నారు. ఈ రకంగా రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించడం పట్ల గర్భాం ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ కుమారి ని అభినందించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినులను, తనూజ తల్లిదండ్రులైన సూర్యనారాయణ, ఆదిలక్ష్మిలను రామ్ మల్లిక్ నాయుడు, స్థానిక మండల నాయకులు తాడ్డి సన్యాసినాయుడు, కోట్ల మోతిలాల్ నాయుడు, తాడ్డి చంద్రశేఖర్, స్థానిక తెలుగుదేశం నాయకులు , తాడ్డి శ్రీధర్ నాయుడు, తాడ్డి వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, రమణ, పల్లేడ బంగార్రాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకి స్ఫూర్తిదాయకం

### పిఆర్‌టియు అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు



మెరకముడిదాం,ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలంలో బైరిపురం, మెరకముడిదాం ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం త్యాగం చేశారని, ఆధునిక భారత రాజ్యాంగాన్ని రచించి భారత జాతికి బహుమతిగా అందించారని కొనియాడారు. నేటి యువత, రాజకీయ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ సింహాద్రి, ఎస్ రామారావు, పి రమేష్ స్థానిక యువత పాల్గొన్నారు.

## ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి

పార్వతీపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ తాత్విక చింతన దేశాన్ని నడిపిస్తుందన్నారు. రాష్ట్ర ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సామల సింహాచలం మాట్లాడుతూ ప్రతి తరగతిలో అంబేద్కర్ విశేషాలు పాఠ్యాంశంగా పెట్టాలన్నారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంఆర్పిఎస్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు ధనంజయపై హత్యాయత్నం

రామభద్రపురం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన జనసేన నాయకుడు మహంతి ధనంజయ నాయుడు పై అదే గ్రామానికి చెందిన బోని అక్కు నాయుడు హత్యాయత్నం చేయబోయాడు మండల కేంద్రంలో పశు వైద్యశాల స్థల విషయంలో ధనంజయ పోరాటం సాగించారు పాటు హైకోర్టులో పిటిషన్ వేయించారు ఆ స్థలం ఒక నాయకుడు కబ్జా చేయడంతో కోర్టు ఆశ్రయించాడు అప్పటినుంచి అతనిపై కక్ష పెంచుకుని అతని హత్య చేస్తే ఆ స్థలం క్లియరెన్స అవుతుందిఆశతో మద్యం మత్తుతో అతను తలపై దాడి చేసి చంపబోయాడు వేనుక భాగంపై కత్తితో నరకడంతో బాగా గాయం అయింది ఈ విషయం పోలీసులకు తెలియడంతో వెంటనే స్పందించి బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు వారు విజయనగరం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు ఎస్సై వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అని తెలిపారు.

## క్రిందన కార్యాలయం.. మీదన వ్యభిచారం..

### నువ్వా మాకు నీతులు చెప్పేది.. వైఎస్సార్సీపి నాయకులు హెచ్చరిక..



చీపురుపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

జనసేన పార్టీ కార్యాలయాన్ని కేంద్ర నడుపుతూ నీ సొంత లాడ్జిలో వ్యభిచారాలు చేస్తున్న నువ్వు మా పార్టీ నాయకుల కోసం విమర్శించే హక్కు లేదంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనసేన ఇంచార్జి మిషన్ రి శ్రీనివాస్ కోసం ఆరోపణ చేశారు. సోమవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.జనసేన నాయకుడు విసినిగిరి శ్రీనివాసరావు నోరు అదుపులో పెట్టుకోవాలని చీపురుపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు హెచ్చరించారు. వారు మాట్లాడుతూ చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విసనగిరి శ్రీనివాసరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితె మంచిదని అన్నారు. మా నాయకులు కోసం విసినిగిరి ఒళ్ళు బలుపు ఎక్కి మాట్లాడుతున్నారని ఎంపీటీసీ ప్రతినిధులు, వార్డు మెంబెర్స్ వైస్సార్సీపీ నాయకులు కోసిరెడ్డి రమణ, గవిడి సురేష్, తలచిట్ల రాము, బూరడ మహేష్, మీసాల సీతారాం,, కంచుపల్లి అశోక్, నాగచైతన్య, వెంకీ తదితరులు విసినిగిరి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇష్టం వచ్చి నట్టు తప్పుడు మాటలు, వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే విసినిగిరి స్థాయి పెరిగిపోదు అన్నారు. విసినిగిరి ఏమిటో, అతని స్థాయి ఏమిటో ప్రజలఅందరికి తెలుసు అన్నారు. నియోజకవర్గంలో కాదు, గ్రామంలో కాదు కనీసం నీ వార్డులో వార్డు మెంబెర్‌గా గెలవలేని విసినిగిరికి మా నాయకులపై విమర్శలు చేసే స్థాయి లేదన్నారు. మా నాయకుల వ్యక్తిగత విషయాలు మాట్లాడితే నీ వ్యక్తిగత విషయాలు ప్రజలు అందరికి తెలియజేస్తాం అన్నారు. నువ్వు నడుపుతున్న సొంత లాడ్జి క్రింద జనసేన పార్టీ ఆఫీసు పైన లాడ్జ్‌లో రోజుకి ముగ్గురు నుండి నలుగురు అమ్మాయిలను తెప్పించి వ్యభిచారం చేయిస్తూ డబ్బులు సంపాదించి కారులో తిరుగుతున్నావు విసిగిరిపై పలు ఆరోపణలు చేశారు. పోలీసులు ఏరోజు రైడ్ చేసిన సాక్షాధారాలతో దొరికిపోతావు అలాగే గతంలో నువ్వు ఎందరో అమ్మాయిలు పెళ్లి అయిన స్త్రీలను జీవితాలు మోసం చేశావు గతంలో ఒక అమ్మాయి చీపురుపల్లి పోలీసుస్టేషన్‌లో కంప్లంట్ ఇవ్వడం జరిగింది అన్నారు. మా నాయకులు పెద్ద మనుషులు సమక్షంలో నువ్వు నీ భార్య ఆ అమ్మాయి కాళ్లు మీద పడి క్షమాపణ అడిగిన విషయం మర్చిపోయావా అని గుర్తు చేశారు. పెద్ద మనుషులు పోలీసులు సమక్షంలో పోలీస్ స్టేషన్లో రాజి చేయడం జరిగింది అన్న విషయం మర్చిపోయావా నువ్వు అని హెచ్చరించారు. ఎంపీటీసీ ప్రతినిధి కోసిరెడ్డి రమణ,స్కూల్ చైర్మన్ గవిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి 'కొండపల్లి' పరామర్శ

గజపతినగరం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ టిడిపి నేత మెట్ట సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం టిడిపి నేత సత్యనారాయణ పెద్ద కుమార్తె ప్రశాంతి అకాల మరణం చెందారు. ఆ సమయంలో అందుబాటులో లేని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం ఆయన ఇంటికి నేరుగా వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మక్కువ శ్రీధర్, నాయకులు ఉన్నారు. ఆ కాలనీవాసులు రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## అంబేద్కర్ ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది : మాజీ ఎంపీ బెల్లాన



చీపురుపల్లి ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యుడు బెల్లం చంద్రశేఖర్ అన్నారు. స్థానిక లావేరు రోడ్డు నందు గల డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జయం సందర్భంగా సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహంనకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు, విజయనగరం పార్లమెంట్ మాజీ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), ఎంపీపీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సిపి కార్యదర్శి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివానాయుడు, వైస్సార్సిపి చీపురుపల్లి మండల అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళ గిరి సుధారాణి శ్రీనివాస్, నియోజకవర్గం వైస్సార్సిపి యువజన అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణతో కలిసి అంబే ద్కర్ విగ్రహం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీటీసీ గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, వార్డ్ మెంబెర్స్ పాంద్రంకి వాసు, గవిడి సురేష్, అద్దురి కృష్ణ, డి.రాము, ప్రభాత్ కుమార్, అస్సాం కృష్ణ, డబ్బాడ ఆనంద్, దన్నాన కన్నయ్య, ఆర్. కనకరాజు, పి.గణేష్, వెంకీ, నాగచైతన్య, వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్యే బొత్స

గజపతినగరం, ఏప్రిల్ 14,ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైకాపా నేత, తాజా మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. డా.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అప్పల నరసయ్య మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, అప్పుడే ఆయనకు ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్‌బీ రేగ సురేష్, గేదెల ఈశ్వరరావుబీ కామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ వ్యక్తి కాదు ఒక శక్తి : ఆర్టీసీ జోనల్ చైర్మన్



శృంగవరపుకోట, ఏప్రిల్ 14,ప్రభాతవార్త

భారత దేశ రాజ్యాంగ నిర్మాత,భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ వ్యక్తి కాదని ఒక శక్తిని ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొర తెలిపారు. సోమవారం ఎస్.కోట ఆర్టీసీ డిపోలో భారత దేశ రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు డిపో మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను దొర పాల్గొన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.అలాగే ఆయన మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో డిపో డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలి

గుర్ల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పిటిసి సీర అప్పలనాయుడు పేర్కొన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకుని సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.దేశసంపద, విజ్ఞానం, సామాజిక న్యాయం, అందరికీ సమానంగా అందాలని అంబేద్కర్ ఆశయమన్నారు.కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందాలనే ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అంబేద్కర్ను తలచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతరావు,మాజీ డిఎల్డిఏ చైర్మన్ బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన అన్ని పార్టీల నాయకులు ప్రజలు



లక్కవరపుకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలములో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బాబా సాహెబ్ జయంతి వేడుకలు దళిత సంగాలు వివిధ రాజకీయ నాయకుల ఆధ్వర్యములో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో గల అంబెద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గల అంబెద్కర్ విగ్రహానికి సర్పంచ్ కెఋ పార్వతి అచ్చరావుల ఆధ్వర్యంలో దళిత సంగం సభ్యులు గిరడ వెంకటరావు పెద్ద సురిదేముడు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జై భీం నినాదాలు చేశారు సిపిఎం పార్టీ నాయకులూ గాడి అప్పారావు తర్ణి వెంకటరమణ తదితరులు నివాళులు అర్పించారు.

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు రెండువాహనాలు సీజ్



లక్కవరపుకోట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలములోని భీమాలి గ్రామం గుండా అలమండ సంత నుంచి పశువుల అక్రమ రవాణా చేస్తున్న రెండు వాహనాలను అడ్డుకుని 12 పశువుల్ని ఎల్ కోట ఎస్ ఐ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు నిబంధనలకు విరుద్ధంగా వాహనం లో అధిక పశువులను 3 కంటే ఎక్కువ తరలిస్తున్నారు అలాగే పశువులకు నీరు దాన ఏర్పాటు చేయకుండా ఒకదానిపైకి ఒకటి పడిపోయేలా హింసిస్తు పితాపురం వరకు తరలించడానికి ప్రయస్నిస్తున్నారని వీటన్నిటిని పరిగనలోకి తీసుకుని కేసు నమోదు చేసి ఎల్ కోట వెటర్నరీ డాక్టర్ వద్ద వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షన కేంద్రానికి పంపించామని ఎస్ ఐ తెలిపారు అయితే వాస్తవానికి వాటిని ఎక్కడికి పంపించారు అనేది తెలుపలేదు ఏవైతే వాహనాల్లో నిబంధనలకు విరుద్ధంగా 6 పశువుల్ని ఒకే బోలెరా లో తీసుకు వచ్చారో అదే బొలెరా వాహనాల్లో మళ్లి 6 పశువుల్ని ఒక్కో బండిలో ఎక్కించి తీసుకు వెళ్లడం జరిగింది పశువుల్ని పట్టు కున్న పోలీసులు వాటిని సురక్షితంగా పంపేలా చర్యలు తీసుకోక పోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి .వీటిని కబేళాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

## నెల్లిమర్లలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నెల్లిమర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్ అన్నారు. నెల్లిమర్లలో పలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎయిమ్ సంస్థ జిల్లా కన్వీనర్ బి.వి.రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎస్ఐ బి.గణేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర పంచాయితీ వైస్ చైర్మన్ లు సముద్రపు రామారావు కారుకొండ కృష్ణ,వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,పార్టీ నాయకులు కర్రోతు రమణ, రేవల్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. నగర పంచాయితీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ కృష్ణ,కౌన్సిలర్లు,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జనా ప్రసాద్, ఎం.ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు మైపాడ ప్రసాద్‌రావు, నియోజక వర్గ నాయకుడు బూర్లె శ్రీధర్ పాల్గొని విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. సెంచూ రియన్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ సన్నిడియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర ఆర్ఎస్ వర్మ, ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డాక్టర్ సతీష్,డాక్టర్ అనిల్‌కుమార్,డాక్టర్ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు.

## అప్రమత్తతే అగ్ని ప్రమాదాలకు అడ్డుకట్ట

### - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు



రణస్థలం, ఏప్రిల్ 14(ప్రభాతవార్త)

అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండటమే పరిష్కారమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ జె మోహనరావు అన్నారు. జాతీయ అగ్ని మాపక వార్సోవాల్లో భాగంగా సోమవారం రణ స్థలం అగ్నిమాపక కేంద్రంలో వారు అగ్ని మాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరుగకుండా ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాధారణ రోజుల కన్నా వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంబవించి భారీ ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా సంబవిస్తుందన్నారు. ఈ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రజలను అప్రమత్తం చేయడానికే ప్రతీఏటా ఏప్రిల్ 14నుంచి 20వరకు వారం రోజులు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోంద న్నారు. రణస్థలం ఫైర్ ఆఫీసర్ పైల అశోక్ మాట్లాడుతూ ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించేలా కరపత్రాల పంపిణీ, ర్యాలీలు, ప్రధాన కూడళ్లల్లో విద్యా సంస్థల్లో, పరిశ్రమల్లో మాక్‌డ్రిల్ నిర్వహణతో అన్ని వర్గాల వారిలో చైతన్యం తీసుకొస్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎన్ఇఆర్ అగ్నిమాపక వాహనాన్ని నడపగా దానికి జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెఆర్ పురం ఎస్ఐ చిరంజీవి, కూటమి నాయకులు, పలు పరిశ్రమల ప్రతినిధులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జెఆర్‌పురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రణస్థలం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం జెఆర్‌పురంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళర్పిం చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. ఎపి దళిత మహాసభ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఎపి దళిత మహాసభ రణస్థలం మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు టొంపల సూరప్పడు, దుక్క ఆదినారాయణ, పల్ల నీలయ్య, కుప్పిలి పైడిరాజు, దత్తి గోవింద, లండ చిన్నబాబు, బోనెల పరుశరాం, లింగాల రమణ, మామిడి జగదీష్, నేతల పెంటయ్య, సోమాదుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్సీ నర్తు రామారావు



కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అంటూ ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు జెడ్పీ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, ఎంపీపీ కడియాల పద్మప్రకాష్, సర్పంచ్‌లు పూడి లక్ష్మణరావు, బెందాళం శ్రీరాంప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిషత్ కార్యాలయం, బొరివంకలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహానికి ప్రతినిధులందరూ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరభద్రస్వామి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, దుద్ది విజయ్‌లతో పాటు గ్రామపెద్దలు, అధికారులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్



కంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల కోసం పాటుపడిన వ్యక్తి, ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు చోట్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విజయ సాయిరాజ్, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎస్సీ సంఘం నాయకుడు నూతలపాటి బాబూరావు ఘన నివాళులు అర్పించారు. సచివాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ నాయకులు స్థానిక సర్పంచ్ లండ లక్ష్మి, లోకు, మాజీ ఎంపీటీసీ లండ కృష్ణ మాదిగ, బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, కొల్లి ఈశ్వరరావు, మద్దెల కేశవరావు, ఎంఎం పట్నాయక్, పాండవ చంద్రశేఖరం ఘన నివాళులు అర్పించారు. బూరగాం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ ప్రతినిధి బొద్దు అప్పారావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎంపీడీఓ వి.తిరుమలరావు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## అడవి కొత్తూరు యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



కొత్తూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అజ్ఞానం అనే చీకట్లను చీల్చి విజ్ఞానం అనే వెలుగును ప్రసాదించిన భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం మెట్టూరులో అడవి కొత్తూరు గ్రామ యువత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలంటే అంబేద్కర్ సాధించిన విజ్ఞానం భవిష్యత్ తరాలకు అందించాలంటే విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలలో భాగంగా విద్యార్థు తరగతులలో తప్పకుండా అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చే విధంగా అందరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం జైభీమ్ జైభీమ్ జోహార్ అంబేద్కర్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో మురపాక రామరాజు, మురపాక శంకరరావు, మురపాక సీతారాం, గుంట సుధాకర్, మురపాక కళ్యాణ్, మురపాక దుర్గా, చుక్క బెనర్జి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి



సీతంపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ రూపకర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అకౌంట్స్ అధికారి సునీల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సేవలను స్మరిస్తూ స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. అదే విధంగా మల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పాలకనారాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అసిస్టెంట్ ఏఓ విజయకుమారి, ఏఎంఓ కోటిబాబు, త్రినాధరావు, నాగరాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ రచయిత, నిమ్న జాతుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.హేమసుందరరాజు, కాళ్ల గణపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి సభ్యులు బి.జడ్డెన్న, డి.సింహాచలం, ఎస్.సంజీవరావు, కె.మల్లేసు, కాళ్ల సంజీవరావు, సిమ్మయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే టీడీపీ నాయకులు కింజరాపు హరిప్రసాద్, తర్ర రామకృష్ణ, బాడాన రమణమ్మ, సురేష్, బోర అప్పారావులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాగా మండలం అక్కయ్యవలస గ్రామంలో మాజీ సైనికుడు తిమడాన లచ్చుమయ్య, గ్రామపెద్దలు గంగులు, కుమార్, తూలుగు సూర్యనారాయణ, లక్ష్మణరావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి విద్యార్థులకు నోట్ బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు.

## బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### -ప్రపంచ మేధావిగా గుర్తింపు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరాజ్యాంగాన్ని రచించడంతో నేటి సమాజంలో అందరికీ సమన్యాయం దక్కుతుందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వారి జీవన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. చిన్నతనంలోనే కుల వివక్ష, అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని ఉన్నత విద్య అనే ఆయుధంతో అవమానాలను గెలుపుకు సోపానాలుగా మలచుకుని ప్రపంచ మేధావిగా ఖ్యాతి గడించారన్నారు. ఒక ప్రముఖ న్యాయవాది, ఆర్థికవేత్త, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, అన్నిటికీ మించి భారత రాజ్యాంగ రూపకర్త, అన్ని రంగాల్లో గొప్ప విజయాన్ని సాధించిన మహనీయుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మన రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ, భంగం వాటిల్లకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని సూచించారు. ప్రపంచ మేధావుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. బి.ఆర్.అంబేద్కర్ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, భారతదేశ ఉనికి ఉన్నంత వరకు ఆయన రాసిన రాజ్యాంగం అమలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, టీడీపీ జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్ తోట రాము, టీడీపీ మండల అధ్యక్షులు నూక రాజు, టీడీపీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, ఎండ అప్పలనాయుడు, రెడ్డి రాంబాబు, తమ్మినేని అమర్నాథ్, కూన ఆంజనేయులు, గురుగుబెల్లి నాగేశ్వర రావు, ఎన్ని శ్రీదేవి, జనసేన నాయకులు వీరగొట్టం బాలమురళి, పైడి మురళీమోహన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్లు, టీడీపీ కార్యకర్తలు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జ్ఞానభారతి స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ఏఓ సయ్యద్ సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్ తదితరులు పాల్గొన్నారు. 23వ వార్డు బెల్లుపడ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చల్ల దేవరాజు, బాగ మోహనరావు, బాగ జయపతి, ఉంద్ర దేవరాజ్, శ్యామసుందర్, గువ్వాడ ప్రదీప్‌కుమార్, దిలీప్, కృష్ణారావు, జగ్గారావు, లోహిదాసు, లండ శేఖర్, బచ్చు జగన్, చుక్క లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రం కత్తెరవీధిలో చల్ల దేవరాజు తల్లిదండ్రులు దివంగత చల్ల పాపమ్మ, చల్ల పాపయ్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి కూడా నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈదుపురంలో అంబేద్కర్ విగ్రహానికి అంగీర్ బెహరా, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తమల వాణి తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ మరియు డిగ్రీ కళాశాల ఆవరణలో శాసనాం హైస్కూల్‌లో ఎంపీపీ బోర పుష్ప, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, పాతిర్ల రాజశేఖర్, దువ్వు వివేకానంద, దుక్క ధనలక్ష్మి, తదితరులు నివాళులు అర్పించారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఎంపాల్ సంతోష్‌కుమార్ రథో, రమేష్, మద్ది రాజు, తదితరులు పాల్గొన్నారు. బెల్లుపడ త్రినాథపేట దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దడ్డ గిరీష్, కిరణ్, శేఖర్, తరణి, శ్రీరాములు, కృష్ణవేణి, ప్రభ, లక్ష్మి, నీలమ్మ, ఆదిలక్ష్మి, పుణ్యావతి, తులసమ్మ, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవస్‌పేట ఫైర్‌స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎ.ప్రశాంత్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగం గా స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో పేరెడ్ నిర్వహించారు. అగ్నిమాపక శాఖలో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఆర్.సూర్యారావు, నీలాచలం, కామరాజు, డి.ప్రసాద్, ఎస్.రవిశంకర్, పి.శ్రీనివాస్, వై.ఈశ్వరరావు, జ్ఞానభారతి సెక్రటరీ జోహార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొణ సంక్రమణం వేడుకలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మేష సంక్రమణం సందర్భంగా ఆంధ్రా ఒరిస్సా ఉత్కళాంధ్రుల సాంప్రదాయంగా పొణ సంక్రమణంగా పిలుస్తారు. పొణ అనగా పానకం అని అర్థం. బెల్లుపడ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, పార్వతీశం, అయ్యప్ప, మణి, రుషి, భాగి, రవి, జి.సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ పని చేయాలి : వైసీపీ ఇన్‌చార్జ్ తిలక్

నందిగాం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగాం మండల కాంప్లెక్స్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తి, మండల పార్టీ అధ్యక్షులు తమిరి పాల్గునరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, ఆర్.కూర్మారావు, పోలాకి మోహనరావు, లునిపల్లి ధనరాజ్, నందిగాం శ్యామసుందర రావు, కూర్మాన ఉత్తంకుమార్, కనితి గిరిబాబు, కవిటి ఎర్రన్న, సంభాన దానయ్య, నందిగాం మహేష్, జోగారావు, బాబ్జి, ధనరాజ్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన ఆధ్యాత్మిక చింతన

కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మేష సంక్రమణం పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరిసింది. మండల కేంద్రంలో గల శ్రీచింతామణి దేవస్థానం నందు ఉషోదయ యువజన సంఘం, గ్రామప్రజలు సహకారంతో శ్రీకాళీమాత దేవాల యం వద్ద అగ్నికుల క్షత్రియ యువజన సంఘం ఆధ్వర్యంలో మేష సంక్రమణ కుంకుమపూజలు వేద పండితులు మంత్రోచ్చరణలతో నిర్వహించారు. అలానే కవిటి అగ్నికుల క్షత్రియ భవనంలో శ్రీఅయ్యప్పస్వామి జయంతి వేడుకలు గురుస్వాములు కర్రి రామారావు, ఆరంగి మధు, జ్ఞానానంద్‌లు అయ్యప్ప పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రధాన పూజా కార్యక్రమంలో ఆరంగి అనిల్ దంపతులు, తెప్పల నవీన్ అంజలి దంపతులు, బార్ల రాకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీ చైర్మన్ పిరియా విజయసాయిరాజ్, ఎంపీపీ కడియాల పద్మప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావుతో పాటు ఉషోదయ యువజన సంఘం ప్రతినిధులు, అగ్నికుల క్షత్రియ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఘనంగా అయ్యప్ప వార్షికోత్సవ వేడుకలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

స్థానిక అయ్యప్పస్వామి ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గురుస్వాములు తంగుడు కృష్ణస్వామి, దూపాన వెంకటరమణస్వామి, ఆలయ పురోహితులు సుసరాపు కృష్ణస్వామి ఆధ్వర్యంలో దీక్షాస్వాములు వేకువ జాము నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి వేలాది మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పడిపూజ కార్యక్రమం, అనంతరం ద్వారపూడి అయ్యప్ప ఆలయంకు వెళ్లేందుకు పయనమయ్యారు.

## ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త




సోమవారం మేష సంక్రమణం సందర్భంగా కవిటి మండల కేంద్రంలో గల శ్రీచింతామణి అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ మరియు ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీదేవి కుంకుమపూజా కార్యక్రమం చేపట్టడమైంది. అందులో భాగంగా ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విచ్చేసిన భక్తులు సుమారు 3000మందికి చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ సరఫరా కార్యక్రమాన్ని చేపట్టడమైంది. ఈ కార్యక్రమాన్ని ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రణాళికతో సభ్యులందరు సహకారంతో అధ్యక్షులు పొట్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో చేపట్టడమైంది. అందుకు కమిటీ వారు ఉద్దానం ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ సేవా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఘన సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన ఆలయ కమిటీ మరియు ఉషోదయ యువజన సంఘంకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంతి శ్రీనివాసులు, కార్యదర్శి రెల్ల నితిన్, కోశాధికారి కొండ్రు మురళీ, గౌరవ అధ్యక్షులు యర్ర నరసింహమూర్తి, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.


## పొణ సంక్రమణం పూజలు



కంచిలి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వైశాఖ మాసంలో ఒరియా వారికి పొణ సంక్రమణం చాలా ముఖ్యమైంది. సోమవారం పొణ సంక్రమణం సందర్భంగా స్థానిక కంచమ్మతల్లి అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పానకాలు సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి దేవాలయం ఆవరణలో అధిక సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగిస్తూ అమ్మవారి సేవలో తరించారు.

## చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య



కోటబొమ్మాళి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రం కోటబొమ్మాళిలోని స్టేట్‌బ్యాంకు వెనుక ప్రకాష్‌నగర్ కాలనీ సమీపంలో చెట్టుకు పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన కోరాడ వాసుదేవరావు (58) ఉరి వేసుకుని సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు కోరాడ వాసుదేవరావు ప్రకాష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటూ చిన్న చిన్న వంట పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతుడుకు కుమారుడు పవన్ ఉన్నాడు. సమాచారం తెలుసు కున్న స్థానిక ఎస్సై వి.సత్యనారాయణ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరు కుని మృతుడు కుమారుడుకు సమాచారం అందజేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో యువత నడవాలి



మెళియాపుట్టి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగించే దిశగా ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని పలువురు పెద్దలు అన్నారు. హీరాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం వారి గ్రామంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని, రాజ్యాంగంలో రూపొందించిన చట్టాలు, హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

జలుమూరు/నరసన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



విద్యావేత్త, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట, కాలేజీ రోడ్డు దగ్గరలో సోమవారం ఏపీ యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ కోరాడ వైకుంఠరావు అంబేద్కర్ విగ్రహానికి పూలదండలతో ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల గౌరవ అధ్యక్షులు ఎ.ఆర్.ఆర్ భూషణరావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కుంచి ఆదినారాయణ, కోశాధికారి పూతి కృష్ణారావు, తిరుమలరావు ఘన నివాళులు అర్పించారు. జలుమూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవంలో స్థానిక ఎమ్మార్వో జె.రామారావు అధ్యక్షతన సోమవారం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్‌కుమార్, విఆర్వో రామాఉ, బలగ అర్జున్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. నరసన్నపేట నేచర్ సేవ్ సొసైటీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సొసైటీ అధ్యక్షులు లుకలాపు రంజిత్‌కుమార్ మరియు సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కోరుకొండ శాంతారావు, రుక్కు శ్రీరామ్మూర్తి, ఎన్ని శ్రీధర్, మల్లేసు, కోరుకొండ మోహన్, వెలమల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

సంతకవిటి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండలంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా పోతుల జగ్గయ్యపేట గ్రామంలో తూర్పు కార్పోరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయించడం జరిగింది. ఆయనకు ఘన నివాళులు అర్పించారు. భారత సమాజానికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికి ఆదర్శమైనదిగా నిలిచి పోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యాంగం వీక్షించడంలో అంబేద్కర్ కృషి అమోఘం. ఆయన దేశానికి అందించిన సేవలు నిరూపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమానికి లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తుందని కోళ్ల అప్పలనాయుడు చెప్పారు. దళిత సంఘ నాయకులు జరజాన సింహాచలం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

15 -4pg9Cheli.qxd:15 -4pg9Cheli.qxd 1/1/02 7:05 AM Page 1



# మొటిమల సమస్యలకు గ్రీన్ టీ

**ఎంత అందమైన ముఖమైనా మొటిమలతో ఆ అందం మారిపోతుంది. బుగ్గలపై, చుబుకంపై వచ్చే మొటిమలు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అయితే కొన్ని ప్రక్రియలతో వాటిని తొలగించుకోవచ్చు. చర్మ ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం పైన కూడా ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా ఈ ప్రభావం ముఖం పైన ఎక్కువగా ఉం టుందం టున్నారు నిపుణులు. దీనికి ఉదా హరణే మొటి మల సమస్య.**



ఎం త అం దమైన ముఖా నికైనా వన్నె తగ్గించే సమస్య ఇది. అం దుకే వీటిని తగ్గిం చేందుకు ఇమె గా ఫ్యాటీ ఆమ్లాలు. ము ఖంపై మొటి మలు రావడానికి కారణమయ్యే సి బమ్ ఉత్పత్తిని అరికట్టే సామర్థం ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాల్లో ఉంది. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికే కాదు, మొటిమలను తగ్గించడంలోనూ ఈ ఆమ్లాలు సమర్థంగా పని చేస్తాయి. చేపలు, ఆకుకూరలు, వాల్‌నట్స్, బీన్స్, గుడ్లు, అవిసె గింజల్లో ఇవి పుష్కలంగా లభిస్తాయి. అందుకే వీటిని మధ్యాహ్నం లేదా రాత్రిపూట ఆహారంలో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

గ్రీన్ టీతో చర్మానికి ఎంతో మేలు కలుగుతుందని చాలాసార్లు వినే ఉంటాం. చర్మ కాంతిని మెరుపరచడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. అయితే కేవలం సౌందర్యానికే కాదు, చర్మ ఆరోగ్యానికి కూడా గ్రీన్ టీ చక్కటి మందు లాంటిది. మొటిమల సమస్య ఎక్కువగా బాధిస్తున్నవారు రోజూ రెండు కప్పుల గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరంలోని విషపదార్థాలు బయటకు పోయి, మొటిమల సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు. దీనికి యాక్సిడెంట్ లక్షణాలే కారణం. టొమాటోతో..ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ చర్మ సమస్యలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. వీటిని వంటల్లో ఎక్కువగా వాడడం వల్ల మొటిమల సమస్య నుంచి సులభంగా గట్టెక్కవచ్చు. టొమాటోలను సూప్ రూపంలో తీసుకున్నా మంచి ఫలితాన్ని పొందవచ్చు.

సరిపడినన్ని నీళ్ల తాగితే ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలుసు, కానీ ఈ సులభమైన చిట్కాను పాటించే వారు మాత్రం తక్కువే అని చెబుతున్నారు నిపుణులు. అయితే చర్మ ఆరోగ్యాన్ని పరిరక్షి ంచుకోవాలంటే అన్నిటికంటే కీలకమైంది నీరే అందుకే మొటిమల సమస్య దరిచేరకుండా ఉండేందుకు, వచ్చిన సమస్యను తగ్గించుకోవడానికి రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగాలనేది నిపుణుల సలహా. వీటితో పాటు రోజూ ఒక గ్లాసు కొబ్బరినీళ్ల లేదా తాజా కూరగాయల రసం తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. •

## అక్షయ తృతీయ

హిందూ సాంప్రదాయంలో సంవత్సరంలోని 12 నెలల్లో అమావాస్య నుంచి పౌర్ణమి వరకు గల తిథులు విశిష్ట దినాలుగా సంతరించుకున్నాయి. అమావాస్య దీపావళికి, పాడ్యమి పోలి పాడ్యమిగా తృతీయ లేక తదియ అక్షయ తదియగా, చవితి గణేశ చవితిగా, పంచమి నాగుల పంచమిగా, షష్టి సుబ్రహ్మణ్య షష్టిగా, సప్తమి రథ సప్తమిగా, అష్టమి శ్రీకృష్ణాష్టమిగా, నవమి మహార్నవమిగా, దశమి విజయదశమిగా, ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశిగా, త్రయోదశి శని త్రయోదశిగా, చతుర్దశి నరక చతుర్దశిగా, పౌర్ణమి కార్తీక పౌర్ణమిగా విశేషతను సంతరించుకున్నాయి. అన్ని జన్మలలోకి ఉత్తమమైనది మానవ జన్మ. దీనిని సద్వినియోగం చేసుకుని అనంతమైన పుణ్యఫలాలు అందుకోవాలని అందరూ ఆకాంక్షిస్తారు. అక్షయ అంటే తరిగిపోనటువంటిది. నేడు చేసే పుణ్యకార్యాల ఫలం అక్షయం చేస్తూ తరిగిపోకుండా చేయమని చేసే వ్రతమే అక్షయ తృతీయ వ్రతం. ఈ రోజు చేసే దేవతా ప్రీతి కర్మలు, జపదాన, హోమాలు క్షయం కానంత మంచి ఫలితాన్నిస్తాయి. ఈ రోజు చేసే దానాలు అనుష్టాపరులకు, యోగ్యులకు చేసినట్లయితే శ్రీమహావిష్ణువు సంతృప్తి చెందుతాడని శాస్త్ర వచనం. మనలో జీవుడు మరొక శరీరంలో ప్రవేశించిన తరువాత కూడా అన్న సంకల్ప సహిత సముద్ర స్నానం విశేష ఫలితాన్నిస్తుంది.

నక్త వ్రతం, ఏక భుక్తం విశేషం. ఈ రోజు పరశురామ జయంతిగా కూడా కొలుస్తారు. క్లిష్ట సమస్యలకు పరిష్కారం కావాలనుకునేవారు ఈ రోజు నుంచి మండల కాలం పారాయణ చేసినట్లయితే అద్భుత ఫలితాలు కలుగుతాయి. రోజంతా ఉపవసించి రాత్రి సమయంలో స్త్రీలు లక్ష్మీదేవిని పూజించి కనకధారా స్తోత్రం, శ్రీసూక్తం, అష్టలక్ష్మీ స్తోత్రం మొదలైనవి పారాయణ చేసినట్లయితే సౌభాగ్యవంతులై, కుటుంబాలు సుఖసంతోషాలతో వర్థిల్లుతాయి. ఈ రోజున నారికేళం, తేనె, చెరకు రసం, గోక్షీరం మొదలైన వాటితో అభిషేకం చేసి వాటిని గృహమంతా చిలకరించినట్లయితే క్షేమంగా జీవించగలుగుతారు. జాతక చక్రంలో పితృదోషం ఉంటే, దాని నివారణకు పరమ పవిత్రమైన పుణ్యదినం అక్షయ తృతీయ. మన కంటికి కనిపించే గ్రహాలు సూర్యుడు, చంద్రుడు. సకల పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలంలో పితృదేవతలను మనం సూర్యభగవానునిలో దర్శించవచ్చు. అక్షయ తృతీయ శుభకాలములో పితృదేవతలను తలచుకుంటూ అన్నం, నెయ్యి, పప్పు కలిపిన చిన్న ముద్దలను ఎండుకొబ్బరిలో నిక్షిప్తం చేసి ఆహుతి చేసినట్లయితే వంశ పారంపర్యంగా శుభఫలితాలు పొందవచ్చునని జ్యోతిష పండితులు చెబుతారు. అక్షల తృతీయ నాడు మహావిష్ణువుకు చందనం సమర్పిస్తే విశ్వమంతా చల్లగా సుభిక్షంగా ఉంటుంది. దేవాలయాలలో ధవళ వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. ధవళ వస్త్రాలతో విగ్రహాలంకారులు చేస్తారు. ఈ రోజు చేసే ఏ దానానికైనా అక్షయ ఫలితం ఉంటుంది. మనం చేసే దాన ఫలితం మన తరువాత తరాలు కూడా అనుభవించవచ్చు అనే నమ్మకం.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

## నీటిలో పెరిగే మొక్కలు



**కాలుష్యాన్ని తగ్గించాలన్నా, ఇంటి అందాన్ని పెంచాలన్నా... మొక్కల్ని మించినవి ఏముంటాయి? అయితే, వీటిలో కొన్నింటిని మట్టిలోనే కాదు... నీళ్లలోనూ పెంచొచ్చు. స్పైడర్ ప్లాంట్ కోలియస్, లక్కీ బాంబూ, ఫిలోడెండ్రాన్, గోల్డెన్ పాథోష్, రబ్బర్ ప్లాంట్, కెలాడియం, ఇంగ్లీషు బలీతోపాటు బెగోనియా, హైసింగ్, మొరానియం వంటి పూల మొక్కల్ని నీళ్లలోనూ పెంచొచ్చు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. నీటిలో మొక్కల్ని పెంచేటప్పుడు ముందుగా... ఏ మొక్క లక్షణం ఏంటో తెలుసుకోవాలి. కొన్ని ప్రత్యక్ష కాంతిని ఇష్టపడితే... మరికొన్ని చీకట్లో ఉన్నా చక్కగా. పెరుగుతాయి. నికి అనుగుణంగా ఏ వాటర్ ప్లాంట్లను పెట్టొచ్చో నిర్ణయించుకోండి.వ ఇత్తడి స్టీలు వంటి లోహపు పాత్రలు కాకుండా.. పారదర్శకంగా ఉండే గాజువాటిని ఎంచుకోవాలి. మట్టిలో పెరిగే మొక్కలతో పోల్చితే ఇవి కొంచెం నెమ్మదిగా ఎదుగుతాయి. కానీ, ఎప్పుడూ పచ్చగా ఉంటాయి. పాత్రల్లోని నీళ్లు దుర్వాసన రాకుండా ఉండటానికి కాస్త బొగ్గు పొడిని చల్లండి.** •

## ఒత్తిడితో అజీర్తి

భారతీయులకు పిండి పదార్థాల పట్ల మక్కువ ఎక్కువ. పప్పు దినుసులు, బియ్యం. మన ప్రధాన ఆహారం. కాబట్టే కడుపు ఉబ్బరం అత్యంత సాధారణమైన ఆరోగ్య సమస్యగా మారిపోయింది. అయితే ఈ సమస్యను పరిష్కరించుకునే మార్గాలు కూడా ఉన్నాయి. పప్పుదినులు, తృణధాన్యాల్లో పిండి పదార్థాలు ఎక్కువ వీటిని పేగులు శోషించుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో పేగులు బ్యాక్టీరియా ఉత్పత్తి అయి కడుపుబ్బరం, త్రేన్పులు వేధిస్తాయి. పేగుల్లోని మంచి, చెడు బ్యాక్టీరియాల్లో హెచ్చుతగ్గులు, సున్నితమైన జీర్ణాశయం, వేగంగా తినడం, ఆహారాన్ని సరిగా నమలకపోవడం, వల్ల పొట్టలో వాయువులు ఉత్పత్తవుతాయి. ఒత్తిడి అజీర్తిని పెంచుతుంది. కడుపులోని కండరాలు బిగుతూగా మారతాయి. వ్యాధి నిరోధకశక్తికి కూడా కుంటుపడుతుంది. పొట్టలో ఆమ్లం ఉత్పత్తి కూడా పెరుగుతుంది. దాంతో అవసరానికి మించి పిండి పదార్థాల మీద యావ పెరగడం, అవి జీర్ణం కాకపోవడం వల్ల కడుపులో వాయువులు ఉత్తత్తి మొదలవడం మొదలవుతుంది. ఇవన్నీ కడుపుబ్బరాని దారి తీస్తాయి. గోరువెచ్చని నీళ్లలో జీలకర్ర, వాము, సోంపు గింజలు నానబెట్టి తాగితే కడుపు ఉబ్బరం తగ్గుతుంది. అలాగే దాల్చిన చెక్క తీసుకుంటే, ఇన్‌ఫ్లమేషన్, రక్తంలో చక్కెర, ట్రైగ్లిజరైడ్స్ తగ్గుతాయి. వాంతులను తగ్గించి, జీర్ణశక్తిని పెంచే గుణం దాల్చిన చెక్కకు ఉంటుంది. వెల్లుల్లి, తోటకూర విత్తనాలు, అరటిపండ్లు వంకాయలు ప్రిబయాటిక్స్‌కు కోవకు చెందుతాయి. గ్రీన్‌టీ, యాపిల్స్‌లో ఉండే పాలిఫినాల్స్ పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతాయి.



కాబట్టి ప్రొబయాటిక్స్, పాలిఫినాల్స్‌ను తీసుకుంటూ ఉండాలి. నెయ్యి, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాబట్టి జీర్ణశక్తిని పెంచుకోవడానికి, కల్తీలేని తాజా నెయ్యి పరిమితంగా తీసుకోవాలి. నూనెలో వేయించే పదార్థాలు పేగుల్లో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచుతాయి. జీర్ణశక్తిని కుంటుపరుస్తాయి. కడుపుబ్బరాన్ని పెంచుతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండలి. గ్లూటెన్, డైరీ , ప్రాసెస్ట్ ఫుడ్స్‌ను తగ్గిస్తే, కడుపుబ్బరం అదుపులోకొస్తుంది. తరచూ యాంటీ బయాటిక్స్ వాడుతూ ఉండడం, సలాడ్స్ తింటూ ఉండడం వల్ల పెగుల్లోనని బాక్టీరియాలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. కాబట్టి వీటికి దూరంగా వుండాలి. •

## మష్రూమ్ మటర్ మసాలా

**కావలసినవి :** పుట్టగొడుగులు అర కిలో, గోధుమపిండి చారెడు, పచ్చిబఠాణీలు 2 కప్పులు, ఉల్లిపాయలు, టొమాటోలు, పచ్చిమిర్చి 4 చొప్పున, కొత్తిమీర తరుగు అరకప్పు, ధనియాల పొడి అల్లం వెల్లుల్లి పేస్టులు 2 చెంచాల చొప్పున, నూనె 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు రుచికి తగిన కారం, పసుపు 1 స్పూను, పచ్చిమిర్చి ఉల్లి, **తయారీ** టొమాటో, పచ్చిమిర్చిలను ముక్కలుగా కోసుకోవాలి. మష్రూమ్ పట్టుకునేలా కలపాలి. వాటిని నీళ్లలో ముంచి మరో పాత్రలోకి తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నూనె కాగనిచ్చి జీలకర్ర, కూరగాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టులను సాగానికి కోసి, గోధుపి పిండివేసి ముక్కలకు వేయించాలి. కాస్త వేగిన తర్వాత.. పుట్టగొడుగులు, ధనియాల పొడి, బస్థిరీ కారం, పసుపు, ఉప్పు, గరంమసాలా, వేసి కలిపి మూత పెట్టాలి. మెత్తగా ఉడికించుకున్నాడు. మెంతి ఆకుల పొడి, కొత్తిమీర తరుగు వేసి ఇంకో నిమిషం ఉంచి దించేస్తే సరి. ఘుమఘుమలాడే మష్రూవ్ మటర్ మసాలా రెడీ. •



### చెలి చిట్కాలు

సగం కోసిన నిమ్మకాయల్ని జిమ్లాక్ కవర్‌లోనో ఎయిర్‌లైట్ కంటైనర్, బీప్ వ్యాక్స్ పేపర్‌లో చుట్టి ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.

# అగ్నిమాపక దళ వారోత్సవాలు ప్రారంభం

## విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తం: డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తు ఉపశమనం సంక్షోభ నిర్వహణలో అగ్నిమాపక సేవల విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తతో ఉంటుందని డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల విభాగం ఆధ్వర్యంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయం నందు అగ్నిమాపక సేవా వారోత్సవాల ప్రారంభ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా విధి నిర్వహణలో అమరుడైన బీహార్ కు చెందిన ఎస్.హెచ్. రవికాంత్ మండల్ కు అధికారులు, సిబ్బంది ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అగ్నిమాపక సేవా వారోత్సవాలను డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీస్ డి. మురళీమోహన్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. మురళీమోహన్ మాట్లాడుతూ అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన విషయమై సమాచారం అందిన క్షణాల్లోనే అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆస్తి నష్ట నివారణకు, ప్రాణ నష్ట నివారణకు మా శ్రాయశక్తులా కృషి చేస్తున్నామని, అలాగే అగ్నికీలలు సమీప ప్రాంతాలకు వ్యాపించకుండ సమర్థవంతంగా అడ్డుకుని పెద్దమొత్తంలో నష్టం జరగకుండ నివారించగలుగుతున్నామన్నారు. విపత్తు, ప్రమాదాల సమయంలో కాకుండ ప్రజల్లో అవగాహన పెంచేందుకు వారోత్సవాలను సద్వినియోగం చేసుకుంటామని, పాఠశాలలు, కాలేజీలు, అపార్ట్ మెంట్లు, వైద్యశాలలు ఇలా ప్రజల వద్దకు తీసుకువెళ్లి వెళ్లి వారికి అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తామన్నారుఅగ్రిమాపక సేవా వారోత్సవాలు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తారని డి. మురళీమోహన్ తెలిపారు. 1944, ఏప్రిల్ 14న పోర్ట్ స్ట్రైకింగ్ అనే షిప్ బాంబే పోర్ట్ లో బ్లాస్ట్ అయిందని, దానిలో ఎంతో మంది సిబ్బంది, ప్రయాణికులు గాయపడ్డారని వివరించారు. ఆ సంఘటన దృష్టిలో పెట్టుకని 1956 నుండి దేశంలో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉన్నాయని, ప్రజలు కూడా వేసవిలో




అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఏడాది కాలంలో 892 రెస్క్యూ కాల్స్, 14223 అగ్నిమాపక కాల్స్ కు హాజరై 1055 మంది ప్రాణాలను రక్షించడం జరిగిందన్నారు. అలాగే అగ్ని ప్రమాదాల నుండి రూ. 935.26 కోట్ల ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. గతేడాది విజయవాడ పట్టణంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంతంలో మట్టి, బురదతో పేరుకుపోయిన 74వేల ఇళ్లు, 325 కిలోమీటర్ల రోడ్లను శుభ్రం చేయడం జరిగిందన్నారు. 55 మీటర్లు,90 మీటర్ల కన్నా ఎత్తులో ఉండే బిల్డింగ్ ల్లో జరిగే ప్రమాదాల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అవసరమైన మూడు ల్యాడర్ వాహనాలు సమకూర్చుకున్నామన్నారు. రాష్ట్రంలో మరో 111 అగ్నిమాపక వాహనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ. 253 కోట్లు విడుదల అయ్యాయన్నారు. ఆ నిధులతో సిబ్బందికి కావలసిన అధునాతనమైన పరికరాల కోనుగోలుకు వినియోగించనున్నామన్నారు. ఈ ఏడాది ఆఖరునాటికి అధునాతన పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో శాలరీ అకౌంట్ కలిగియున్న వారు ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే రూ. కోటి నష్టపరిహారం అందిస్తున్నామని, విధి నిర్వహణ లో కాకుండ ఇతర కారణాలతో మృతిచెందిన వారికి రూ. 15లక్షలు అందిస్తున్నామని వివరించారు.అగ్నిమాపక సేవా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని డి. మురళీమోహన్ తెలిపారు. రెండవ రోజు అనగా 15న ముఖ్యమైన ప్రజా ప్రదేశాలలో అనగా బస్టాండ్, రైల్వే స్టేషన్, మాల్స్, మార్కెట్లు, సినిమా థియేటర్లు, మురికివాడల్లో ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 16న ఎల్ పి జీ భద్రత, నిర్లక్ష్యం, అగ్నిప్రమాదాలు, విద్యుత్ భద్రత మొదలైన వాటిని హైలెట్ చేయడానికి అన్ని నివాస అపార్ట్ మెంట్ లలో అగ్ని నిరోధక తనిఖీలు లేదా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 17న విద్యాసంస్థలు లో అగ్నినిరోధక ఉపన్యాసం, అగ్నిమాపక కసరత్తుల నిర్వహణ చేపట్టనున్నామన్నారు. ఈ నెల 18న పరిశ్రమలు, పెట్రోల్ పంపులు, ఎల్ పి జీ నిల్వ గోడౌన్లు, ఆయిల్ ఇన్ స్టాలేషన్ లలో అగ్నినివారణ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ నెల 19న ఆసుపత్రులలో అగ్ని భద్రతా తనిఖీలు, ప్రథమ చికిత్స అగ్నిమాపక శిక్షణ నిర్వహిస్తామన్నారు. ఇక ఈ నెల 20న సొసైటీలలో వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహిస్తామన్నారు అనంతరం అగ్నిమాపక శాఖ వాహ నాల ర్యాలీని డి. మురళీమోహన్ జెండా ఊపి ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఏడీఎఫ్‌ఎస్ లు టి. ఉదయ్ కుమార్, జి. శ్రీనివాస్, ఆర్. జ్ఞానసుందరం, డిఎఫ్ ఓ ఏవీ శంకర్రావ్ తదితరులు ఉన్నారు.

# వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేలా కూటమి ప్రభుత్వం కుట్ర

## వైసిపి నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై టీడీపీ చేస్తున్న కుట్రలు మరోసారి బయటపడ్డాయని వైఎస్ ఆర్‌సిపి సీనియర్ నేత, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఒక పథకం ప్రకారం వైఎస్ జగన్‌కు హాని తలపెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వైఎస్ జగన్‌పై హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడితో గత టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా భేటీ అవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి ఉనికిని లేకుండా చేయడానికే వెంకటేశ్వర్‌రావును ప్రయోగిస్తున్నారని మండి పడ్డారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్సీపీని టార్గెట్ చేస్తూ కూటమి ప్రభుత్వం విద్వేషపూరిత రాజకీయాలకు తెరలేపుతోంది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను అంతం చేయాలన్న కుట్రకు టీడీపీ పథక రచన చేస్తుందా అనే అనుమానాలు కలుగుతున్నాయని శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2018 అక్టోబర్ 25న అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై శ్రీనివాస్ అనే వ్యక్తి హత్యాయత్నంకు పాల్పడగా ఈ ఘటనను అప్పుడు అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం అవహేళన చేస్తూ మాట్లాడటమే కాకుండా..కేసును నీరుగార్చేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారన్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస్‌ను హత్యాయత్నం జరిగిన సమయంలో ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావు తాజాగా వెళ్లి పరామర్శించడం చూస్తుంటే గతంలో మిస్ చేసుకున్న అవకాశాన్ని ఈసారి పక్కాగా అమలు చేయాలన్న కుట్ర కనిపిస్తోంది. ఏబీవీ ఆలోచనపై అనుమానాలు ఉన్నాయన్నారు. మా అనుమానాలకు బలం చేకూర్చేలా జగన్ పర్యటనల్లో కూటమి సర్కార్ భద్రతను తగ్గించేసింది. గుంటూరు, అనంతపురం పర్యటనల్లో మాజీ ముఖ్యమంత్రికి కనీస భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొన్నారు.

# సీమలో రైలు మార్గం పనులు


## - మరికొన్ని పాక్షికంగా రద్దు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్,గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ రైల్వే భద్రత, సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైలు సర్వీసులను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

రద్దు చేసిన రైళ్లు :- తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 57403పాసింజర్ రైలును ఈ నెల 16నుంచి మే 18వరకు రద్దు చేశారు. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57404పాసింజర్‌ను ఈ నెల 15నుంచి 19వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 16వరకు, కదిరి దేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్‌ను ఈ నెల 15నుంచి మే 17వరకు రద్దు చేశారు. బెంగళూరు-ధర్మవరం-బెంగళూరు మధ్య తిరిగే 06595/96 మెమోపాసింజర్ రైలు సర్వీసులను మే 5నుంచి 17వరకు,గుంతకల్లు నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 77213పాసింజర్ మే 4నుంచి17వరకు, హిందూపురం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 77214పాసింజర్ మే 5 నుంచి 18వరకు,తిరుపతి నుంచి అమరావతి వెళ్లే నెంబర్ 12765ఎక్స్‌ప్రెస్ మే 6,10,13,17వ తేదీల్లో,అమరావతి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12766ఎక్స్‌ప్రెస్ మే 5,8,12,15వ తేదీల్లో రద్దు చేశారు. యశ్వంత్‌పూర్ నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 16571ఎక్స్‌ప్రెస్‌ను మే 12,13,15వ తేదీల్లో, బీదర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 16572ఎక్స్‌ప్రెస్ మే 12,13,14,16తేదీల్లో,యశ్వంత్‌పూర్ నుంచి లాతూర్ వెళ్లే నెంబర్ 16583ఎక్స్‌ప్రెస్‌ను మే 14,16,17వ తేదీల్లో,లాతూర్ నుంచి యశ్వంత్ పూర్ వెళ్లే నెంబర్ 16584ఎక్స్‌ప్రెస్‌ను మే 15న, షోలాపూర్ నుంచి హాసన్ వెళ్లే నెంబర్ 11311ఎక్స్‌ప్రెస్‌ను మే 11నుంచి 16వరకు,హాసన్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 11312ఎక్స్‌ప్రెస్ మే 12 నుంచి 17వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :- నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15నుంచి 16వరకు ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నర్సాపూర్-కదిరిల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలు సర్వీసులను కదిరి-ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు. మచిలీపట్నం నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17215ఎక్స్‌ప్రెస్‌ను మే 1 నుంచి 16వరకు, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216ఎక్స్‌ప్రెస్‌ను మే 2నుంచి 17వరకు మచిలీపట్నం-అనంతపురంల మధ్య మాత్రమే తిరుగుతుంది. ఈ రైలును అనంతపురం,ధర్మవరం మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

# రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 14,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. రైల్వే డివిజనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,డిపిఓహెచ్ ఎల్ఎన్ ప్రసాద్,ఎస్ఆర్‌పి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్‌సి రాహుల్ మీనా,స్థానిక రైల్వే డీజిల్ షెడ్ అంబేద్కర్ పార్కులో జరిగిన కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,సీనియర్ డిఇఇ యల్లయ్య,డిఇఇ ఆర్ నాగేశ్వరరావు,డివిజనల్ సహాయ కార్యదర్శి జిఎస్ కిషోర్ కుమార్,ప్రభుతులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అసమానతలు వీడి మానవత్వం వర్థిల్లడమే అంబేద్కర్ వాదం అని అన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్,డీజిల్ షెడ్ బ్రాంచ్ కమిటీ సభ్యులు తిక్కస్వామి, మల్లికార్జున, నాగేశ్వర నాయక్, నారాయణ,సురేంద్రబాబు, ఆయా కార్మిక సంఘాల ప్రతినిధులు,సీనియర్ సబార్డినేట్లు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమోషనల్ యాక్షన్ ఫిల్మ్ 'అర్జున్ S/O వైజయంతి'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈయాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఆలోచన ఎలా వచ్చింది? కళ్యాణ్ రామ్‌ని ఎలా అప్రోచ్ అయ్యారు?** కళ్యాణ్ రామ్‌తో సినిమా చేయాలని ప్రొడ్యూసర్స్ అనుకున్నారు. అప్పటికే కళ్యాణ్ రామ్ డెవిల్ అమిగోస్ లాంటి ప్రయోగాత్మక చిత్రాలు చేసి ఉన్నారు. ముందుగా మాస్ సినిమా చేద్దామని ఫిక్స్ అయ్యాము. మాస్ జోనర్‌లో హీరో క్యారెక్టర్‌ని తయారు చేశాను. తర్వాత ఒక పవర్ఫుల్ మదర్ క్యారెక్టర్‌ని అనుకున్నాం. ఈ మదర్ వైజయంతి లాంటి పవర్ఫుల్ క్యారెక్టర్ అయితే బాగుంటుందని అనుకున్నాం. ముందు హీరోకి చెప్పాం. ఆయన చేద్దాం అన్నారు కానీ విజయశాంతి ఒప్పుకుంటేనే చేద్దాం అని క్లియర్‌గా చెప్పారు. విజయశాంతికి కథ చెప్పాం. **ఇందులో మెయిన్ కాన్ ఫ్లిక్ట్ ఏమిటి?** హీరో క్యారెక్టర్ అండ్ మదర్ క్యారెక్టర్ ఎవరి ఐడియాలజీలో వాళ్ళు కరెక్ట్ గా ఉంటారు. అక్కడి నుంచే కాన్ ఫ్లిక్ట్ క్రియేట్ అవుతుంది. ఈ రెండు పవర్ ఫుల్ క్యారెక్టర్స్. **మీరు రాజా చెయ్యి వేస్తే సినిమా చేశారు ఆ తర్వాత ఇంత గ్యాప్ రావడానికి కారణం?** కథలు ఒకే అయ్యాయి. ఒక పెద్ద హీరో సినిమాకి అడ్వాన్స్‌లు ఇచ్చి కూడా తర్వాత కొన్ని కారణాల వల్ల ఆగాం. అలాగే యువీ క్రియేషన్ లో ఒక కథ కోసం మూడేళ్ల పాటు కూర్చున్నాం. అది నెక్స్ట్ చేయబోతున్నాం. **సినిమా బిజినెస్ ఎలా ఉంది?** చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ చాలా హ్యాపీగా ఉన్నారు. సినిమాకి చాలా మంచి బజ్ ఉంది. **ఎన్టీఆర్ కళ్యాణ్ అన్న కాలర్‌ఎగరేస్తాడు అని చెప్పారు ఆ నమ్మకం ఎలా వచ్చింది?** ఎన్టీఆర్ సినిమా చూశారు. చూసిన తర్వాత వచ్చిన కాన్ఫిడెన్స్ అది. **సాయి మంజ్రేకర్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఎమోషనల్ యాక్షన్ ఫిలిం ఇది. అలాంటి సీరియస్ ఫిలింలో కాస్త కూల్ బ్రీజా ఉండే క్యారెక్టర్ తనది. తన కరెక్ట్‌కి ఒక ఇంపార్టెన్స్ ఉంది. **ఎన్ని ఫైట్స్ ఉన్నాయి? ఎలా డిజైన్ చేశారు?** విజయశాంతి ఫస్ట్ యాక్షన్ సీక్వెన్స్ పృథ్వీ మాస్టర్ చేశారు. రామకృష్ణ మాస్టారు ఇంటర్వెల్, క్లైమాక్స్ రెండు ఫైట్లు చేశారు.




# 'పాంచ్ మినార్' టీజర్ లాంచ్

యంగ్ ట్యాలెంటెడ్ రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ పాంచ్ మినార్. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్‌ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ మిడిల్ క్లాస్ ఆంథమ్ ఏం బతుకురా నాది సాంగ్ వైరల్ అయ్యింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ మారుతి టీజర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు.



టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. పాంచ్ మినార్ టైటిల్ చాలా బాగుంది. గోవిందరాజు చాలా పాషన్ ఉన్న వ్యక్తి. ఎలాగైనా సాధించాలి నిలబడాలనే కసి పట్టుదలతో ఈ సినిమాని తీశారు. కెమెరా వర్క్ చాలా ప్రామిసింగ్‌గా ఉంది. సినిమాని చాలా రిచ్ గా తీశారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. డెఫినెట్‌గా ఈ సినిమా మంచి విజయాన్ని సాధిస్తుందని నమ్మకం ఉంది. ఈ సినిమాతో రాజ్ తరుణ్‌కి కూడా బెస్ట్ స్టార్ట్ అవుతుందని నమ్ముతున్నాను. టీజర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని నమ్మకం కలిగింది. మంచి సినిమా. డెఫినెట్‌గా ఎంకరేజ్ చేయాలని ఈ వేడుకకు రావడం జరిగింది. ప్రోడక్ట్ చాలా ప్రామిసింగ్‌గా క్వాలిటీగా ఉంది. చిన్న బడ్జెట్‌లో క్వాలిటీ ప్రోడక్ట్ తీయడం అంత ఈజీ కాదు. చాలా కష్టపడాలి. అలాంటి కష్టం ఈ సినిమాకి పడ్డారు. ఇలాంటి మంచి సినిమాలు ఎంకరేజ్ చేయండి. గోవిందరాజు అండ్ టీంని బ్లెస్ చేయండి. అందరికీ థాంక్యూ సో మచ్ అన్నారు. నిర్మాత ఎస్ కే ఎన్ మాట్లాడుతూ, ఈ సినిమా చాలా మంచి విజయాన్ని సాధించి అందరికీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న రామ్‌కి అభినందనలు. శేఖర్ చంద్ర మంచి మ్యూజిక్ ఇచ్చారు. లిరిక్ రైటర్ అనంత శ్రీరామ్ ఇందులో మంచి పాట రాశారు. హీరోయిన్ రాశి సింగ్ తెలుగు నేర్చుకొని చాలా చక్కగా మాట్లడుతున్నారు. ఆమె మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఈ ఈవెంట్ చూస్తుంటే చాలా పాజిటివ్‌గా ఉంది. రాజ్ తరుణ్ టైమింగ్ చాలా బాగుంటుంది. ఈ సినిమాతో స్పాంటేనియస్ స్టార్ రాజ్ తరుణ్ అనే టైటిల్ ఇవ్వాలని నిర్మాతల్ని కోరుతున్నాను. తనది నేచురల్ టైమింగ్. తనకి ఇక్కడి నుంచి అన్ని మంచి శుభాలే జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ, ఈ టీజర్ నాకు చాలా నచ్చింది. రాజ్ తరుణ్ నేను చాలా మంచి ఫ్రెండ్స్. శేఖర్ చంద్ర చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా దర్శకు లకు నిర్మాతలకి నటీనటులందరికీ ఈ సినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ అన్నారు. డార్లింగ్ డార్లింగ్ స్వామి మాట్లాడుతూ, గోవిందరాజు డబ్బులు దగ్గర చాలా స్ట్రిక్ట్. ఈ సినిమాకి అంత డబ్బు పెట్టి తీశారు అంటే డెఫినెట్‌గా సినిమా మంచి లాభాలు చేస్తుందని అర్థం. మా ఎస్ కే ఎన్ విషయం లేనిదే ఏ ఫంక్షన్‌కి రారు. ఆయన ఈ కథ విని వెంటనే రావాలని ఇక్కడికి రావడం జరిగింది. టీజర్ చాలా బాగుంది. ట్రైలర్ చూస్తే డెఫినెట్‌గా సినిమాకు రావాలనిపిస్తుంది. ఈ సినిమా అందరికీ మంచి పేరు తెస్తుంది అన్నారు.

# 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' నుంచి లిరికల్ సాంగ్

రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నసినిమా "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్". ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ అర్జున్ దాస్యన్ నిర్మిస్తున్నారు. "ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్" సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ మూవీ నుంచి ఏదో ఏదో.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఏదో ఏదో.. రిలికల్ సాంగ్‌కు పూర్ణాచారి క్యాచీ లిరిక్స్ అందించగా, సురేష్ బొబ్బిలి బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేశారు. కార్తీక్, హారిణి మంచి ఫీల్‌తో పాడారు. ఏదో ఏదో.. సాంగ్ ఎలా ఉందో చూస్తే...ఏదో ఏదో ఏదో జరిగెనే యెద లోపలా, ఏవో ఏవో కలలు విరిసెనే, నిన్నా మొన్నా లేదే అరె ఏంటిలా, ఉన్నట్టుండి ముంచేశావిలా, మనసే ముసుగులు తీసే, అడుగులు వేసే బయటకు నీతోనే, కలిసే నిమిషం వణికే, పెదవులు పలికే తకధిమి తందానే.. అంటూ ఆకట్టుకునేలా సాగుతుంది పాట. నటీనటులు రాహుల్ విజయ్, నేహా పాండే, అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ, తదితరులు.



# 'దండోరా' సెకండ్ షెడ్యూల్

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం దండోరా. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు. ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, సృజన అడుసుమిల్లి ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ పేరజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియ జేశారు.






# అందరికీ కనెక్ట్ అయ్యే మూవీ 'ఓదెల 2'

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఈ సందర్భంగా మూవీ క్రియేటర్ సంపత్ నంది విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఓదెల 2 ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?** పార్ట్ వన్ చేసినప్పుడు సీక్వెల్ చేయాలనే ఆలోచన లేదు. ఏదైనా అవకాశం ఉంటే చేయొచ్చు కదా అని చివర్లో ఒక లీడ్ ఇచ్చాం. పార్ట్ వన్ తెలుగులో చాలా పెద్ద సక్సెస్ అయింది. ఆహా వారు తమిళ్ రేట్స్ కూడా కొనుక్కున్నారు. దీన్ని హిందీలో రీమేక్ చేయాలనే ప్రతిపాదన వచ్చింది. డైరెక్టర్ అశోక్ ఈ సినిమాకి సీక్వెల్ ఎందుకు రాయకూడదు అని అడిగారు. ఒకసారి భీమ్స్‌తో మ్యూజిక్ సిట్టింగ్స్‌కి వెళ్లాను. అప్పుడు ఆ మ్యూజిక్ సిటింగ్స్ అవ్వలేదు కానీ ఈ సీక్వెల్ ఆలోచన అక్కడే క్రియేట్ అయింది. **తమన్నా నాగసాధు లుక్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేశారు?** మొదట మూడు లుక్స్ ట్రై చేసాం. తమన్నా చాలా ఫెయిర్‌గా ఉంటారు. నాగ సాధులు ఎండల్లో వుంటారు. ఆ స్కిన్ టోన్ వేరుగా ఉంటుంది. ఎన్ని మేకప్‌లు ట్రై చేసిన ఫేక్‌గా అనిపించేది. నాగ సాధువుల్లో ఫారినర్స్ కూడా ఉన్నారు. తమన్నా ఎండల్లో వుంటే పింకిష్‌గా మారతారు. అసలు మేకప్ లేకుండానే చేద్దామని అనుకున్నాం. **ఈ సినిమా గ్రాఫిక్స్ విషయంలో హ్యాపీగా ఉన్నారా?** వెరీ హ్యాపీ. ఇండియన్ సూపర్ స్టార్ సినిమాల్లో ఉండే క్వాలిటీ గ్రాఫిక్స్ ఈ సినిమాలో ఉన్నాయి. దాదాపు 150 మంది విఎఫ్ఎక్స్ నిపుణులు గత ఆరు నెలలుగా ఈ సినిమా కోసం వర్క్ చేస్తున్నారు. **అజినీస్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?** ఈ కథ అనుకున్న వెంటనే ఫైనల్ చేసిన ఫస్ట్ టెక్నీషియన్ అజినిష్. దానికి కారణం కాంతార. ఈ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఈ సినిమాకి బిగ్గెస్ట్ బ్లెస్సింగ్ అజినీస్ మ్యూజిక్.





# ఎంజాయ్‌మెంట్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

వెరీ సక్సెస్ ఫుల్ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, కోలీవుడ్ ఐకాన్ అజిత్ కుమార్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ సంభవం గుడ్ బ్యాడ్ అగ్లీ. టిసిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పించారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి బ్లాక్ బస్టర్ సంభవం సక్సెస్‌ని అందుకొని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ సంభవం సెలబ్రేషన్స్‌లో నిర్మాత నవీన్ యర్నేని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా ఒకమంచి ఎక్స్పీరియన్స్. తెలుగులో చాలా బ్లాక్ బస్టర్ తీసాము. ఈ సినిమాని రోహిణి థియేటర్స్‌లో చూసాము. థియేటర్ ప్యాక్డ్‌గా ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఉత్సాహంతో కేరింతలు కొడుతున్నారు. ఆ విజువల్‌ని మర్చిపోలేను. సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్. ఇదంతా మా హీరో అజిత్ వలన. డైరెక్టర్ అధిక్ అద్భుతమైన సినిమా ఇచ్చాడు. అజిత్ చాలా సింపుల్ పర్సన్. ఆయన మనసుతో మాట్లాడే మనిషి. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. అధిక్ ప్రొడ్యూసర్స్ డైరెక్టర్. ఈ సినిమాని 95 రోజుల్లో పూర్తి చేశాడు. ఇంత గ్రాండ్ స్కేల్ ఉన్న సినిమాని 95 డేస్‌లో కంప్లీట్ చేయడం మామూలు విషయం కాదు. అధిక్ లాంటి డైరెక్టర్స్ ఇండస్ట్రీకి కావాలి. జివి, ప్రియా, కార్తీక్ అందరికీ థాంక్యు. సునీల్‌తో మరిన్ని సినిమాలు చేయాలని ఉంది. ఈ సినిమా రెండు గంటల రోలర్ కోస్టర్ రైడ్. ఎక్కడ ఆగదు. పరిగెడుతూనే ఉంటుంది. తమిళనాడు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, ఓవర్సీస్ అన్నిచోట్ల సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. ఇది ఇక్కడితో ఆగదు. చాలా పెద్ద విజయం సాధించబోతుంది. అజిత్‌కి టీమ్ అందరికీ మరోసారి థాంక్యూ అన్నారు. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమాకి మ్యూజిక్ స్ట్రాంగ్ పిల్లర్. జీవి ప్రకాష్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రియా క్యారెక్టర్ ఆడియన్స్‌ని అలరించింది. కార్తికేయ క్యారెక్టర్ కూడా ఈ సినిమాకి చాలా క్రూషియల్. సునీల్ ఇందులో క్యారెక్టర్ చేయడం నాకు చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. అజిత్ కూడా ఆ క్యారెక్టర్‌ని సునీల్ చేస్తేనే బాగుంటుందని అన్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. డిఓపి అభినందన్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. మైత్రి మూవీ మేకర్స్‌కి థాంక్యూ. వాళ్లు తమిళ్లో చేసిన ఫస్ట్ సినిమా ఇది. నాకు చాలా సపోర్ట్ చేశారు. నవీన్ గారు లాంటి హంబుల్ స్వీట్ ప్రొడ్యూసర్‌ని నేను చూడలేదు. చాలా గొప్పగా చూసుకున్నారు. ఈ సినిమా హ్యూజ్ బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం నవీన్ గారు. మైత్రి మూవీ మేకర్స్ తమిళనాడులో హిస్టరీ క్రియేట్ చేశారు.




# బంగారు బాబు కుమారుడి వివాహం

ఫార్మా రంగానికి చెందిన ఇద్దరు పారిశ్రామిక దిగ్గజాలు వియ్యమందితే ఆ వివాహ మహోత్సవం ఎంత ఘనంగా, ఎంత వైభవోపేతంగా జరుగుతుందో చెప్పటానికి వేదికగా నిలిచింది హైదరాబాదులోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్. వివాహ వేడుకకు సినీ, రాజకీయ, ఫార్మా రంగాలకు చెందిన వేలాది మంది ప్రముఖులు తరలి రావటం వియ్యమందిన ఆ ఇద్దరు ప్రముఖుల పలుకుబడి, ప్రాభవాలకు నిదర్శనంగా నిలుస్తుంది. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్షియర్ ఆర్. సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈవీ రెడ్డి రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి వివాహ మహోత్సవం ప్రపంచ ఫార్మారంగంలో గొప్ప వ్యక్తిగా, శక్తిగా ఎదిగి వేలాది మందికి జీవనోపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం బాలాజీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సీతారామిరెడ్డి రామసీత దంపతుల కుమార్తె శిరీషతో వైభవోపేతంగా జరిగింది. కాగా బంగారు బాబుకు సినిమా రంగంతో ఉన్న విశేష అనుబంధం నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు ఎందరెందరో సినీ ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు శుభాశీస్సులు అందజేశారు. ప్రముఖ నటీనటులు డాక్టర్ మురళీ మోహన్, నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, లేడీ సూపర్ స్టార్ విజయశాంతి, సహజనటి జయసుధ, ప్రముఖ నటులు, నిర్మాత, దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, సాయికుమార్, రఘుబాబు, దాసరి అరుణ కుమార్, తదితరులతోపాటు అగ్రశ్రేణి నిర్మాతలు అల్లు అరవింద్, దిల్‌రాజు, కే.ఎస్.రామారావు, సి.కళ్యాణ్, సునీల్ నారంగ్, జెమినీ కిరణ్, మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, యెర్నేని నవీన్, లగడపాటి శ్రీధర్, డాక్టర్ వెంకటేశ్వరరావు, కే.ఎల్. కుమార్ చౌదరి, కే. అచ్చిరెడ్డి, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వ ప్రసాద్.



# 'మాస్ జాతర' సాంగ్ సూపర్

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక 75వ చిత్రం మాస్ జాతర. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం నుంచి మొదటి గీతంగా ఖితు మేరా లవర్‌ఖిను విడుదల చేశారు. ప్రోమోతోనే అందరి దృష్టిని ఆకర్షించిన తు మేరా లవర్ గీతం కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూశారు. తాజాగా విడుదలైన ఈ పాట, ఒక్కసారి వినగానే శ్రోతలకు అభిమాన గీతం మారిపోతోంది. ధమాకా జోడి రవితేజ శ్రీలీల అందరి అంచనాలను అందుకునేలా, అద్భుతమైన కెమిస్ట్రీతో మరోసారి మ్యాజిక్ చేశారు. ప్రేక్షకులకు వెండితెరపై పూర్తి స్థాయి ట్రీట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ పాటతో చెప్పకనే చెప్పేశారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో తు మేరా లవర్ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. భాస్కరభట్ల సాహిత్యం మాస్ మెచ్చేలా ఉంది. రవితేజ బ్లాక్‌బస్టర్ చిత్రం ఇడియట్‌లోని ఐకానిక్ చార్ట్‌బస్టర్ "చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే" పాటకు ట్రిబ్యూట్‌గా మలిచిన తు మేరా లవర్ అభిమానులకు విందు భోజనంలా ఉంది. దీనిని ఒక ప్రత్యేకమైన సంగీత నివాళిగా మార్చడానికి నిర్మాతలు కృత్రిమ మేధస్సుని ఉపయోగించి దివంగత సంగీత దర్శకుడు చక్రి స్వరాన్ని తిరిగి సృష్టించారు. రవితేజ శైలి ప్రత్యేక డ్యాన్స్ స్టెప్పులు, శ్రీలీల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఈ గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దర్శకుడు భాను బోగవరపు రవితేజ అభిమానులతో పాటు, మాస్ ప్రేక్షకులు మెచ్చే విధంగా మాస్ జాతరను మలుస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు విధు అయ్యన్న తన ప్రభావవంతమైన విజువల్స్‌తో పాటకి తగ్గట్టుగా మాస్ వైబ్‌ను అద్భుతంగా చూపించారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. రవితేజ నుంచి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే విధంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా మాస్ జాతర రూపొందుతోంది. త్వరలోనే ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. తారాగణం: సాంకేతిక బృందం: చిత్రం: మాస్ జాతర తారాగణం: మాస్ మహారాజా రవితేజ, శ్రీలీల, దర్శకత్వం: భాను బోగవరపు నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో కూర్పు: నవీన్ నూలి, ఛాయాగ్రహణం: విధు అయ్యన్న, మాటలు: నందు సవిరిగాన, కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఫణి కె. వర్మ.



15-4pg10exL.qxd:15-4pg10exL.qxd 1/1/02 6:18 AM Page 1



# ఫోర్లు, సిక్సర్లతో సెంచరీలు



క్రిస్ గేల్



బ్రెండన్ మెకల్లమ్



అభిషేక్ శర్మ



రిషబ్ పంత్



యశస్వి జైస్వాల్

## దుమ్ము రేపిన ప్లేయర్స్

## ఐపిఎల్‌లో నయా ట్రెండ్

**న్యూఢిల్లీ:** చాలా మంది బ్యాట్స్‌మెన్ ఫోర్లు, సిక్సులు, సెంచరీలు చేయడం సర్వసాధారణం. కానీ, పలువురు బ్యాట్స్‌మెన్లు ట్రెండ్‌ను మార్చారు. తమ ఇన్నింగ్స్‌లో కేవలం ఫోర్లు సిక్సర్లు అనే కాదు. ఆ ఇన్నింగ్స్‌లో వాళ్లు కొట్టిన సిక్సులు, ఫోర్లు కలిపితే సెంచరీ మార్క్ దాటింది. ఈ విధంగా ఐపిఎల్ 2008 నుంచి ఇప్పటి వరకు కేవలం 8 మంది బ్యాట్స్‌మెన్ మాత్రమే ఈ ఘనతను సాధించగలిగారు. సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన రికార్డు క్రిస్ గేల్ పేరు మీద ఉంది. ఐపిఎల్ 2013లో ఆడిన 175 పరుగుల ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల ద్వారా 156 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో మొత్తం 13 ఫోర్లు, 17 సిక్సర్లు బాదాడు. అంతకు ముందు అతడు 2012లో తన 128 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 106 పరుగులు చేశాడు. అందులో 7 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. అలాగే 2015 లో 115 పరుగులు చేసిన తన ఇన్నింగ్స్‌లో కూడా బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను 7 ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. ఇక ఈ జాబితాలో బ్రెండన్ మెకల్లమ్ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను 2008 ఐపిఎల్‌లో తన 158 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీలు అంటే సిక్సర్లు, ఫోర్ల ద్వారా 118 పరుగులు చేశాడు. కేకేఆర్ తరఫున ఆడుతున్న మెకల్లమ్ ఆర్సీబీతో జరిగిన ఆ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 13 సిక్సర్లు కొట్టాడు. ఇక 2025లో పంజాబ్ కింగ్స్‌పై తుఫాను ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మ, సిక్సర్లు, ఫోర్ల ద్వారా అత్యధిక పరుగులు చేసిన వారిలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతని 141 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 116 పరుగులు చేసి 14 ఫోర్లు, 10 సిక్సర్లు కొట్టాడు. కాగా 2016 ఐపిఎల్‌లో డివిలియర్స్ 129 పరుగుల ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 12 సిక్సర్లు బాదాడు. అలా బౌండరీలతో 112 పరుగులు సాధించాడు. 2015లో 133 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను 19 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. యశస్వి జైస్వాల్ బౌండరీలద్వారా 112 పరుగులుచేశాడు. 2023లో జైస్వాల్ 124 పరుగుల ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. 2008 ఐపిఎల్‌లో సనత్ జయసూర్య 114 పరుగులు చేసినప్పుడు, అతను బౌండరీల ద్వారా 102 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో సనత్ జయసూర్య 9 ఫోర్లు, 11 సిక్సర్లు కొట్టాడు. అలాగే ఐపిఎల్ 2018లో సన్ రైజర్స్‌పై రిషబ్ పంత్ 128 పరుగులు చేసినప్పుడు, ఆ ఇన్నింగ్స్‌లో పంత్ 15 ఫోర్లు, 7 సిక్సర్లు బాదాడు. 2022లో డికాక్ తన 140 పరుగుల ఇన్నింగ్స్‌లో బౌండరీల ద్వారా 100 పరుగులు చేశాడు. అతను తన ఇన్నింగ్స్‌లో 10 సిక్సర్లు, 10 ఫోర్లు కొట్టాడు.



## ఐసిసి మహిళల వన్డేలో..
# కొనసాగుతున్న బంగ్లాదేశ్ జోరు
### ఐర్లాండ్‌పై 2 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో బంగ్లాదేశ్ జట్టు జోరు కొనసాగుతోంది. లాహోర్‌లో జరిగిన పోరులో బంగ్లాదేశ్ జట్టు 2 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 235 పరుగులు భారీ స్కోరు చేసింది. లౌరా డెలానీ (75 బంతుల్లో 63, 6 ఫోర్లు) హాఫ్ సెంచరీ సాధించగా, ఫ్రెండర్‌గాస్ట్ (41), అమీ హంటర్ (33) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రాబియా ఖాన్ 3, ఫహిమా ఖాతూన్ 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ మహిళల జట్టు 48.4 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 240 పరుగులు చేసింది. ఒక దశలో బంగ్లాదేశ్ 94 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే రీతూ మోనీ (61 బంతుల్లో 67 పరుగులు నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్స్, లోయర్ ఆర్డర్ బ్యాటర్ల సహకారంతో బంగ్లాదేశ్‌ను విజయతీరానికి చేర్పించిది. అంతకు ముందు కెప్టెన్ నిగార్ సుల్తానా (68 బంతుల్లో 51, 7 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఐర్లాండ్ బౌలర్లలో ఫ్రెండర్‌గాస్ట్, అర్లీనా కెల్లి చెరో 2 వికెట్లు తీశారు. కాగా ఈ టోర్నీలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 4 పాయింట్లతో పట్టిన అగ్రస్థానానికి చేరింది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 15న స్కాట్లాండ్‌తో బంగ్లాదేశ్ తలపడనుంది.

## స్విమ్మింగ్‌లో 16 యేళ్ల
# వరల్డ్ రికార్డు బ్రేక్



**న్యూఢిల్లీ:**నపురుషుల స్విమ్మింగ్ 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో 16 ఏళ్లుగా ఎవరూ అధిగమించని ప్రపంచ రికార్డు తాజాగా బద్దలైంది. స్విమ్ ఓపెన్ స్టాక్ హోమ్ టోర్నమెంట్‌లో జర్మనీకి చెందిన లుకాస్ మార్టిన్ ఈ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గిన లుకాస్ మార్టిన్ 400 మీటర్లను 3 నిముషాల 39.96 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలో 2009 నుండి పాల్ బీడెర్మన్ (3 నిముషాల 40.07 సెకన్లు) పేరిట ఉన్న ప్రపంచ రికార్డును మార్టిన్ అధిగమించాడు.. 2009లో రోమ్‌లో జరిగిన ప్రపంచ ఛాపియన్‌షిప్‌లో సూపర్ సూట్స్ ధరించి బీడెర్మన్ ఈ రికార్డును నొలకొల్పాడు. ఇక 2010లో ప్రపంచ స్విమిఇ్మంగ్ సమాఖ్య సూపర్ సూట్స్‌ను నిషేధించింది.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..
# భారత్‌కు రజతం



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ఆర్చరీ స్టేజ్-1 టోర్నమెంట్‌లో పురుషుల రికర్వ్ టీమ్ విభాగంలో భారత్ జట్టుకు రజత పతకం లభించింది. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో జరిగిన ఫైనల్లో భారత్‌కు చెందిన బొమ్మదేవర ధీరజ్, అతాను దాస్, తరుణ్ దీప్ రాయ్‌లతో కూడిన భారత్ జట్టు 1-5 సెట్ల తేడాతో లీ జాంగ్‌యువాన్, కావో వెన్‌చావో, వాంగ్ యాన్‌లతో కూడిన చైనా జట్టు చేతిలో ఓటమి చవి చూసింది. తొలి సెట్‌లో రెండు జట్లు 54-54తో సమంగా నిలిచి చెరో పాయింట్ దక్కించుకున్నాయి. రెండో సెట్‌ను చైనా 58-55తో నెగ్గి 3-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మూడో సెట్‌ను చైనా 55-54తో సొంతం చేసుకుని 5-1తో స్వర్ణ పతకాన్ని ఖరారు చేసుకుంది. ఆర్చరీ సీజన్ తొలి టోర్నీలో ఇప్పటి వరకూ భారత్‌కు మూడు పతకాలు లభించాయి.

## ఓపెన్ ఎటిపి ఛాలెంజర్‌లో..
# భారత్ డబుల్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** మెక్సికో సిటీ ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-125 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ డబుల్స్ మూడో ర్యాంకర్ శ్రీరామ్ బాలాజీ జోడీ పోరాటం ముగిసింది. మెక్సికో సిటీలో జరిగిన ఈ టోర్నీ డబుల్స్ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ శ్రీరామ్-మెక్సికో చెందిన మిగెల్ రేయ్ వరేలా ద్వయం 4-6, 5-7తో మెక్సికోకు చెందిన సాంటియాగో గొంజాలెజ్-అమెరికాకు చెందిన ఆస్టిన్ క్రాయిసెక్ జోడీ చేతిలో పరాజయం పాలైంది. 86 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బాలాజీ-వరేలా మూడు ఏస్‌లు సంధించి, ఎనిమిది డబుల్ ఫాల్ట్‌లు చేశారు.. తమ సర్వీస్‌ను మూడు సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశారు. సెమీ ఫైనల్లో ఓడిన శ్రీరామ్-వరేలాలకు 3,470 డాలర్లు (2లక్షల 98 వేల రూపాయలు) ప్రైజ్‌మనీతో పాటు, 45 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

# చైనాలో ఆపిల్ ఉత్పత్తి స్టార్ట్: టిమ్ కుక్

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశీయంగా తయారీ రంగాన్ని వృద్ధి చేయాలనే లక్ష్యంతో టారిఫ్ యుద్ధానికి తెరతీయగా.. పెద్ద కంపెనీలు మాత్రం అది సాధ్యం కాదంటు న్నాయి. అపిల్ సీఈవో టిమ్ కుక్ ఈ విషయాన్నే వెల్లడి స్తున్న ఓ పాత వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన అపిల్ భవిష్యత్తులో కూడా అక్కడ ఉత్పత్తిని కొనసాగి స్తుందని వెల్లడించారు. "చైనా విషయంలో కొంత గందర గోళం ఉంది. దీనిపై కనీసం నా అభిప్రా యం చెబుతాను వినండి. చైనాలో కార్మికులు చౌకగా లభిస్తారు కాబట్టి అందరూ.. అక్కడ ఉత్పత్తి చేపడతారని భావిస్తుంటారు. మరి చైనాలో చాలాఏళ్ల క్రితమే తక్కువ వేతనాలను రద్దు చేశారు. కానీ, అక్కడ అత్యంత నైపుణ్యం ఉన్న కార్మికులు ఒకే ప్రదేశంలో లభించడం మాత్రం కంపెనీలకు ఓ అడ్వాంటేజ్. ఆపిల్ ఉత్పత్తికి అత్యాధునిక పరికరాలు, అత్యంత కచ్చితత్వం అవసరం. పరికరాల వినియోగంలో నిపుణులైన వారి విషయంలో చైనా ముందుంది. ఇక అమెరికాలో టూలింగ్ నిపుణులు మొత్తాన్ని కలిపినా.. ఓ గది కూడా నిండరు. అదే చైనాలో వారిని కలిపితే కొన్ని ఫుట్‌బాల్ గ్రౌండ్లు నిండిపోతాయి" అని వెల్లడించారు. ఈ వీడియోకు నెటిజన్ల నుంచి సానుకూల స్పందనలు వస్తున్నాయి. ఐఫోన్ సహా ఇతర పరికరాల విషయంలో పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి యాపిల్ చైనాలోని తయారీ రంగ నెట్‌వర్క్‌పై ఆధారపడుతోంది. అదే సమయంలో ఇతర మార్కెట్లపై ఆ సంస్థ దృష్టిపెట్టింది. ముఖ్యంగా భారత్‌లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం మెరుగుపడటంతో ఆపిల్ ఇక్కడి ప్లాంట్లను కూడా బలోపేతం చేస్తోంది.



# ఎఫ్‌పిఐలు రూ.31,575 కోట్లు విత్‌డ్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌తో సహా చాలా దేశాలపై అమెరికా విధించిన భారీ సుంకాల కారణంగా విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో ఇప్పటి వరకు భారీ మొతనతంలో నిధులను ఉపసంహరించుకున్నారు. దేశ ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అంతర్జాతీయంగా ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అస్థిరత, పెరుగుతున్న టారిఫ్ ఆందోళన కారణంగా పెట్టుబడిదారుల సెంటిమెంట్ బలహీనంగా ఉందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. డేటా ప్రకారం ఏప్రిల్ 1-11 తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారతీయ ఈక్విటీల నుంచి రూ.31,575 కోట్లను ఉపసంహరించుకున్నాయి. దీంతో 2025లో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐ లు మొత్తం ఔట్‌ఫ్లో రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంది. ప్రస్తుతా నికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌ల ప్రభావం కారణంగా మాత్రమే భారత్ ఈక్విటీల్లో అమ్మకాలు జరుగుతున్నాయి. కీలక భౌగోళిక రాజకీయాల్లో రిస్క్ ఆధారంగా మార్కెట్లు ప్రతిస్పందిస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం నేపథ్యంలో కొంతకాలానికి ఎఫ్‌పిఐలు తిరిగి భారత్‌ను పెట్టుబడులకు ఎంచుకుంటాయని ఇన్వెస్టర్లు తెలిపారు. భారత్‌కు స్వతహాగా ఉన్న స్థానిక డిమాండ్, వాణిజ్యపరమైన నిర్ణయాలు దీర్ఘకాలంలో ఎఫ్‌పిఐలకు భారత్ సరైన ఎంపికగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.





# బెల్జియంలో చోక్సీ అరెస్ట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కాగా ఛోక్సీని అరెస్టు చేయగా, ప్రస్తుతం అతడు జైల్లోనే కొనసాగుతున్నాడు. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు చోక్సీ అప్పగింతకు బెల్జియం ప్రభుత్వాన్ని కోరినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13,500 కోట్లకు పైగా మోసం చేశారని అభియోగాలున్నాయి. 2018లో ఆరోపణలు వెలువడిన అనంతరం అనంతరం చోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోడీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) విదేశాలకు పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం పొందగా, నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. వీరిని ఇండియాకు రప్పించేందుకు భారత ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఇటీవల ఇండియా పర్యటన కోసం ఆంటిగ్వాబార్బుడా విదేశాంగ మంత్రి ఈపీ ఛెత్ గ్రీన్ వచ్చారు. మెహుల్ చోక్సీ ప్రస్తుతం తమ దేశంలో లేరని, వైద్యం కోసం విదేశాలకు వెళ్లినట్లు తెలిసిందని చెప్పారు. అయితే ఛోక్సీ తమ దేశ పౌరుడేనని, ఆయన్ను అప్పగించే విషయంలో ఇరుదేశాలు కలిసి పనిచేస్తు న్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకు న్నాడని గతనెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది. ఆ దేశ జాతీయురాలైన తన భార్య ప్రీతి చోక్సీ సాయంతో 2023 నవంబరులో అతడు ఎఫ్ రెసిడెన్సీ కార్డ్ పొందినట్లు సమాచారం. అయితే ఈ కార్డు ద్వారా కొన్ని షరతుల కింద జీవిత భాగస్వామితో కలిసి బెల్జియంలో చట్టబద్ధంగా ఉండొచ్చు. దీనికోసం ఛోక్సీ తప్పుడు పత్రాలు ఉపయోగించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక, చోక్సీ ఇప్పటికీ భారత పౌరసత్వాన్ని వదులుకోలేదు. ఇదిలా ఉండగా ఈ కేసులో మరో నిందితుడు నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పై పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్కామ్ విజిల్ బ్లోవర్ హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశానికే ఛోక్సీ వల్ల మోసపోయిన వారందరికీ ఇది శుభవార్త. వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి తీసుకొచ్చి, దోచుకున్న డబ్బును తిరిగి పొందడం ముఖ్యం. అయితే ఛోక్సీ భారతదేశానికి తిరిగి తీసుకురావడం అంత సులభం కాదు. ఎందుకుంటే దీని నుంచి తప్పించుకునేందుకు విజయ మాల్య చేసినట్లుగా యూరప్‌లో ఉన్న ఉత్తమ న్యాయవాదులను నియమిస్తారు. గతంలో కూడా ఆంటిగ్వా బార్బుడాలో పట్టుబడినప్పుడు మంచి న్యాయవాదులను నియమించుకోవడం వల్ల తప్పించుకోగలిగాడు. ఈ సారి మాత్రం భారత ప్రభుత్వం విజయం సాధిస్తుందని నేను కోరుకుంటున్నా అని హరిప్రసాద్ అన్నారు.



# పెరగనున్న ఎసి ధరలు


**ముంబై, ఏప్రిల్ 14:** దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఏప్రిల్‌లో ఎయిర్ కండీషనర్లకు గిరాకీ పెరుగుతుందని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే దక్షిణాదిన అడపాదడపా వర్షపాతం, ఉత్తర, తూర్పు ప్రాంతాల్లోకి కొన్ని చోట్ల మోస్తరు వర్షం కారణంగా అమ్మకాలపై ప్రభావం చూపినప్పటికీ, తాజా వాతారణ సూచనల్లో తీవ్రమైన ఎండలు ఉంటాయనే సంకేతాలు రెండంకెల స్థాయిలో డిమాండ్‌ను పెంచుతాయని ఆశిస్తున్నాయి. ఈ క్రమంలో అందుకు తగినట్లు విడిభాగాల కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. బ్లూస్టార్, శాంసంగ్, హైయర్ సహా ఎసి తయారీ కంపెనీ ఈ నెలలో 5శాతం మేర ధరలు పెంచనున్నట్లు సంకేతాలిచ్చాయి. ముడిసరుకుల వ్యయానికి తోడు కరెన్సీ మార్పిడిలో హెచ్చుతగ్గులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ రూమ్ ఎసి విభాగం ప్రధానంగా చైనా నుంచి వచ్చే కంప్రెసర్లు, పిసిబిలు, ఫ్యాన్ మోటార్లు వంటి కీలక భాగాల దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ట్రంప్ టారిఫ్ పరిణా మాలపై పరిశ్రమ అప్రమతనతంగా ఉంది. హైయర్ ఇండియా ఏప్రిల్ 15 నుంచి రూమ్ ఎసిల ధరలను 4-5శాతం పెంచుకున్నామని హెయిర్ ఇండియా ప్రెసిడెంట్ ఎన్ సతీష్ అన్నారు. ముడిసరుకు ఖర్చు, మారకపు రేటు ఆధారంగా ఇప్పటికే ఎసి ధరలను 5శాతం పెంచామని బ్లూస్టార్ ఎండి బి త్యాగరాజన్ పేర్కొన్నారు. రాగి, ఉక్కు, అల్యూమినియం సహా పలు ముడి పదార్థాల ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో డాలర్ వర్సెస్ రూపాయి మారకం విలువ అస్థిరంగా ఉందని ఆయన అన్నారు. శాంసంగ్ కూడా 3శాతం పెంచాలని నిర్ణయించినట్లు కంపెనీ ఇండియా డిజిటల్ అప్లయెన్సెస్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ జూప్రాన్ ఆలం వెల్లడించారు.



# వాణిజ్యం

## జుకర్‌బర్గ్ సేల్స్ లిస్ట్‌లో వాట్సప్, ఇన్‌స్టా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 14:** టెక్ దిగ్గజం, ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాకు చిక్కులు ఎదురయ్యాయి. ఈ కంపెనీ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కోబోతోంది. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం నుంచి ఈ విచారణ ప్రారంభం కానుంది. 37 రోజుల పాటు కొనసాగే ఈ ప్రక్రియలో.. మెటాపై యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించనుంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణలపై విచారించనుంది. ఈ క్రమంలోనే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాలని కంపెనీపై ఎఫ్‌టీసీ ఒత్తిడి తెచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పోటీని తొలగించడానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈ సందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఇ-మెయిల్ కూడా ఉంది. "పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం" అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. న్యాయమూర్తి జేమ్స్ బోస్‌బర్గ్ నేతృత్వంలో ఈ విచారణ జరగనుంది. పర్సనల్ సోషల్ నెట్‌వర్కింగ్ సేవల్లో మెటాకు గుత్తాధిపత్యం ఉందా? లేదా? అనే అంశాన్ని మొదట కమిషన్ నిర్ణయించనుంది. మరోవైపు, ఈ విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయాలు కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ పరిణామాలు టెక్ ఇండస్ట్రీని కుదిపేస్తాయని పేర్కొంటున్నారు. ఆర్థికంగానూ మెటాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ఈ కంపెనీ ఆదాయంలో 50శాతం ఇన్‌స్టా నుంచి ఆర్జిస్తున్నదేనని తెలుస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.